www.ninadam.co.in

తెలుగు దినపత్రిక

# నినాదం

నిఖార్సైన జర్నలిజం

శుక్రవారం జూన్ । 20 । 2025 | సంపుటి : 21 | సంచిక : 274 | పేజీలు : 12 + 8 | వెల : రూ. 7/-

Published from Vijayawada, Hyderabad Circulated from TS and AP.. Hyderabad, Karimnagar, Khammam, Mahabubnagar, Nalgonda, Nizamabad, Warangal, Vijayawada, Guntur, Ongole, Nellore, Tirupathi, Kadapa, Ananthapur, Kurnool, Tadepalligudem, Rajahmundry, Visakhapatnam, Srikakulam

## ఎన్నికల మేనిఫెస్టోపై చర్చిద్దాం రండి..



ఎన్నికల మేనిఫెస్టోపై చర్చకు రావాలని వైసీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు సవాల్ చేశారు.

5వ పేజిలో..

TV3 CHANNEL

## రెడ్ బుక్ తప్ప పేదలను ఆదుకునే చర్యలేవీ..

5లో

## భారత్, పాక్ కాల్పుల విరమణలో నా జోక్యం లేదు



### మోడీ వ్యాఖ్యలతో ట్రంప్ యూటర్న్

వాషింగ్టన్, జూన్ 19 (నినాదం) : భారత్-పాకిస్థాన్ మధ్య కాల్పుల విరమణ ఒప్పందాన్ని కుదిర్చింది తానేనంటూ ఇటీవల అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పదేపదే పాట పాడిన ట్రంప్ నాలుక మడతేశారు. తూచ్ నేను కాదంటూ ప్రకటించారు. ట్రంప్ వ్యాఖ్యలపై స్పందించిన భారత ప్రధాని మోదీ ఈ ఒప్పందంలో అమెరికా ప్రమేయమేదీ లేదని తేల్చిచెప్పారు. 2

## మూడు రాష్ట్రాల్లో రెండు రోజుల పర్యటన



### ప్రధాని మోడీ పర్యటన షెడ్యూల్ ఖరారు

### ఈ నెల 21న విశాఖలో జరగనున్న అంతర్జాతీయ యోగాకు హాజరు

భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఈనెల 20, 21వ తేదీల్లో మూడు రాష్ట్రాల్లో పర్యటించ నున్నారు. బీహార్, ఒడిశా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రల్లో పర్యటించను న్నట్లు అధికారికంగా ప్రధాని కార్యాలయం ప్రకటిం చింది. బీహార్‌లో పలు అభివృద్ధి కార్యక్రమాలకు ప్రారంభోత్సవం, శంకుస్థాపన చేయనున్నారు. 2

## సంస్కృతిని మన భాషలోనే అర్థం చేసుకోగలం



### విదేశీ భాషలను దూరం పెట్టే రోజులూ వస్తాయి


### పుస్తకావిష్కరణ కార్యక్రమంలో అమిత్ షా వ్యాఖ్య

మన దేశాన్ని, మన సంస్కృతిని, మన మతాన్ని అర్థం చేసుకునేందుకు ఏ పరాయి భాష సరిపోదని కేంద్ర హోంమంత్రి అమిత్ షా అన్నారు. మాతృభాషలోనే దీనిని అర్థం చేసుకోగలమని అన్నారు. 2

# రాజకీయాల్లో నేరస్థులను ప్రోత్సహిస్తారా..

**యోగాను డైవర్ట్ చేయడానికి ఇంత రౌడీయిజమా..**

## రౌడీలు, గూండాలకు విగ్రహాలు పెడతారా...



### నేరస్థులతో రాజకీయాలు చేయాల్సిన పరిస్థితి

### చట్టం తనపని తాను చేసుకుపోతుంది

### మేము ఎక్కడా జోక్యం చేసుకోవాల్సిన అవసరం లేదు

### రప్పా రప్పా అంటూ రౌడీయిజం చేస్తామంటే చూస్తూ ఊరుకోవాలా?

### జగన్ తీరుపై మండిపడ్డ సీఎం చంద్రబాబు నాయుడు

5లో

సచివాలయంలో సీఎం చంద్రబాబు గురువారం మీడియాతో మాట్లాడారు. ఇరుకు వీధుల్లో మీటింగ్‌లు పెట్టి ప్రజలను ఇబ్బంది పెడతారా అని సీఎం చంద్రబాబు అడిగారు. హింసను ప్రోత్సహించి పోలీసులపై నిందలు మోపుతారా అని ఫైర్ అయ్యారు. ఏపీలో ఎప్పడైనా ఇలాంటి పోకడలు చూశారా అని ప్రశ్నించారు. నేరస్థులతో రాజకీయాలు చేయాల్సిన పరిస్థితి వచ్చిందని అన్నారు.

అమరావతి, జూన్ 19 (నినాదం) : ఓ వైపు యోగా జరుగుతుంటే.. మరోవైపు వైసీపీ శ్రేణులు రప్పా రప్పా అంటున్నారని సీఎం చంద్రబాబు మండిపడ్డారు. చంపండి.. నరకండి.. అని ఎవరైనా అంటారా అని ప్రశ్నించారు. గంజాయి, బెట్టింగ్ బ్యాచ్‌లు, రౌడీలకు విగ్రహాలు పెడతారా అని నిలదీశారు. వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి సత్తెనపల్లి పర్యటన సందర్భంగా అల్లర్లు చోటు చేసుకున్న ఘటనపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తీవ్రంగా స్పందించారు.

# ఏడాది కూటమి పాలనపై పోరాడుతున్నాం

## వైఫల్యాలు, మోసాలతో కూటమి ప్రభుత్వ పాలన



### డైవర్షన్‌లో భాగంగానే నేతలపై కేసులతో వేధింపులు

### వెన్నుపోటు దినంతో నిరసన తెలిపాం..

### కర్ఫ్యూ పరిస్థితుల మధ్య రెంటపాళ్ల పర్యటన

### బాబుకు వెన్నుపోటు రాజకీయాలు తప్ప మరోటి తెలియవు

### ఇచ్చిన హామీలను అమలు చేయలేక ప్రజలకు మోసం

### మ్యానిఫెస్టోపై ఇంటింటికి వెళ్లి ప్రజల ముందే నిలదీస్తాం

### మీడియా సమావేశంలో జగన్ వెల్లడి

అమరావతి, జూన్ 19 (నినాదం) : ఏపీలో ఏడాదిగా కూటమి పాలనలో.. టీడీపీ, ఎల్లో మీడియాతో యుద్ధం చేస్తున్నామని వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. రాష్ట్రంలో దిగజారిన శాంతిభద్రతలు, పాలన వైఫల్యాలు, మోసాల మధ్య చంద్రబాబు పాలన కొనసాగుతోందన్నారు. 5లో

చంద్రబాబు అరాచక పాలనకు వ్యతిరేకంగా జూన్ 4న ప్రజలు, వైఎస్సార్‌పీ శ్రేణులు భారీ ఎత్తున పాల్గొని వెన్నుపోటు దినాన్ని విజయవంతం చేశారు. టీడీపీ నేతలు, పోలీసుల వేధింపులతో ఆత్మహత్య చేసుకున్న నాగమల్లేశ్వరరావు కుటుంబాన్ని పరామర్శించేందుకు రెంటపాళ్ల వెళ్లా. కర్ఫ్యూలాంటి పరిస్థితుల మధ్య నా రెంటపాళ్ల పర్యటన జరిగింది. అయినా విజయవంత మైంది. మా పార్టీ శ్రేణుల్ని పరామర్శిస్తే తప్పా? మొన్నటి పొదిలి పర్యటనలో 40 వేల మందిపై రాళ్లేసే ప్రయత్నం చేశారు. రైతులు సంయమనం పాటించారు.

## తిరుమలలో ఆర్టీసీ ఉచిత బస్సులు

### ప్రారంభించిన టీటీడీ అదనపు ఈవో వెంకయ్య చౌదరి

తిరుమలలో శ్రీవారి రథాలకు తోడు ఉచితంగా ఆర్టీసీ బస్సులను నడుపనుంది. భక్తులను ఒక ప్రాంతం నుంచి మరో ప్రాంతానికి చేరవేసేందు కు ఏపీఎస్ఆర్టీసీ బస్సుల ద్వారా ఉచిత సర్వీసు లను అందుబాటులోకి తీసుకొచ్చినట్లు తిరుమల తిరుపతి దేవస్థానం అదనపు ఈవో తెలిపారు.



5

## పార్టీ అగ్రనేతలతో అభిప్రాయ భేదాలు నిజమే

### పార్టీ వేదికపైనే వాటి గురించి మాట్లాడుతా

### విదేవీ పర్యటనపైనే ప్రధాని మోడీతో చర్చించాం

### లాడెన్ విషయం మరచి పాక్‌తో అంటకాగుతున్న అమెరికా

### కాంగ్రెస్ ఎంపి శశిథరూర్ సంభాషణ



కాంగ్రెస్ అగ్రనాయకత్వంలో కొందరితో తనకు భిన్నాభిప్రా యాలు ఉన్న మాట వాస్తవమేనని ఆ పార్టీ సీనియర్ నేత శశి థరూర్ అంగీకరించారు. అయితే, వాటిని పార్టీ అంతర్గత సమావేశంలోనే చర్చిస్తానని అన్నారు. ఆపరేషన్ సిందూర్‌పై ఏర్పాటైన ఓ అఖిలపక్ష బృందానికి నాయకత్వం వహించిన థరూర్.. ప్రధాని మోదీని కలిసిన సందర్భంలో పర్యటన గురించి తప్ప వేరే విషయాలేవీ చర్చించలేదని స్పష్టం చేశారు. 2

## సెల్‌ఫోన్ ఇవ్వాల్సిందేనంటున్న ఏసీబీ

### అధికారులకు కీలకంగా మారిన కేటీఆర్ సెల్‌ఫోన్

### కుదరదంటున్న మాజీ మంత్రి కేటీఆర్

### ఫార్ములా ఈ కార్ కేసులో పట్టుదలగా ఏసీబీ

2

ఫార్ములా ఈ కార్ రేస్ కేసు ఇప్పుడు సెల్ ఫోన్ చుట్టూనే తిరుగుతుంది. కేటీఆర్ సెల్‌ఫోనే ఏసీబీ అధికారులకు కీలకంగా మారింది.. సెల్‌ఫోను ఇచ్చేది లేదని కేటీఆర్ ఏసీబీకి కరాకండిగా తేల్చి చెప్పారు.



## కేబినేట్ నిర్ణయించకుండా పనులు చేపడతారా

### సీఎం రేవంత్ రెడ్డికి ఈ విషయం తెలియదా..

### కాళేశ్వరం కూడా కేబినేట్ నిర్ణయం మేరకే జరిగింది

### ప్రాజెక్టులు కట్టడం వేరు.. అవినీతి చోటు చేసుకోవడం వేరు

### అందుకే కాళేశ్వరం అవినీతిపై సీబీఐ విచారణను కోరుతున్నాం

### సీఎం రేవంత్ వ్యాఖ్యలపై ఎంపీ ఈటెల రాజేందర్ వ్యాఖ్య



సుందిళ్ళ, అన్నారం, మేడిగడ్డ ప్రాజెక్టులు రీ డిజైన్ లో కేసీఆర్ చేర్చారు.. అవినీతి జరిగితే విచారణ జరపండి, విచారణ జరిగినా చర్యలు తీసుకుంటారాని నమ్మకం లేదు, అందుకే సీబీఐ విచారణ చేయాలని డిమాండ్ చేస్తునానామని బిజెపి ఎంపి ఈటెల రాజేందర్ అన్నారు. 2



## బేసిన్ల మీద అవగాహన లేకుంటే ఎలా..!

### దేవాదుల ఏ బేసిన్ కింద ఉందో.. కూడా తెలీదా..

### బనకచర్లపై పక్కదోవ పట్టించేలా మాట్లాడుతారా

### సీఎం తీరుపై మండిపడ్డ హరీష్‌రావు

హైదరాబాద్, జూన్ 19 (నినాదం) : ఆంధ్రా జల దోపిడీని అడ్డుకుని.. తెలంగాణ పొలాలకు నీళ్లు పారియ్యమని, అక్రమ ప్రాజెక్టును ఆపమని అడిగి తే.. అది చేతగాక అడ్డుఅదుపు లేకుండా అబద్దాల ప్రవాహాన్ని నిన్న సీఎం పారించే ప్రయత్నం చేశారని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు అన్నారు. అసలు విషయం మాట్లాడకుండా.. విషయాన్ని పక్కదోవ పట్టించారు. మా ఎంపీ రవి చంద్ర బాగా ఆర్గ్యూ చేశారు. బనచకర్ల ప్రాజెక్టును ఆపేందుకు ప్రధాన ప్రతిపక్షంగా బీఆర్ఎస్ పార్టీ పూర్తిగా సహకరిస్తుంది. దీన్ని గాంధీ భవన్‌గా, రాజకీయ వేదికగా మార్చకు. అసెంబ్లీ ఏర్పాటు చేసి ఏకగ్రీవ తీర్మానం చేయ్. అఖిలపక్షాన్ని ఢిల్లీకి తీసుకెళ్లు అని మా ఎంపీ స్పష్టంగా చెప్తే సీఎం మాత్రం రాజకీయ వేదికగా మార్చారు అని హరీశ్‌రావు

మిగతా 2లో..

## యోగా డే విజయవంతానికి కృషి

### చురుకుగా ఏర్పాట్లు పూర్తి : మంత్రి సవిత వెల్లడి

2

విశాఖ నగరంలో ఈనెల 21న జరిగే అంతర్జాతీయ యోగా దినోత్సవం విజయవంతం చేయడానికి అన్ని ఏర్పాట్లు చురుగ్గా జరుగుతున్నాయని, యోగాలో ప్రపంచ రికార్డు సృష్టిస్తామని మంత్రి సవిత అన్నారు.



# మెట్రో రెండో దశకు అనుమతించండి

### 76.4 కిలోమీటర్ల పొడవైన మెట్రో ఫేజ్-2 డీపీఆర్ అందించాం

### కేంద్ర మంత్రి ఖట్టర్‌తో భేటీలో సీఎం రేవంత్ రెడ్డి వినతి

### బ్రిటన్ మాజీ ప్రధాని టోనీ బ్లెయిర్‌తోనూ చర్చలు

మెట్రో రెండోదశకు వెంటనే అనుమతులు ఇవ్వాలని సిఎం రేవంత్ రెడ్డి కేంద్రాన్ని కోరారు. ఢిల్లీలో కేంద్ర పట్టణ వ్యవహారా ల శాఖ మంత్రి మనోహర్ లాల్ ఖట్టర్‌తో ఆయన నివాసంలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈరోజు సమావేశం అయ్యారు. 2

### హైదరాబాద్ ట్రాఫిక్ సమస్యకు ఇదే పరిష్కారం



## బనకచర్ల ప్రాజెక్టు అంశంలో అభ్యంతరాలను వివరించాం



### పోలవరం- బనకచర్ల ప్రాజెక్టుకు అనుమతులు ఇవ్వొద్దని ఫిర్యాదు

### కేంద్రమంత్రి పాటిల్‌ను కలిసిన సీఎం రేవంత్, ఉత్తమ్‌కుమార్ రెడ్డి

బనకచర్ల ప్రాజెక్టు అంశంలో తమకు ఉన్న అభ్యంతరాలను కేంద్రమంత్రికి వివరించామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. 2

## భారత్, పాక్ కాల్పుల విరమణలో నా జోక్యం లేదు

**వాషింగ్టన్, జూన్ 19 (నినాదం) :** భారత్-పాకిస్థాన్ మధ్య కాల్పుల విరమణ ఒప్పందాన్ని కుదిర్చింది తానేనంటూ ఇటీవల అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పదేపదే పాట పాడిన ట్రంప్ నాలుక మడతేశారు. తూచ్ నేను కాదంటూ ప్రకటించారు. ట్రంప్ వ్యాఖ్యలపై స్పందించిన భారత ప్రధాని మోదీ ఈ ఒప్పందంలో అమెరికా ప్రమేయమేదీ లేదని తేల్చిచెప్పారు. ఈ క్రమంలో దీనిపై మరోసారి మాట్లాడిన ట్రంప్.. ఎట్టకేలకు వాస్తవాన్ని అంగీకరించారు. ఇందులో తన జోక్యమేమీ లేదని.. భారత్-పాక్ దేశాలే ఉద్రిక్తతలను పరిష్కరించుకున్నాయని అన్నారు. పాకిస్థాన్ ఆర్మీ చీఫ్ ఆసిమ్ మునీర్‌కు ట్రంప్ విందు ఇచ్చిన అనంతరం ఓవల్ ఆఫీసులో వీరిద్దరూ మీడియా ముందుకువచ్చారు. ఈసందర్భంగా ట్రంప్ మాట్లాడుతూ.. 'చాలా తెలివైన ఇద్దరు వ్యక్తులు యుద్ధాన్ని కొనసాగించకూడదని నిర్ణయించారు. లేదంటే ఆ పరిస్థితులు అణుయుద్ధానికి దారితీసేవే. ఆ రెండూ అణుశక్తి కలిగిన దేశాలు. అందుకే ఉద్రిక్తతలను పరిష్కరించుకున్నాయని పేర్కొన్నారు. అంతేగాక.. భారత్, పాకిస్థాన్‌తో అమెరికా వాణిజ్య ఒప్పందాలపై తాము పనిచేస్తున్నట్లు వెల్లడించారు. భారత్, పాకిస్థాన్ మధ్య గత నెలలో జరిగిన కాల్పుల విరమణ ఒప్పందంలో అమెరికా ప్రమేయమేమీ లేదని మోదీ తేల్చి చెప్పిన సంగతి తెలిసిందే. ఇది రెండు దేశాల సైన్యం చర్చలు జరిపి తీసుకున్న నిర్ణయమని, మధ్యవర్తి ఎవరూ లేరని స్పష్టం చేశారు. ఇదే విషయాన్ని తాను స్వయంగా అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌నకే ఫోన్‌లో చెప్పానని మోదీ తెలిపారు. తమ వ్యవహారాల్లో ఇతరుల జోక్యాన్ని భారత్ ఎన్నటికీ అంగీకరించబోదని స్పష్టం చేశారు. మోదీతో ఫోన్‌లో చర్చల అనంతరం కూడా ట్రంప్ తొలుత పాత పాటే పాడారు. 'మంచిది. నేను యుద్ధాన్ని ఆపా. పాకిస్థాన్‌పై నాకు ప్రేమ ఉంది. మోదీ అత్యద్భుత వ్యక్తి అని భావిస్తున్నా' అని పేర్కొన్నారు. ఆ తర్వాత 24 గంటలు గడవకముందే అమెరికా అధ్యక్షుడు దీనిపై వెనక్కి తగ్గడం గమనార్హం.

## మన సంస్కృతిని మన భాషలోనే అర్థం చేసుకోగలం

**న్యూఢిల్లీ, జూన్ 19 (నినాదం) :** మన దేశాన్ని, మన సంస్కృతిని, మన మతాన్ని అర్థం చేసుకునేందుకు ఏ పరాయి భాష సరిపోదని కేంద్ర హోంమంత్రి అమిత్ షా అన్నారు. మాతృభాషలోనే దీనిని అర్థం చేసుకోగలమని అన్నారు. విదేశీ భాషలతో సంపూర్ణ భారతీయ భావనను ఊహించుకోలేమన్నారు. విదేశీ భాషలకు సంబంధించి కేంద్ర మంత్రి అమిత్ షా కీలక వ్యాఖ్యలు చేశారు. ఇంగ్లీషులో మాట్లాడేవారు సిగ్గుపడే రోజులు వస్తాయని, అలాంటి సమాజం ఏర్పడే రోజులు ఎంతో దూరంలో లేవన్నారు. మన దేశ భాషలే మన సంస్కృతికి రత్నాలని పేర్కొన్న ఆయన.. అవి మనుగడలో లేకుంటే నిజమైన భారతీయులుగా ఉండలేమని వ్యాఖ్యానించారు. మాజీ ఐఏఎస్ అశుతోష్ అగ్నిహోత్రి రాసిన ఓ పుస్తకాన్ని ఆవిష్కరించిన సందర్భంగా అమిత్ షా ఈ విధంగా మాట్లాడారు. ఈ దేశంలో ఇంగ్లీషులో మాట్లాడేవారు సిగ్గుపడే రోజులు వస్తాయి. అటువంటి సమాజం ఏర్పడే రోజులు ఎంతో దూరంలో లేవు. మన దేశ భాషలే మన సంస్కృతికి మూలాలు. మన భాషలే లేకుంటే మనం నిజమైన భారతీయులుగా ఉండలేం. దేశ భాషా వారసత్వాన్ని పునరుద్ధరించే సమయం ఆసన్నమైంది. ఇందుకోసం ప్రయత్నం చేయాలని అమిత్ షా పిలుపునిచ్చారు. అయితే, ఇది ఎంత కష్టమో తనకు తెలుసని, అయినప్పటికీ ఇందులో భారత సమాజం విజయం సాధిస్తుందన్న విశ్వాసం ఉందన్నారు. మన దేశంతోపాటు ప్రపంచాన్ని కూడా మన సొంత భాషలతోనే నడిపిస్తామని ధీమా వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మాజీ ఐఏఎస్ అగ్నిహోత్రి మాట్లాడుతూ.. కేంద్ర సర్వీసు ఉద్యోగులకు ఇచ్చే శిక్షణలో మార్పు ఎంతో అవసరమని అన్నారు.

## వైవీ దగ్గర నా ఫోన్ ట్యాపింగ్ వివరాలు

### అతడిని విచారిస్తే నిజాలు తెలుస్తాయి : షర్మిల



**శ్రీకాకుళం, జూన్ 19 (నినాదం) :** వైవీ సుబ్బారెడ్డి వద్ద ట్యాప్ అయిన తన ఆడియో ఉందని, ఇది నిజమో కాదో.. వైవీ సుబ్బారెడ్డి అతని కుటుంబ సభ్యుల మీద ప్రమాణం చేసి నిజం చెప్పాలని ఏపీ పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల డిమాండ్ చేశారు. వైవీ చేతికి ఆ ఆడియో ఎలా వచ్చిందో విచారణకు పిలిచి ప్రశ్నించాలని, ట్యాపింగ్‌లో నిజాలు నిగ్గు తేల్చాలన్నారు. ఫోన్ ట్యాపింగ్ అంశంపై ఆమె శ్రీకాకుళంలో మీడియాతో మాట్లాడారు. 'కేసీఆర్, జగన్ ఇద్దరూ నీచ రాజకీయాలు చేశారు. అందులో భాగంగానే ఫోన్ ట్యాపింగ్ చేశారు. నేను ఆర్థికంగా, రాజకీయంగా ఎదగకూడదని నాపై నిఘా పెట్టారు. నేను ఎవరిని కలుస్తున్నానో గ్రహించి నాకు మద్దతు ఇవ్వకూడదని పెద్ద పెద్ద నాయకులను ఆపేశారు. ఇదంతా ఫోన్ ట్యాపింగ్ చేసి జరిపిన కుట్రనే. సుబ్బారెడ్డి చేతిలో నా ఆడియో ఉంది. స్వయంగా నేనే విన్నా. ఆస్తుల విషయంలో కుట్రలు పన్ని సుబ్బారెడ్డితో జగన్ అబద్ధాలు చెప్పించారు. రెండు రాష్ట్రాల్లో ప్రభుత్వాలు మారాయి కాబట్టి ఫోన్ ట్యాపింగ్ విషయం వెలుగులోకి వచ్చింది. కాంగ్రెస్ ప్రభుత్వంలో విచారణ జరుగుతోంది. చంద్రబాబుకు అనుకూలంగా మాట్లాడిన వారిని అరెస్ట్ చేశారు. జగన్ తీరు అలీబాబా 40 దొంగల మాదిరిగా ఉంది. ఇంత చేసిన జగన్‌కు ఫోన్ ట్యాపింగ్‌తో సంబంధం లేదు అంటే ఎలా? దొంగలు ఎక్కడైనా దొంగతనం చేశామని ఒప్పుకుంటారా? ఫోన్ ట్యాపింగ్ కేసులో సుబ్బారెడ్డిని కూడా పిలిచి విచారణ జరపాలి. ఫోన్ ట్యాపింగ్ నా వ్యక్తిగత స్వేచ్ఛను ఉల్లంఘించడమే అవుతుంది. నా ఫోన్ మాత్రమే అని భావించాను.. వందల మంది ఫోన్లు ట్యాప్ అయ్యాయని ఇప్పుడే తెలుస్తుంది. అందరికీ న్యాయం జరగాలి' అని షర్మిల అన్నారు.

## పార్టీ అగ్రనేతలతో అభిప్రాయ భేదాలు నిజమే

**తిరువనంతపురం, జూన్ 19 (నినాదం) :** కాంగ్రెస్ అగ్రనాయకత్వంతో కొందరితో తనకు భిన్నాభిప్రాయాలు ఉన్న మాట వాస్తవమేనని ఆ పార్టీ సీనియర్ నేత శశి థరూర్ అంగీకరించారు. అయితే, వాటిని పార్టీ అంతర్గత సమావేశంలోనే చర్చిస్తానని అన్నారు. ఆపరేషన్ సిందూర్‌పై ఏర్పాటైన ఓ అఖిలపక్ష బృందానికి నాయకత్వం వహించిన థరూర్.. ప్రధాని మోదీని కలిసిన సందర్భంలో పర్యటన గురించి వివరించిన వేళ చెలరేగిన విభేదాలపై తాజాగా స్పష్టత ఇచ్చారు. పార్టీలో తనకు కొన్ని అభిప్రాయ భేదాలు ఉన్నాయని అంగీకరించారు. అయితే, కాంగ్రెస్ పార్టీ నుండి ఎవరైనా తనను సంప్రదించినప్పుడు ఈ విభేదాలను ప్రైవేట్‌గా చర్చిస్తానని థరూర్ అన్నారు. 'నేను గత 16 సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీకి పనిచేస్తున్నాను. పార్టీతో కొన్ని అభిప్రాయ భేదాలు ఉన్నాయి.. నేను వాటిని పార్టీ లోపల చర్చిస్తాను. ఈ రోజు దాని గురించి మాట్లాడాలనుకోవడం లేదు. నేను కలుసుకుని మాట్లాడాలి, సమయం రావాలి, అప్పుడు దాని గురించి చర్చిస్తాను' అని ఎంపీ థరూర్ తిరువనంతపురంలో మీడియాతో మాట్లాడుతూ అన్నారు. ఇలా ఉండగా, ఈ నెల ప్రారంభంలో భారత ప్రభుత్వం తలపెట్టిన ఆపరేషన్ సిందూర్ ఔట్ రీచ్ కార్యక్రమంలో శశిథరూర్ చురుగ్గా పాల్గొన్నారని సంగతి తెలిసిందే. అఖిలపక్ష ప్రతినిధి బృందానికి నాయకత్వం వహిస్తూ విదేశాలలో పహల్గాం దాడి, తర్వాత ఆపరేషన్ సిందూర్ తదితర పరిణామాల్ని.. ఉగ్రవాదంపై భారత స్పందను ప్రపంచానికి చాటి చెప్పారు శశిథరూర్. పలు దేశాల్లో పర్యటించి భారతదేశం మీద పాకిస్తాన్ చేస్తున్న కుట్రలను, కుట్రల్ని, భారత్ పడుతున్న ఇబ్బందుల్ని ప్రపంచానికి చాటి చెప్పే ప్రయత్నం చేశారు. కాగా, జూన్ 10న, శశి థరూర్ ప్రధాని మోదీతో తన సమావేశాన్ని 'మంచి, ఉల్లాసమైన అనధికారిక' భేటీగా అభివర్ణించిన సంగతి తెలిసిందే. ప్రధానమంత్రి మోదీ న్యూఢిల్లీలోని తన నివాసం 7 లోక్ కళ్యాణ్ మార్గ్‌లో ఆపరేషన్ సిందూర్ ఔట్ రీచ్ అఖిలపక్ష ప్రతినిధుల సభ్యులను కలిసిన అనంతరం శశి ఈ వ్యాఖ్యలు చేశారు. అయితే, ఇలా మోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వానికి శశిథరూర్ విశ్వసనీయం మద్దతునివ్వడం అనేక ఎ÷-లాటే ఫోంలలో మోదీ సర్కారుకి పూర్తి అనుకూలంగా మాట్లాడటం కాంగ్రెస్ నేతలకు మింగుడు పడడంలేదు. కొంతమంది కాంగ్రెస్ నాయకులైతే, శశిథరూర్‌ను భారతీయ జనతా పార్టీకి అధికార 'సూపర్ ప్రతినిధి' అని కూడా ఆరోపించారు. ఈ నేపథ్యంలోనే కాంగ్రెస్‌తో విభేదాలు ఉన్నాయని అని విలేకరులు తాజాగా శశిథరూర్‌ని ప్రశ్నించారు. ఇక్కడ అసెంబ్లీ ఉప ఎన్నికలో ఓటింగ్ కొనసాగుతున్నప్పుడు దాని గురించి మాట్లాడటం ఇష్టం లేదని థరూర్ మీడియాతో అన్నారు. 'పోలింగ్ కొనసాగుతున్నందున ఆ సమస్యల గురించి మాట్లాడటానికి ఇది సమయం కాదు, అభ్యర్థి ఎవరైనా సరే గెలవాలని కోరుకుంటున్నాను.' అని శశిథరూర్ స్పష్టం చేశారు. అంతేకాదు, 'ప్రధానితో తాజా చర్చ.. ఎంపీల ప్రతినిధి బృందానికి సంబంధించిన విషయాలపై మాత్రమే జరిగింది.. దేశానికి ఏదైనా సమస్య తలెత్తినప్పుడు, దేశంతో నిలబడటం మా బాధ్యత. దేశానికి నా సేవ అవసరమైనప్పుడు, నేను ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటాను కూడా అని థరూర్ తేల్చి చెప్పారు. పాకిస్తాన్ ఆర్మీ చీఫ్ ఆసిమ్ మునీర్‌కు డొనాల్డ్ ట్రంప్ విందు ఇవ్వడంపై కాంగ్రెస్ సీనియర్ నేత శశిథరూర్ తీవ్ర విమర్శలు గుప్పించారు. ఒసామా బిన్ లాడెన్‌కు ఆశ్రయం కల్పించిందంటూ పాక్ పాత్రను అమెరికా మరచిపోకూడదన్నారు. 'వరల్డ్ ట్రేడ్ సెంటర్ దాడిలో ప్రధాన సూత్రధారి ఒసామా బిన్ లాడెన్ ఎపిసోడ్‌ను పాక్ బృందాన్ని కలిసిన కొంతమంది చట్టసభ సభ్యులు మరచిపోయినప్పటికీ అమెరికా ప్రజలు మాత్రం అంత తొందరగా మరచిపోలేరు. ఇటువంటి వ్యక్తి దొరికేవరకు.. ఆ ఆర్మీ క్యాంప్ దగ్గర పాక్ దాచిపెట్టిన విషయాన్ని అమెరికన్లు అంత తొందరగా మరచిపోరు' అని శశిథరూర్ పేర్కొన్నారు. ఉగ్రవాదులకు శిక్షణాలయం, ఆర్థికంగా మద్దతు ఇవ్వకూడదనే విషయాన్ని పాకిస్తాన్‌కు అమెరికా అధ్యక్షుడు ఈ సందర్భంగా హెచ్చరించి ఉంటారని ఆశిస్తున్నట్లు చెప్పారు.


# మెట్రో రెండో దశకు అనుమతించండి

**హైదరాబాద్ ట్రాఫిక్ సమస్యకు ఇదే పరిష్కారం**

**76.4 కిలో మీటర్ల పొడవైన మెట్రో ఫేజ్-2 డీపీఆర్ అందించాం**

**కేంద్ర మంత్రి ఖట్టర్‌తో భేటీలో సీఎం రేవంత్ రెడ్డి వినతి**

**బ్రిటన్ మాజీ ప్రధాని టోనీ బ్లెయిర్‌తోనూ చర్చలు**



**న్యూఢిల్లీ, జూన్ 19 (నినాదం) :** మెట్రో రెండోదశకు వెంటనే అనుమతులు ఇవ్వాలని సిఎం రేవంత్ రెడ్డి కేంద్రాన్ని కోరారు. ఢిల్లీలో కేంద్ర పట్టణ వ్యవహారాల శాఖ మంత్రి మనోహర్ లాల్ ఖట్టర్‌తో ఆయన నివాసంలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈరోజు సమావేశం అయ్యారు. అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న హైదరాబాద్ నగరంలో 76.4 కిలో మీటర్ల పొడవైన మెట్రో ఫేజ్-2 అవసరం ఎంతో ఉందని కేంద్ర మంత్రికి దృష్టికి తీసుకెళ్లారు సీఎం. రూ.24,269 కోట్ల విలువైన ఈ ప్రాజెక్టును కేంద్ర ప్రభుత్వంతో కలిసి ఉమ్మడి ప్రాజెక్టుగా చేపట్టేందుకు సిద్ధంగా ఉన్నామని వివరించారు. మెట్రో ఫేజ్-2 సాకారమైతే నగరంలో రాకపోకలు వేగంగా కొనసాగడంతో పాటు రహదారులపై రద్దీ కూడా తగ్గుతుందని వెల్లడించారు. అలాగే, సుస్థిరాభివృద్ధికి ఎంతగానో దోహదపడుతుందని కేంద్ర మంత్రి ఖట్టర్ కు సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. ఇక, పట్టణ వ్యవహారాల శాఖ సూచన మేరకు అవసరమైన సవరణలు చేసి ప్రాజెక్టు డీపీఆర్ సమర్పించిన విషయాన్ని కేంద్ర మంత్రి మనోహర్ లాల్ ఖట్టర్ కి సీఎం రేవంత్ రెడ్డి ఇచ్చినట్లు గుర్తు చేశారు. హైదరాబాద్ మెట్రో ఫేజ్-ఎఎ ఆవశ్యకతను దృష్టిలో పెట్టుకుని ఇతర శాఖల నుంచి అవసరమైన అనుమతులు ఇప్పించాలని కోరారు. ఈ సమావేశంలో తెలంగాణ రాష్ట్ర నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ ఎంపీలు మల్లు రవి, రఘువీర్ రెడ్డి, ఢిల్లీలో రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధి ఏపి జితేందర్ రెడ్డి, మెట్రో ఎండీ ఎన్‌వీఎస్ రెడ్డి, కేంద్ర ప్రాయోజిత ప్రాజెక్టుల సమన్వయ కార్యదర్శి డాక్టర్ గౌరవ్ ఉప్పల్ తదితరులు పాల్గొన్నారు. ఇదిలావుంటే బ్రిటన్ మాజీ ప్రధాని టోనీ బ్లెయిర్‌తో సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రి ఉత్తమ్‌కుమార్ భేటీ అయ్యారు. గంటపాటు వివిధ అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ 2వ వార్షికోత్సవం సందర్భంగా ఆవిష్కరించే 'తెలంగాణ రైజింగ్ 2027' కార్యక్రమం వివరాలను సీఎం టోనీ బ్లెయిర్‌కు అందించారు. రైతులు, యువత, మహిళలు ఇలా అన్ని వర్గాల సామాజిక, ఆర్థిక అభివృద్ధికి, మానవ అభివృద్ధి సూచికల మెరుగుదలకు ఇస్తున్న ప్రాధాన్యతను వివరించారు. కోర్ అర్బన్, పెరి-అర్బన్, గ్రామీణ మండలాలతో మైక్రోప్లానింగ్‌కి సంబంధించిన విషయాలను టోనీతో పంచుకున్నారు. అనంతరం టోనీ బ్లెయిర్ మాట్లాడుతూ.. అభివృద్ధి అజెండా స్థిరత్వ సూత్రాల ద్వారానే సాధించవచ్చన్నారు. భారత్ ఫ్యూచర్ సిటీ, యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ, యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీ వంటి అంశాలపై టోనీ బ్లెయిర్ ప్రత్యేక ఆసక్తి కనబరిచారని సీఎం కార్యాలయం పేర్కొంది. తెలంగాణ రైజింగ్ విజన్ డెవలప్‌మెంట్ అమలు కోసం రాష్ట్ర ప్రభుత్వం, టోనీ ÷-లబెయిర్ ఇన్‌స్టిట్యూట్ మధ్య అవగాహన ఒప్పందం కుదిరినట్లు ప్రకటించింది.

## కేబినేట్ నిర్ణయించకుండా పనులు చేపడతారా



**హైదరాబాద్, జూన్ 19 (నినాదం) :** సుందిళ్ళ, అన్నారం, మేడిగడ్డ ప్రాజెక్టులు రీ డిజైన్ లో కేసీఆర్ చేర్చారు.. అవినీతి జరిగితే విచారణ జరపండి, విచారణ జరిగినా చర్యలు తీసుకుంటారాని నమ్మకం లేదు, అందుకే సీబీఐ విచారణ చేయాలని డిమాండ్ చేస్తునామని బిజెపి ఎంపి ఈటెల రాజేందర్ అన్నారు. ప్రాజెక్టులు రాజకీయ పార్టీలకు ఏటిఎంలుగా మారాయని ఎంపీ ఈటల తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాటలపై బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ స్పందించారు. ఈ సందర్భంగా కేబినెట్‌లో ఆమోదం లేకుండా ఏమి జరగదు.. ఆయన మంత్రి వర్గంలో ఉన్నవారే ఇప్పుడు కాంగ్రెస్ పార్టీలో ఉన్నారు, ఈ విషయం వారిని అడగవచ్చని సూచించారు. కేసీఆర్ మొదలు పెట్టిన ప్రాజెక్ట్ అని నేను చెప్పాను, అది ఎప్పుడు మొదలయ్యిందో తెలుసుకోవాలని పేర్కొన్నారు. అయితే, మొదట పిల్లర్లు రిపేర్ చేసి నీళ్లు ఇచ్చే పని పెట్టుకోండని రాష్ట్ర ప్రభుత్వానికి ఎంపీ ఈటల రాజేందర్ సూచించారు. ప్రాజెక్టులు కట్టడం తప్పు కాదు, వాటి పేరుతో అక్రమాలు చేయడం తప్పు అన్నారు. కేబినెట్ ఆమోదం లేకుండా ఇంత పెద్ద ప్రాజెక్ట్ నిర్మాణం జరుగుతుందా అని ప్రశ్నించారు. ప్రతి నిర్ణయం కేబినెట్ రాటిఫికేషన్ జరుగుతుంది.. కాళేశ్వరం ప్రాజెక్టుకు అన్ని డాక్యుమెంట్స్ మీకు పంపిస్తాను అని చెప్పుకొచ్చారు. మీ డిపార్ట్‌మెంటో ఏ నిర్ణయం తీసుకోవాలి అనుకున్నా.. కేబినెట్ లో పెట్టండి అని కేసీఆర్ చెప్పే వారు ఇది నిజం కాదంటే నేను దేనికైనా సిద్ధం అని పేర్కొన్నారు. ప్రాజెక్టు నిర్మించడం, అవినీతి వేరువేరుగా చూడాలి.. ప్రాజెక్ట్ నిర్మించాలి కానీ వాటిని అడ్డం పెట్టుకొని సంపాదించడాన్ని మా పార్టీ వ్యతిరేకిస్తుందని బీజేపీ ఎంపీ ఈటల చెప్పారు. ఇక, తెలంగాణ ఉద్యమం నీళ్లు, నిధులు, నియామకాల కోసం సాగిందని ఈటల రాజేందర్ తెలిపారు. నేను జైళ్లకు పోయిన, నా రక్తం చిందిది, పెట్రోల్ మంటల్లో యువత కాలిపోయింది, ఫలితంగా వచ్చిన తెలంగాణలో ప్రాజెక్ట్ కట్టాలా వద్దా? అని ప్రశ్నించారు. అనేక ప్రాజెక్టులు కాంగ్రెస్ ప్రభుత్వ హయంలోనే మొదలు పెట్టారు కానీ పూర్తిచేయలేదు.. జలయజ్ఞంలో భాగంగా ప్రాణహిత- చేవెళ్ల ఐదేళ్లలో పూర్తి చేసే ప్రాజెక్టేనా కదా?.. ఎందుకు పూర్తి చేయలేదన్నారు. కమీషన్ త్వరగా పూర్తి చేయాలి అవినీతి నిగ్గు తేల్చాలి.. బీజేపీ అయితే సీబీఐ విచారణ జరిపించాలని డిమాండ్ చేస్తుంది.. బీజేపీ ప్రాజెక్ట్స్ కట్టడానికి వ్యతిరేకం కాదు.. అధికారం అడ్డం పెట్టుకొని టెండర్లు లేకుండా పనులు పంచుకోవడం తప్పు అని ఎంపీ ఈటల పేర్కొన్నారు.

## సెల్‌ఫోన్ ఇవ్వాల్సిందేనంటున్న ఏసీబీ

**హైదరాబాద్, జూన్ 19 (నినాదం) :** ఫార్ములా ఈ కార్ రేస్ కేసు ఇప్పుడు సెల్ ఫోన్ చుట్టూనే తిరుగుతుంది.. కేటీఆర్ సెల్‌ఫోనే ఏసీబీ అధికారులకు కీలకంగా మారింది. సెల్‌ఫోను ఇచ్చేది లేదని కేటీఆర్ ఏసీబీకి కరాకండిగా తేల్చి చెప్పారు.. గతంలో వాడిన సెల్ ఫోను ఇప్పుడు తన దగ్గర లేదని, ఇప్పుడు కొత్త ఫోన్ వాడుతున్నానని చెప్పారు.. ఇందుకు సంబంధించి లిఖిత పూర్వకంగా ఏసీబీ అధికారులకు కేటీఆర్ సమాధానం పంపాడు.. అయితే ఫోన్ ఇవ్వకపోతే తదుపరి చర్యలకు తాము సిద్ధమని ఏసీబీ అధికారులు అంటున్నారు.. ఎలాంటి చర్యలు తీసుకుంటారనీ ఏసీబీ మాత్రం చెప్పడం లేదు. మరోవైపు వ్యక్తిగత గోప్యత భంగం కలిగించే విధంగా ఫోన్ అడగడం చట్ట వ్యతిరేకమని కేటీఆర్ వాదిస్తున్నాడు. సెల్ ఫోనుకు సంబంధించిన వ్యవహారంలో సుప్రీంకోర్టు తీర్పులు ఉన్నాయని, దాని ప్రకారం ఎవరు కూడా వ్యక్తిగత సమాచారం సెల్ఫోన్ లాంటివి అడగవద్దని అంటున్నారు.. అంతే కాదు.. అసలు తన సెల్ ఫోన్ ఏసీబీ వాళ్లకు ఎందుకు అవసరం ఉందో అనే విషయాన్ని చెప్పడం లేదని అంటున్నారు.. దానికి తోడు తన సెల్ ఫోన్‌తో వాళ్లకు ఏమీ పని అని ప్రశ్నిస్తున్నారు.. ఏది ఏమైనా తాను మాత్రం సెల్ఫోన్ ఇచ్చేది లేదని అంటూనే, మరొకవైపు ఈ ఏడాది నుంచి తాను కొత్త సెల్ ఫోన్ వాడుతున్నట్లు తెలిపారు.. 2021-2023 మధ్యకాలంలో కేటీఆర్ వాడిన సెల్ఫోన్ ఇవ్వాలని ఏసీబీ అధికారులు ఆదేశించారు.. అయితే ఆ కాలంలో వాడిన సెల్ ఫోన్ తన దగ్గర లేదని ఇప్పుడు కొత్త సెల్ ఫోన్ వాడుతున్నానని చెప్పారు.. సెల్ ఫోన్ ఇవ్వడానికి అసలు కేటీఆర్ ఎందుకు వెనుక ముందు ఆడుతున్నాడో అర్థం కావడం లేదని ఏసీబీ అధికారులు చెప్తున్నారు.. సెల్ఫోన్ ఇస్తే తమకు కావాల్సిన సమాచారాన్ని తీసుకుంటామని వాళ్లు వాదిస్తున్నారు..ఫార్ములా ఈ కార్ రేస్ సంబంధించిన వ్యవహారాలు అన్నీ కూడా విచారించాలంటే సెల్‌ఫోను ఒక సాక్ష్యంగా తమకు ఉపయోగపడుతుందని తప్పనిసరిగా కేటీఆర్ దానిని తెచ్చి ఇవ్వాల్సిందేనని ఎసిబి అధికారులు వాదిస్తున్నారు.. ఈ సెల్‌ఫోన్ ద్వారానే ఫార్ములా ఈ కార్ రేస్ అధికారులతో సంప్రదింపులు జరిపారని, అంతే కాకుండా డబ్బులు మొత్తం కూడా ట్రాన్స్ఫర్ వ్యవహారం సంబంధించిందానే జరిగిందని, అధికారులు కూడా ఈ సెల్ఫోన్ ద్వారానే ఆదేశాలు ఇచ్చారని, కాబట్టి ఈ సెల్‌ఫోన్లో కొంత సమాచారం దొరుకుతుందని కావున సెల్ఫోన్ మాకు ఇవ్వాలని ఏసిబి పట్టు పడుతుంది. లీగల్ టీం ఇచ్చే సూచన సలహాలతోటి ఏసీబీ ముందుకు వెళుతుంది.. అంతేకాదు ఎవిడెన్స్ అడిగితే ఇవ్వకపోతే దానికి సంబంధించి తదుపరి చర్యలు తీసుకునే అవకాశం కూడా ఉంటుంది. మరోవైపు ఈ కేసులో ఏసీబీకి పూర్తిస్థాయిలో సహకరించాలని విచారణ ఎదుర్కోవాలని ఇప్పటికే హైకోర్టు చెప్పింది.. విచారణ సమయంలో ఏసీబీ అధికారులు అడిగిన ప్రతిదానికి సమాధానం చెప్పవలసి ఉంటుంది. అంతేకాదు వాళ్లు అడిగిన సాక్ష్యాలను కూడా అందజే యవలసి ఉంటుంది.. కానీ ఇప్పుడు కేటీఆర్‌ను అడిగిన సెల్ఫోన్లు లేవని చెప్పడంతో తదుపరిగా ఏసీబీ ఏం చేస్తుందనేది అందరూ ఉత్కంఠతో ఎదురు చూస్తున్నారు.

# బేసిన్ల మీద అవగాహన లేకుంటే ఎలా..!

(మొదటిపేజీ తరువాయి)



మండిపడ్డారు. ఈ మేరకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు సెటైర్లు వేశారు. బహుషా బ్యాగుల మీద ఉన్న నాలెడ్జ్.. బేసిన్ల మీద లేదని రేవంత్ రెడ్డిని హరీశ్‌రావు విమర్శించారు. బేసిన్ల మీద బేసిక్ నాలెడ్జ్ లేకుండా మాట్లాడుతున్నారని దుయ్యబట్టారు. తెలంగాణ భవన్‌లో హరీశ్‌రావు మీడియాతో మాట్లాడారు. గోదావరి-బనకచర్ల ప్రాజెక్టు మీద నిన్న రేవంత్ రెడ్డి మాట్లాడిన మాటలు రాష్ట్ర ప్రజలు చూశారు. గత కొతకాలంగా బనకచర్లను అడ్డుకోండని మేం మాట్లాడితే.. బొడిగుండుకు, మోకాలికి ముడిపెట్టినట్టుగా నిన్న రేవంత్ రెడ్డి మాట్లాడారు. అసలు విషయాన్ని పక్కనపెట్టి సొల్లు వాగుడు వాగారు ముఖ్యమంత్రి. బేసిన్ల గురించి బేసిక్ నాలెడ్జ్ లేకుండా మాట్లాడారు. ఆయనకు బహుషా బ్యాగుల మీద మంచి నాలెడ్జ్ ఉన్నట్టుంది కానీ బేసిన్ల మీద నాలెడ్జ్ లేదని నిన్నటి పీపీటీతో స్పష్టమైపోయింది. పీపీటీ పెట్టి మరి రేవంత్ రెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డి తమ అజ్ఞానాన్ని బయటపెట్టుకున్నారు. దీంతో రాష్ట్రం పరువు పోయింది అని హరీశ్‌రావు ధ్వజమెత్తారు. సీఎం రేవంత్ రెడ్డి, నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి కనీసం బేసిక్ నాలెడ్జ్ లేకుండా ఉంటారా..? అని రాష్ట్ర ప్రజలు నవ్వుకునే పరిస్థితి ఏర్పడింది. సీఎం ఇంత అజ్ఞానంగా ఉంటాడా..? అని దేశం ముందు పరువు పోయే పరిస్థితి వచ్చింది. సీఎంకు, ఉత్తమ్‌కు కనీస జ్ఞానం లేకపోవడం ఈ రాష్ట్రానికి పట్టిన దౌర్భాగ్యం. రేవంత్ రెడ్డి అంతులేనటువంటి అజ్ఞానంతో, మూర్తీభవించిన మూర్ఖత్వంతో నిన్న మాట్లాడారు. విషాదం ఏంటంటే.. దేవాదుల ఏ బేసిన్‌లో ఉందని రేవంత్ రెడ్డి అడుగుతాడు. దేవాదుల ఏ బేసిన్‌లో ఉందో తెలియదు.. బనకచర్ల ఏ బేసిన్‌లో కడుతున్నారో ఆయనకు తెలియదు. అసలు సీఎం రేవంత్ ఏం చేస్తున్నట్లు.? బనకచర్ల మీద ఏపీ ఆరు నెలల నుంచి పని చేస్తూ.. కేంద్ర ఆర్థిక మంత్రికి ఉత్తరాలు రాస్తూ.. కేంద్ర జలవనరుల శాఖ మంత్రిని కలుస్తూ ముందుకు పోతుంటే.. సీఎం అమాయకంగా బనకచర్ల ఏ బేసిన్‌లో ఉంది అని అడుగుతున్నాడు. దీని బట్టి తెలంగాణ సాగునీటి ప్రాజెక్టుల విషయంలో రేవంత్ రెడ్డికి ఉన్న చిత్తశుద్ధి ఏంటో అర్థమైపోతోంది అని హరీశ్‌రావు అన్నారు. ÷శివంత్ రెడ్డి లాగా నేను విజ్ఞతను పొగొట్టుకునే వ్యక్తిని కాదు. రేవంత్ రెడ్డి కుసంస్కారి. సంస్కారం లేని వ్యక్తి. మాట్లాడితే సొల్లు.. ఎదుటి వారిమీద బురద జల్లడం, నోటికొచ్చినట్టు వదరుబోతు తనంతో మాట్లాడడం. మాకేమో కొన్ని ఎథిక్స్ ఉన్నాయి. క్యారెక్టర్‌తో ఉన్నాం. ఉద్యమాలు, పోరాటాల నుంచి వచ్చినోళ్లం.. నీలాగా అడ్డమైన తొక్కుళ్లు తొక్కుకుంటూ వచ్చినోళ్లం కాదు. ఈయనకు బేసిక్స్ తెలియవు.. బేసిన్స్ తెలియవు అని నేను ఉట్టిగా అనలేదు. దేవాదుల ఏ బేసిన్‌లో ఉందని సామాన్య రైతును అడిగినా, స్కూల్ పిల్లగాడిని అడిగినా.. గోదావరి మీద కట్టింద్రు అని చెప్తరు. సీఎం రేవంత్‌కు దాని మీద జ్ఞానం లేకపోవడం శోచనీయం. రేవంత్ రెడ్డి తెలుసుకోవాల్సింది ఏందంటే.. బూతులు తెలుసుకున్నంత సులువు కాదు.. బేసిన్ల గురించి తెలుసుకోవడం. బూతులు మాట్లాడినంత సులువు కాదు.. బేసిన్ల గురించి అర్థం చేసుకోవడం రేవంత్ రెడ్డి గారు. నీ చిల్లర రాజకీయాలతో నీ అజ్ఞానాన్ని బయట పెట్టుకుని రాష్ట్రం పరువు తీశావు అని హరీశ్‌రావు నిప్పులు చెరిగారు.

## మూడు రాష్ట్రాల్లో రెండు రోజుల పర్యటన

**న్యూఢిల్లీ, జూన్ 19 (నినాదం) :** భారతదేశ ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఈనెల 20, 21వ తేదీల్లో మూడు రాష్ట్రాల్లో పర్యటించనున్నారు. బీహార్, ఒడిశా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో పర్యటించనున్నట్లు అధికారికంగా ప్రధాని కార్యాలయం ప్రకటించింది. బీహార్‌లో పలు అభివృద్ధి కార్యక్రమాలకు ప్రధాని మోదీ ప్రారంభోత్సవం, శంకుస్థాపన చేయనున్నారు. ఒడిశాలో కొత్త ప్రభుత్వం ఏర్పాటై ఏడాది పూర్తయిన సందర్భంగా నిర్వహిస్తున్న కార్యక్రమానికి ప్రధానమంత్రి హాజరవుతున్నారు. 21వ తేదీన అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా విశాఖపట్నం లో నిర్వహించే కార్యక్రమంలో ప్రధానమంత్రి నరేంద్రమోదీ పాలుపంచుకోనున్నా రు. 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవానికి విశాఖ కేంద్రంగా ప్రధాని మోదీ నేతృత్వం వహించనున్నారు. 21వ తేదీన ఉదయం 6.30 గంటలకు యోగా అనం తరం మోదీ ప్రసంగించనున్నారు. విశాఖ బీచ్ రోడ్డులో నిర్వహించే యోగా కార్యక్ర మానికి సామాన్య ప్రజలతో కలిసి మోదీ పాల్గొంటారని ప్రధాని కార్యాలయం ప్రకటించింది. ఈ కార్యక్రమానికి సుమారు 5 లక్షల మంది హాజరవుతారని ప్రధాని కార్యాలయం తెలిపింది.

## బనకచర్ల ప్రాజెక్టు అంశంలో అభ్యంతరాలను వివరించాం



**న్యూఢిల్లీ, జూన్ 19 (నినాదం) :** బనకచర్ల ప్రాజెక్టు అంశంలో తమకు ఉన్న అభ్యంతరాలను కేంద్రమంత్రికి వివరించామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. బనకచర్ల ప్రాజెక్టు పట్ల తెలంగాణ ప్రజల్లో తెలంగాణ రైతుల పట్ల ఆందోళన ఉందని, గోదావరి కృష్ణ నుంచి 1500 టీఎంసీల వాటర్ తెలంగాణకు బ్లాంకెట్ ఎన్వోసి ఇస్తే దాని ద్వారా కోటిన్నర ఎకరాలకు నీళ్లు అందించగలుగుతామని అన్నారు. దేశ రాజధాని ఢిల్లీ పర్యటనలో ఉన్న సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి గురువారం కేంద్ర జల శక్తి మంత్రి సీఆర్ పాటిల్ తో సమావేశమయ్యారు. పోలవరం , బనకచర్ల ప్రాజెక్టుకు అనుమతులు ఇవ్వొద్దని ఫిర్యాదు చేశారు. భేటీ ముగిసిన అనంతరం మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మీడియాతో మాట్లాడారు.. బనకచర్ల లింక్ ప్రాజెక్టు చట్ట విరుద్ధమని చెప్పామని.. తమ అభ్యంతరాలను పరిగణనలోకి తీసుకుంటామని కేంద్ర జలశక్తి మంత్రి హామీ ఇచ్చారని తెలిపారు. బనకచర్లపై త్వరలో తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులతో సమావేశం నిర్వహిస్తామని కేంద్రమంత్రి చెప్పారని, గోదావరిలో 1000 టీఎంసీలు, కృష్ణాలో 500 టీఎంసీలు తెలంగాణకు బ్లాంకెట్ ఎన్వోసి ఏపీ రాసివ్వాలని కోరామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి చెప్పారు. దానికి కేంద్రం ప్రభుత్వం ఆమోదం తెలపాలన్నారు. అప్పుడే తాము బనకచర్లపై ఏపీ ప్రభుత్వంతో చర్చలు జరుపుతామని స్పష్టం చేశారు. బనకచర్ల ప్రాజెక్టుకు కేంద్ర పర్యావరణ శాఖ అనుమతులు తప్పనిసరి అని, ఇప్పటి వరకు ప్రాజెక్టుకు సంబంధించిన డీపీఆర్‌ను కేంద్ర ప్రభుత్వానికి ఇవ్వలేదని అన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రాజెక్టులకు త్వరితగతిన ఆమోదాలు లభిస్తున్నాయని, తెలంగాణ రాష్ట్రానికి సంబంధించిన అనేక ప్రాజెక్టులు వేగవంతంగా నిర్మాణం చేయాలనుకున్నా.. ప్రాజెక్టులు అనుమతులు నెమ్మదిగా అవుతున్నాయని మంత్రి అన్నారు. అయితే తమ అభ్యంతరాలపై కేంద్ర మంత్రి సీఆర్ పాటిల్ అన్ని విధాలుగా హామీ ఇచ్చారని తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేకంగా మూసి పునర్జీవం కోసం నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారన్నారు. తెలంగాణకు అన్యాయం జరగకుండా అన్ని విధాల చర్యలు చేపడతామని చెప్పారన్నారు. బనకచర్ల ప్రాజెక్టు అంశంలో వీలైతే సుప్రీంకోర్టును ఆశ్రయిస్తామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు.

# యోగా డే విజయవంతానికి కృషి



**విశాఖపట్టణం, జూన్ 19 (నినాదం) :** విశాఖ నగరంలో ఈనెల 21న జరిగే అంతర్జాతీయ యోగా దినోత్సవం విజయవంతం చేయడానికి అన్ని ఏర్పాట్లు చురుగ్గా జరుగుతున్నాయని, యోగాలో ప్రపంచ రికార్డు సృష్టిస్తామని మంత్రి సవిత అన్నారు. ప్రజల అందరికీ ఆరోగ్యం కోసం యోగా అని.. ప్రతిరోజూ అందరూ చేయాలని పిలుపిచ్చారు. మతాలు, కులాలు, ప్రాంతాలకు అతీతంగా యోగ దినోత్సవంలో అందరూ పాల్గొనాలని అన్నారు. పార్టీలను పక్కన పెట్టి.. అందరూ పాల్గొనాలని.. శవ రాజకీయాలు చేయవద్దని.. యోగా అందరూ చేయాలని మంత్రి సవిత సూచించారు. విశాఖ మేయర్ పీలా శ్రీనివాసరావు మాట్లాడుతూ.. శనివారం జరిగే అంతర్జాతీయ యోగా దినోత్సవానికి అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని, ప్రధాని మోదీ, సీఎం చంద్రబాబు ఆలోచన మేరకు యోగాను ప్రతిష్టాత్మకంగా తీసుకొని కార్యక్రమాన్ని విజయవంతం చేస్తామన్నారు. అంతర్జాతీయ యోగా కార్యక్రమం విశాఖలో జరగడం విశాఖ ప్రజల అదృష్టమని అన్నారు. విశాఖలో జరిగే యోగా కార్యక్రమంలో ప్రతి ఒక్కరు పాల్గొనాలని పిలుపిచ్చారు. విశాఖలో యోగా కార్యక్రమం గిన్నిస్ బుక్ రికార్డుకు ఎక్కుతుందని, యోగాకు వచ్చే ప్రతి ఒక్కరికి జీవీఎంసీ తరఫున మౌలిక సదుపాయాలు కల్పిస్తామని, ఐదు లక్షల వరకు ప్రజలు యోగాలో పాల్గొంటారని భావిస్తున్నామన్నారు. తాను విశాఖ మేయర్‌గా ఉన్నప్పుడు.. అంతర్జాతీయ యోగా దినోత్సవం విశాఖలో జరగడం తన అదృష్టంగా భావిస్తున్నానని పీలా శ్రీనివాసరావు అన్నారు. విశాఖ నగరంలో ఈనెల 21న జరగనున్న అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా నగరంలోని అన్నీ స్కూళ్లకు 20, 21వ తేదీల్లో సెలవులు ఇస్తున్నట్లు డీఈవో ప్రేమ్ కుమార్ ప్రకటించారు. విశాఖ ఆర్కే బీచ్ రోడ్‌లో యోగా డే సన్నాహక కార్యక్రమం గురువారం ఉదయం నిర్వహించారు. ఏయూ కన్వెన్షన్ సెంటర్ నుంచి కాళీ మాత ఆలయం వరకు యోగా వాక్ చేశారు. అలాగే విశ్వ ప్రియ ఫంక్షన్ హాల్‌కు ఎదురుగా యోగాసనాలు వేశారు. ఈ కార్యక్రమంలో మంత్రులు డీబీవీ స్వామి, సరిత, సత్యకుమార్, బీసీ జనార్దన్ రెడ్డి, ఎంపీ కలిశెట్టి అప్పల నాయుడు, స్పెషల్ చీఫ్ సెక్రటరీ టి కృష్ణబాబు, మాజీ ఎమ్మెల్సీ మాధవ్ తదితరులు పాల్గొన్నారు. అమలాపురం కిమ్స్ వైద్య కళాశాల మైదానంలో యోగాంధ్ర కార్యక్రమం నిర్వహించారు. ఎంపీ, ఎమ్మెల్యే, పలువురు పట్టణ ప్రముఖులు.. యోగాసనాలు వేశారు. కిమ్స్ వైద్య కళాశాల చైర్మన్ చైతన్య రాజు ఆధ్వర్యంలో యోగాంధ్ర కార్యక్రమం నిర్వహించారు. ఈనెల 21న జరగనున్న అంతర్జాతీయ యోగ దినోత్సవం నేపథ్యంలో సన్నాహకంగా యోగాసనాలు వేశారు. ఈ కార్యక్రమంలో వందలాది మంది వైద్య విద్యార్థులు పాల్గొని యోగాసనాలు వేశారు.

## ఆ మెడికల్ షాపు మహాత్యం...

# చిదంబర రహస్యం

- హాట్ టాపిక్‌గా డ్రగ్ ఇన్స్పెక్టర్ వైఖరి
- ఆ ఒక్కటే వొదిలేయటంపై విమర్శలు
- తనిఖీలు తూతూ మంత్రమేనంటూ వ్యాఖ్యలు
- కొందరు షాపులు ముందే మూసుకోవటంపై చర్చ






**మహబూబాబాద్ జిల్లా డ్రగ్ ఇన్స్పెక్టర్ ఇటీవలి తనిఖీల వైఖరి స్థానికంగా హాట్ టాపిక్‌గా మారింది. అన్ని షాపుల్నీ పరిశీలించి ఇక్కడి ఓ షాపును మాత్రం టచ్ చేయకపోవటం పలు విమర్శలకు తావిస్తోంది. కాగా జిల్లాలో ఈ తనిఖీలు అంతంత మాత్రమేనని తూతూ మంత్రంగా విజిట్ చేసి చేతులు దులుపు కుంటు న్నారనే ఆరోపణా ఉంది.?**

**డోర్నకల్/మరిపెడ జూన్ 27(నినాదం న్యూస్):**

**ఇష్టారాజ్యం..మామూళ్లే భోజనం....**

కాసులకు కక్కుర్తి పడి అందరి షాపులకూ లైసెన్సులు ఇస్తూ అందులో వారి చేతివాటం ప్రదర్శిస్తున్నారని పలువురు అంటున్నారు. ఇంకా కొన్ని షాపుల్లోనైతే పక్క జిల్లా నుంచి జీరో బిల్లులకు మందులు తెచ్చి అదనపు డిస్కౌంట్లతో అమ్ముతున్నా అధికారులు చూసీ చూడనట్లు వదిలేస్తున్నారు. మెడికల్ షాపులో మందులు అమ్మినట్లు బిల్‌బుక్ రాయాల్సి ఉంది. కానీ మండలంలో ఉన్న ఏ షాపులో కూడా బిల్లు బుక్కుల జాడే కనపడదు. ఏదో ఒకచోట కనబడినా అమ్మిన మందులు కాకుండా నామ మాత్రంగా రోజుకు నాలుగు నుంచి ఐదు బిల్లులు రాసి ఒరిజినల్ కాపీని చింపి చెత్తబుట్టలో వేస్తున్నారు. ఇంతటి తతంగం జరుగుతు న్నప్పటికీ డ్రగ్ ఇన్స్పెక్టర్ తనిఖీలు చేయకపోవడం గమనార్హం. కేవలం మరిపెడ మం డలంలోనే 50 నుండి 60 షాపులకు ఐదు లక్షల రూపాయల ఆదాయం వస్తే జిల్లావ్యాప్తంగా ఉన్న షాపులు ఎన్ని? వచ్చే ఆదాయం ఎంతో ఆలోచించాలి. మరిపెడ మండలంలో మెడికల్ షాపుల నుండి వసూలు చేసిన ఐదు లక్షలు లక్షణంగా అధికారుల చేతులకు అందినట్లు సమాచారం, వచ్చే జీతం కంటే లంచాలే ఎక్కువగా అందుతున్నట్లుగా విశ్వసినియ వర్గాల నుండి వస్తున్న సమాచారం. సమయానికి అధికారికి డబ్బులు ఇవ్వకపోతే మళ్లీ తీసుకోరు. షాపులకు చెకింగ్ వస్తే తమకు సంబంధం లేదని కొందరు మెడికల్ షాప్ యజమానులే ఇతర మెడికల్ షాప్ యజమానులకు హుకుం జారీ చేసినట్లు సమాచారం.

బయట ఎక్కడ లభించకుండా కొన్ని షాపుల యాజమానులు అధిక ధర ఉన్న మందులను తెచ్చి గిరిజన ప్రాబల్యం ఎక్కువగా ఉన్నటువంటి మరిపెడ బంగ్లా పరిసర ప్రాంతాలలోని ప్రజలను మోసం చేస్తు న్నారు. ఇంతే కాకుండా మందులు తెలుసుకదా అని, మెడికల్ షాప్‌లోనే ఇంజక్షన్లు కూడా వేస్తూ ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారు. ఈ విధంగా జరుగుతున్న మెడికల్ మాఫియా ఆగడాలను అడ్డుకోవాలని ప్రజలు కోరుకుంటున్నారు.


**SMFG Grihashakti** Nayi Asha. Naya Vishwas.

**SMFG ఇండియా హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్**

కార్పొరేట్ కార్యాలయం: 503 & 504, 5వ అంతస్తు, జి-బ్లాక్, ఇన్‌స్పైర్ బికెసి, బికెసి మెయిన్ రోడ్, బాంద్ర కుర్లా కాంప్లెక్స్, బాంద్ర (ఇ), ముంబయి- 400051.
రిజిస్టర్డ్ కార్యాలయం: కామర్స్‌జోన్, ఐటి పార్క్, టవర్-బి, 1వ అంతస్తు, నం.111, మౌంట్ పూనమల్లీ హై రోడ్, పోరూర్ చెన్నై-600 116, టి.ఎన్.

**స్థిరాస్తుల అమ్మకము కొరకు అమ్మకపు ప్రకటన**

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 9(1) లోని నిబంధనల క్రింద స్థిరాస్తి(ల) అమ్మకం కొరకు 15 రోజుల ఇ-వేలం అమ్మకపు ప్రకటన.
ఈ నోటీసు ద్వారా ప్రత్యేకించి రుణగ్రహీత(లు) మరియు హామీదారు(లు) మరియు సాధారణ ప్రజానీకమునకు తెలియజేయడమేమనగా సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తనఖా/కుదవ పెట్టిన దిగువ తెలిపిన స్థిరాస్తులను (సెక్యూర్డు ఆస్తులు) SMFG ఇండియా హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ (ఇకముందు SMHFC గా రెఫర్ చేయబడును) ("సెక్యూర్డ్ క్రెడిటార్") వారి అధీకృత అధికారి ద్వారా స్వాధీనము చేసుకొని దిగువ తెలిపిన బకాయిలు మరియు తదుపరి వడ్డీ మరియు ఇతర వ్యయములతో వసూలు చేసుకొనుటకు క్రింద తెలిపిన ఆస్తిని దిగువ తెలిపిన తేదీ మరియు సమయమున "ఎక్కడ ఎలా ఉందో ఏది ఎలా ఉందో మరియు ఏదైతే ఎలా ఉందో అది అలానే" ప్రాతిపదికన అమ్మబడును.

| క్ర. సం. | రుణగ్రహీత(లు)/హామీదారుల పేరు/ రుణ ఖాతా నెం. | ఆస్తుల వివరణ | రిజర్వు ధర, బయానా | ఇ-వేలం తేది & సమయం | బయానా దాఖలుకు ఆఖరి తేదీ |
|---|---|---|---|---|---|
| 1. | రుణ నం. 605607510595849 1) వనం మధు తండ్రి కొమురయ్య వనం, 2) రాజేశ్వరి వనం 3) మధు సిల్వర్ వర్క్ | సబ్ రిజిస్ట్రేషన్ కార్యాలయం వరంగల్ ఫోర్ట్ అధికార పరిధిలో రిజిస్ట్రేషన్ జిల్లా వరంగల్‌లో గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని గ్రౌండ్ ఫ్లోర్ ఆర్‌సిసి రూఫ్ ప్లింత్ ఏరియా 256 చ.అ.లు మరియు మొదటి ఎసిసి షీట్ రూఫ్ ప్లింత్ ఏరియా 100 చ.అ.లతో సహా వరంగల్ సిటీ మరియు జిల్లా సుభాష్‌నగర్, ఉర్సులో గల 54.52 చ.గ.లు లేదా 45.58 చ.మీ.ల విస్తీర్ణం జిడబ్ల్యుఎంసి ఇం.నెం.17-10-117 గల ఖాళీ స్థలం ఆస్తి ప్రస్తుత ఇంటి యావత్తు. **సరిహద్దులు: తూర్పు:** బి. లావణ్య ఇం.నెం.17-10-118, **పడమర :** కె.చంద్రకళ ఇం.నెం.17-10-119/ఎ, **ఉత్తరం:** ఇతరుల ఇల్లు, **దక్షిణం:** 20'-0" రోడ్. | Rs. 10,00,000/- Rs. 1,00,000/- | 08.07.2025 at 11.00 AM to 01.00 PM | 07.07.2025 |
| 2. | రుణ నం. 607307510419268 1. అర్షద్ షరీఫ్ 2. ఉర్ష సయీద్ | రిజిస్ట్రేషన్ జిల్లా, నిజామాబాద్ అధికార పరిధి క్రింద నిజామాబాద్ జిల్లా, బోధన్ పట్టణం మరియు మండలం, శక్కర్‌నగర్ ఎన్ఎస్ఎల్ కాలనీలో గల ప్రస్తుత ఆర్‌సిసి మున్సిపల్ డి.నెం.4-4-184 గల 26×78=2028 చ.అ.లు లేదా 225.33 చ.గ.లు లేదా 188.40 చ.మీ.ల విస్తీర్ణం, గ్రౌండ్ ఫ్లోర్ ప్లింత్ ఏరియా = 1552 చ.అ.లు మరియు మొదటి అంతస్తు ప్లింత్ ఏరియా= 629.58 చ.అ.ల యావదాస్తి. **సరిహద్దులు: తూర్పు:** రోడ్, **పడమర:** క్వార్టర్ నెం.సి/కొత్త-77, **ఉత్తరం:** దారి మరియు డ్రైయిన్, **దక్షిణం:** రోడ్. | Rs. 38,29,000/- Rs. 3,82,900/- | 08.07.2025 at 11.00 AM to 01.00 PM | 07.07.2025 |
| 3. | రుణ నం.లు 607307510618752 & 607307210574963 (1) కొండ్లెపు శంకర్ తండ్రి బాబయ్య కొండ్లెపు (2) కొండ్లెపు వనిత (3) శ్రీ గురుదత్త మెడికల్ అండ్ జనరల్ స్టోర్స్, | తెలంగాణ- 503165, నిజామాబాద్, దర్పల్లి గ్రామం & మండలం వద్ద ఉన్న 160.36 చ.గ.లు లేదా 134.08 చ.మీ.ల విస్తీర్ణము గల దర్పల్లి గ్రామ శివారు, సర్వే నెం. 1190/ఏలో కలిగిన భూమిలో భాగము గల ఖాళీ ప్రదేశములోని ప్రస్తుత భాగము యావదాస్తి. **సరిహద్దులు:ఉత్తరం:** ఎన్.రాజా గంగయ్య యొక్క ఖాళీ ప్రదేశములోని భాగము, **దక్షిణం:** ఎలక్ట్రికల్ సబ్ స్టేషన్, **తూర్పు:** రోడ్డు, **పడమర:** కొండ్లెపు శంకర్ యొక్క ఖాళీ ప్రదేశములోని భాగము. | Rs. 25,30,000/- Rs. 2,53,000/- | 08.07.2025 at 11.00 AM to 01.00 PM | 07.07.2025 |

అమ్మకము యొక్క సవివరమైన నియమనిబంధనల కొరకు మా/సెక్యూర్డ్ క్రెడిటార్ వెబ్‌సైట్‌లో ఏర్పాటు చేసిన లింక్/వెబ్ సైట్ చిరునామా: (https://BidDeal.in & https://www.grihashakti.com/pdf/E-Auction.pdf)కు రెఫర్ చేస్తూ అనుసంధానం చేయడమైనది. ఔత్సాహిక బిడ్డర్లు శ్రీ గిరీష్ కుమార్, అధీకృత వ్యక్తి పేరు, మొబైల్ నెం. 9176914699, ఇ-మెయిల్ Girish.Kumar2@grihashakti.com, మరియు శ్రీ నీలోయ్ దే అతని మొబైల్ నెం. 9920697801, ఇ-మెయిల్: Niloy.Dey@grihashakti.com. కు సంప్రదించవచ్చును.
ప్రదేశం: వరంగల్, నిజామాబాద్, తెలంగాణ,
తేది: 19.06.2025
సం/- అధీకృత అధికారి,
ఎస్ఎంఎఫ్‌జి ఇండియా హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్,


# పేదల సంక్షేమం, అభివృద్ధి లక్ష్యంగా ప్రజా ప్రభుత్వ పాలన

- రైతు భరోసా నిధులు మూడు, నాలుగు రోజుల్లో పూర్తి స్థాయిలో జమ
- పలు రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి పొంగులేటి

**ఖమ్మం, జూన్ 19(నినాదం న్యూస్):** పేదల సంక్షేమం అభివృద్ధి లక్ష్యంగా ప్రజా ప్రభుత్వ పాలన సాగుతోందని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. గురువారం మంత్రి వర్యులు, జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తో కలిసి కూసుమంచి మండలంలో పర్యటించి పలు రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసారు. ఈ సందర్భంగా మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ నర్సింహులగూడెం గ్రామంలో నర్సింహులగూడెం నుండి గైగోల్లపల్లి వరకు 2 కోట్ల 51 లక్షలతో నిర్మించనున్న బి.టి. రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసుకున్నామని అన్నారు. గ్రామంలో అంతర్గత సిసి రోడ్డు నిర్మాణ పనులకు 60 లక్షలు, ఎత్తిపోతల పథకం మరమ్మత్తుల కోసం 60 లక్షలు మంజూరు చేశామని, ఇండ్లపై హై టెన్షన్ విద్యుత్ వైర్లు ఉండకుండా కార్యాచరణ ప్రారంభించామని అన్నారు. పుర్య తండా గ్రామంలో పుర్య తండా నుండి ఆర్ అండ్ బీ రోడ్డు వరకు 76 లక్షల రూపాయలతో నిర్మించనున్న బి.టి. రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసుకున్నామని అన్నారు. ఈ తండాలో 21 సిమెంట్ రోడ్లను 45 లక్షల రూపాయలతో నిర్మించుకున్నామని అన్నారు. హైత్య తండలో జెడ్పీ రోడ్డు నుంచి హైత్యతండా వయా చింతల తండా వరకు కోటి 10 లక్షలతో బీటి రోడ్డు నిర్మాణ పనులకు, పోచారం గ్రామం ఎస్సీ ప్రాంతంలో 20 లక్షలతో నిర్మించనున్న అంతర్గత సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసుకున్నామని అన్నారు. పోచారం గ్రామంలో ఇందిరమ్మ ప్రభుత్వం 3 బీటి రోడ్లు 4 కోట్ల 89 లక్షలతో నిర్మిస్తున్నదని అన్నారు. కూసుమంచి గ్రామం ఎస్సీ ప్రాంతంలో 38 లక్షలతో నిర్మించనున్న అంతర్గత సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసుకున్నామని, ఇదే గ్రామంలో కోటి 20 లక్షలతో ఇప్పటికే వివిధ అంతర్గత రోడ్లను నిర్మించామని మంత్రి తెలిపారు. కూసుమంచి నుంచి అనేక గ్రామాలకు లింక్ రోడ్లు ఇవ్వడం జరిగిందని, రావిచెట్టు తండా వరకు ఒక కోటి 65 లక్షలతో రోడ్డు నిర్మాణానికి, 50 లక్షల రూపాయలతో షాదీ ఖానా, 7.5 లక్షలతో ఎస్సీ కమ్యూనిటీ హాల్, 9 లక్షలతో త్రాగునీటి పనులు పూర్తి చేశామని అన్నారు.ప్రజల దీవేనెలతో రాష్ట్రంలో సంవత్సరంన్నర క్రితం ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందని, గత పాలకులు అమలు చేసిన మంచి పథకాలను కొనసాగిస్తూ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నామని అన్నారు. పేద ప్రజలకు 200 యూనిట్లు ఉచిత విద్యుత్, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్, ఉగాది నుండి రేషన్ ద్వారా సన్న బియ్యం సరఫరా, నూతన రేషన్ కార్డుల జారీ, రేషన్ కార్డులో కొత్త సభ్యుల చేరిక, ఆరోగ్య శ్రీ పరిమితి 10 లక్షలకు పెంపు, గురుకులాల్లో డైట్ చార్జీలు 40 శాతం, కాస్మోటిక్స్ చార్జీలు 200 శాతం పెంపు, మహిళలకు ఆర్టిసి బస్సులో ఉచిత బస్ ప్రయాణం వంటి అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నామని అన్నారు.రైతు భరోసా పథకం క్రింద పెట్టుబడి సహాయం ఎకరానికి 10 వేల నుంచి



12 వేల రూపాయలకు ఇచ్చే కార్యక్రమం గత 3 రోజుల క్రితం సీఎం చేతుల మీదుగా ప్రారంభించామని, రాబోయే మూడు, నాలుగు రోజులలో పూర్తి స్థాయిలో రైతుల ఖాతాలో డబ్బులు జమ అవుతాయని అన్నారు. ఏడాది కాలంలోనే దాదాపు 21 వేల కోట్ల రూపాయలు ఖర్చు చేసి 2 లక్షల వరకు పంట రుణాలను మాఫీ చేసిందని, సన్న వడ్లకు క్వింటాళ్ కు 500 రూపాయల బోనస్ అందించామని అన్నారు. నిరంతర ప్రక్రియగా ఇందిరమ్మ ఇండ్ల పథకం కొనసాగుతుందని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారులకు నాలుగు విడతలో 5 లక్షల రూపాయల ఆర్థిక సహాయం అందుతుందని అన్నారు. అంతకుముందు మంత్రి, కూసుమంచికి మంజూరైన ప్రభుత్వ జూనియర్ కళాశాల భవన నిర్మాణ స్థలాన్ని, జిల్లా కలెక్టర్ తో కలిసి పరిశీలించారు. ఈ కార్యక్రమాల్లో పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ ఎస్ఇ వెంకట్ రెడ్డి, ఆర్అండ్‌బి ఇఇ యుగంధర్, ఖమ్మం ఆర్డీఓ నరసింహా రావు, ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.


**HFS | Hiranandani Financial Services**

**హీరనందని ఫైనాన్షియల్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్**

రిజిస్టర్డ్ ఆఫీస్: 514, దలమల్ టవర్స్, 211 ఫ్రీ ప్రెస్ జర్నల్ మార్గ్, నారీమన్ పాయింట్, ముంబయి-400021
కార్పొరేట్ ఆఫీస్: 9వ అంతస్తు, సిగ్మా టవర్స్, హీరనందని బిజినెస్ పార్క్, టెక్నాలజీ స్ట్రీట్, పోవై, ముంబయి-400076
ఇ-మెయిల్: wecare@hfs.in, వెబ్‌సైట్: www.hfs.in, టెలిఫోన్ నం. 022-25763623. CIN No.: U65999MH2017PTC291060

**డిమాండ్ నోటీసు**

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (చట్టము) మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 ("రూల్స్") నిబంధనల క్రింద నోటీసు
సదరు చట్టంలోని సెక్షన్ 13(2) క్రింద జారీ చేసిన డిమాండ్ నోటీసు(ల)లోని రూల్ 3తో చదువబడు విధంగా చట్టంలోని సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారములను వినియోగించుకొనుచూ హీరనందని ఫైనాన్షియల్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ (ఇక ముందు "HFS"గా రెఫర్ చేయబడును) అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు సదరు నోటీసు స్వీకరణ తేది నుండి 60 రోజులలోగా సంబంధిత నోటీసులలో తెలిపిన మొత్తాన్ని తిరిగి చెల్లించవల్సిందిగా క్రింద తెలిపిన రుణగ్రహీతలను కోరడమైనది. డిమాండ్ నోటీసులను స్వీకరించకుండా రుణగ్రహీతలు తప్పించుకుంటున్నారని క్రింది సంతకందారు సహేతుకంగా విశ్వసిస్తున్నారు. అందువలన నిబంధనల ప్రకారం అతికించడం మరియు ప్రచురణ ద్వారా నోటీసు అందజేస్తున్నారు. డిమాండ్ నోటీసు(ల) అంశాలు దిగువ పేర్కొనబడినవి.

| రుణ ఖాతా నెం. & రుణగ్రహీత / సహ-రుణగ్రహీతల పేరు / చిరునామా | సెక్షన్ 13(2) క్రింద డిమాండ్ నోటీసు తేది & రావలసిన బకాయి మొత్తం | తనఖా పెట్టిన ఆస్తి/సెక్యూర్డ్ ఆస్తుల వివరణ |
|---|---|---|
| **LAN : 4375034101012973, Customer Id 43038** 1. ఉదయ్ ప్లాస్టిక్ ఇండస్ట్రీస్ (రుణగ్రహీత) 2. విమల్ కుమార్ గుప్తా (సహ-రుణగ్రహీత) 3. శిప్రా గుప్తా (సహ-రుణగ్రహీత) 4. సోను సెలక్షన్స్ (సహ-రుణగ్రహీత) క్ర.సం. 1, 2, 3 & 4 కొరకు చిరునామా: ప్లాట్ నంబర్ 8-13-8/9/పి మరియు 8-13-8/11, మైలార్‌దేవ్‌పల్లి, కాటేదాన్, రాజేంద్ర నగర్, కెవి రంగారెడ్డి, తెలంగాణ- 500077 మరియు ఉదయ్ ప్లాస్టిక్ ఇండస్ట్రీస్, ఇ.నెం. 8-12-182/ఎ, కస్తూరి నివాస్, రాజేంద్ర నగర్, టిఎన్‌జిఓస్ కాలనీ, కె వి రంగారెడ్డి, తెలంగాణ- 500077. | తేది: 18.06.2025 రుణ ఖాతా నం. 4375034101012973 కు సంబంధించి తేది: 12.06.2025 నాటికి రూ. 33,18,006/- (రూపాయలు ముప్పై మూడు లక్షల పద్దెనిమిది వేల ఆరు మాత్రమే) & ఎన్‌పిఏ తేది: 02.06.2025 | రాజేంద్రనగర్ సర్కిల్, బ్లాక్ నెం. 12, వార్డు నెం. 8 క్రింద కవర్‌చేయబడి ప్రస్తుత జిహెచ్‌ఎంసి క్రింద రంగారెడ్డి జిల్లా, రాజేంద్రనగర్ మున్సిపాలిటీ, మైలార్‌దేవ్‌పల్లి గ్రామం టిఎన్‌జిఓస్ కాలనీ వద్ద సర్వే నెం. 156/1/2లో 67 చ.గ.లు లేదా తత్సమానమైన 56.01 చ.మీ.ల విస్తీర్ణము గల ప్లాట్ నెం. 182/ఎ/భాగము యావదాస్తి. **సరిహద్దులు: ఉత్తరం:** ప్లాట్ నెం. 182/ఎ, **దక్షిణం:** ప్లాట్ నెం. 182/ఎ, **తూర్పు:** ప్లాట్ నెం. 178, **పడమర:** ప్లాట్ నెం. 182/ఎ/పి మరియు 20' వెడల్పు రోడ్డు. వీటితో పాటు శాశ్వతముగా భూమిపై అటాచ్‌చేసిన ఏవైనాగాని లేదా ప్రస్తుత మరియు భవిష్యత్ నిర్మాణములతో అటాచ్‌చేసిన ఏవైనాగాని అదనము. |
| **LAN : 4375034101003986, Customer Id 15104** 1. జగన్నాథ్ ఎంటర్‌ప్రైజెస్ (రుణగ్రహీత) 2. పులిపాటి రమాదేవి (సహ-రుణగ్రహీత) 3. మహేష్ తిరుమదాసు (సహ-రుణగ్రహీత) 4. న్యూ జగన్నాథ్ ఎంటర్‌ప్రైజెస్ (సహ-రుణగ్రహీత) క్ర.సం. 1, 2, 3 & 4 కొరకు చిరునామా: 5-280/lb/2, బంగారిగడ్డ రోడ్, చౌటుప్పల్, నల్గొండ, తెలంగాణ- 508252. మరియు ఇ.నెం. సి2- 3, సాన్వి హోమ్స్, క్రెసెంట్ బాగ్, కెవి రంగారెడ్డి, తెలంగాణ- 501505 మరియు ఇ.నెం. 1-255/5, బిజి కాలనీ, చౌటుప్పల్, యాదాద్రి, తెలంగాణ- 508252 మరియు ఇ.నెం. 3-329/బి, చౌటుప్పల్, నల్గొండ, తెలంగాణ- 508252. | తేది: 18.06.2025 రుణ ఖాతా నం. 4375034101003986 కు సంబంధించి తేది: 12.06.2025 నాటికి రూ. 32,26,333/- (రూపాయలు ముప్పై రెండు లక్షల ఇరవై ఆరు వేల మూడు వందల ముప్పై మూడు మాత్రమే) & ఎన్‌పిఏ తేది: 02.06.2025 | రిజిస్ట్రేషన్ జిల్లా నల్గొండ, రిజిస్ట్రేషన్ ఉప జిల్లా చౌటుప్పల్, యాదాద్రి భువనగిరి జెడ్‌పి, చౌటుప్పల్ ఎంపి, మున్సిపాలిటీ క్రింద యాదాద్రి భువనగిరి జిల్లా, చౌటుప్పల్ మండలం మరియు మున్సిపాలిటి వద్ద బ్లాక్ నెం. 3, కమర్షియల్ జోన్ వద్ద సర్వే నెం. 234లో మొత్తం 120 చ.గ.ల విస్తీర్ణము (బిల్టప్ మరియు ఖాళీప్రదేశముతో పాటు) గల ప్లాట్ నెం. 7లో 1200 చ.అ.ల కట్టుబడి ప్రదేశముతో ఆర్‌సిసి కలిగి ఇటుకలతో గ్రౌండ్ ఫ్లోర్ నిర్మించి పిటిఐఎన్: 1256104753తో ఇ.నెం. 3-329/బితో గల గృహము యావదాస్తి. **సరిహద్దులు: ఉత్తరం:** 4'-6" లేన్, **దక్షిణం:** జాతీయ రహదారి నెం. 9 (పాతది), జాతీయ రహదారి నెం. 65 (కొత్తది), **తూర్పు:** ప్లాట్ నెం. 6, **పడమర:** 12' వెడల్పు రోడ్డు. వీటితో పాటు శాశ్వతముగా భూమిపై అటాచ్‌చేసిన ఏవైనాగాని లేదా ప్రస్తుత మరియు భవిష్యత్ నిర్మాణములతో అటాచ్‌చేసిన ఏవైనాగాని అదనము. |

డిమాండ్ నోటీసులను పాటించవలసిందిగా మరియు చెల్లింపు వసూలయ్యే తేది వరకు వర్తించు వడ్డీ అదనపు వడ్డీ, బౌన్స్ ఛార్జీలు, వ్యయం మరియు ఖర్చులతో పాటు అందులో మరియు ఇకమీదట పేర్కొన్న డిమాండ్ మొత్తాన్ని ఈ ప్రకటన ప్రచురణ తేదీ నుండి 60 రోజులలోగా చెల్లించవల్సిందిగా రుణగ్రహీత(ల)కు తెలియజేయడమైనది. HFS సెక్యూర్డ్ క్రెడిటార్ అని మరియు రుణగ్రహీత(లు) వినియోగించుకున్న రుణ సదుపాయం రుణగ్రహీత(ల)చే తనఖా పెట్టబడిన సెక్యూర్డ్ ఆస్తి(లు) అయినటువంటి స్థిరాస్తి/ఆస్తులపై సెక్యూర్డ్ రుణమని రుణగ్రహీత(లు) గమనించవలెను. రుణగ్రహీత(లు) నిర్దీత కాలవ్యవధిలోగా పూర్తిగా, రుణ బాధ్యతలు చెల్లించడంలో విఫలమైతే అందులోని చట్టం క్రింద మరియు అందులోని నిబంధన క్రింద అమ్మకం లేదా లభించే ఏదేని ఇతర పరిష్కారం కోరడం ద్వారా దానిని పరిమిత బదిలీ కాకుండా దానితో పాటు సెక్యూర్డ్ ఆస్తి(ల)ను స్వాధీనం చేసుకొనుటకు చట్టంలోని సెక్షన్ 13(4) క్రింద అన్ని హక్కులను వినియోగించుకొనుటకు HFS హక్కు కలిగియుంటారు. అమ్మకం లేదా బదిలీకి గల హక్కులు వినియోగించుకునే ముందు సెక్యూర్డ్ ఆస్తి(ల) అటాచ్ చేయుటకు మరియు/లేదా సీలు వేయుటకు కూడా HFS సాధికారత కలిగియున్నారు. సెక్యూర్డ్ ఆస్తి(ల) అమ్మకం తరువాత HFSకు చెల్లించబడే బకాయిలను కవర్ చేయుటకు తనఖా పెట్టిన ఆస్తుల విలువ తగినంతగా లేనట్లయితే మిగిలిన బకాయిలను రాబట్టుకొనేందుకు విడి చట్టపరమైన ప్రొసీడింగ్స్ చేపట్టే హక్కు కూడా HFS కలిగి ఉన్నారు. ఏదేని చట్టం క్రింద HFSకు లభించే అన్ని ఇతర పరిష్కారాలకు ఈ పరిష్కారం అదనంగా మరియు ఇండిపెండెంట్‌గా ఉంటుంది. సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనేందుకు లభించే సమయానికి సంబంధించి చట్టంలోని సెక్షన్ 13(8)ను మరియు తదుపరి చట్టంలోని సెక్షన్ 13(13)ను గమనించవల్సిందిగా రుణగ్రహీత(ల)ను కోరడమైనది. దీని ద్వారా HFS యొక్క ముందస్తు వ్రాత పూర్వక సమ్మతి లేకుండా ఏదేని సెక్యూర్డ్ ఆస్తి(ల) అమ్మకం, లీజ్ లేదా ఇతరత్ర (సాధారణ వ్యాపార కార్యకలాపాలు కాకుండా) బదిలీ చేయుట లేదా సెక్యూర్డ్ ఆస్తి(ల)ను అమ్మకం లేదా వ్యవహారం నుండి రుణగ్రహీత(లు) నిరోధించబడినారు/నిషేధించబడినారు మరియు పైన తెలిపిన వాటిని పాటించకపోతే అది సదరు చట్టంలోని సెక్షన్ 29 క్రింద శిక్షార్హమైన నేరమవుతుంది. డిమాండ్ నోటీసు కాపీ దిగువ సంతకందారు వద్ద లభిస్తుంది మరియు రుణగ్రహీత(లు) వారు కోరుకుంటే దానిని దిగువ సంతకందారు నుండి ఏ పని రోజునైన సాధారణ కార్యాలయ పని వేళలలో పొందవచ్చును.
ప్రదేశం: రంగారెడ్డి, నల్గొండ, తెలంగాణ
తేది: 20.06.2025
సం/- అధీకృత అధికారి,
హీరనందని ఫైనాన్షియల్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్


# భావి, భారత ప్రధాని రాహుల్ గాంధీ

- ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు
- చేవెళ్ల నియోజకవర్గం ఇంచార్జ్ పామేన భీమ్ భరత్ ఆధ్వర్యంలో,రక్తదానం చేసిన కార్యకర్తలు
- జన్మదిన వేడుకల్లో పాల్గొన్న శాసన సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్, జిల్లా అధ్యక్షుడు చల్ల నరసింహారెడ్డి



**చేవెళ్ల జూన్ 19(నినాదం న్యూస్):** భావి భారత,తరాలకు కాబోయే ప్రధాని రాహుల్ గాంధీ అని శాసనసభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చల్ల నరసింహారెడ్డి, జిల్లా అబ్జర్వర్, ధారాసింగ్ చేవెళ్ల నియోజకవర్గం ఇన్చార్జ్ పామేన భీమ్ భరత్ పేర్కొన్నారు. గురువారం చేవెళ్ల నియోజకవర్గం మొయినాబాద్ మున్సిపల్ పరిధిలో చేవెళ్ల నియోజకవర్గం ఇంచార్జ్ పామేన భీమ్ భరత్ ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ రాష్ట్ర శాసన సభ సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు (టి యు ఎఫ్ ఐ డి సి)చైర్మన్ చల్ల నరసింహ రెడ్డి జిల్లా అబ్జర్వర్స్ దారా సింగ్ పాల్గొన్నారు. జాతీయ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు, లోక్సభ సభ్యుడు రాహుల్ గాంధీ 55 వ జన్మదినాన్ని పురస్కరించుకొని స్థానిక నాయకులు కార్యకర్తలతో కలిసి కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో నిండు నూరేళ్లు, దేశ ప్రజలకు మరిన్ని సేవలందించాలని ఆకాంక్షించారు.

అనంతరం చేవెళ్ల నియోజక వర్గ ఇంచార్జ్ భీమ్ భరత్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా, భారీ స్థాయిలో రక్త దాన శిబిరాన్ని నిర్వహించారు. జెబిఐటి కళాశాల ప్రాంగణంలో రక్తదానం చేసిన కార్యకర్తలకు వాలంటీర్ లకు రక్తదానం చేసిన వ్యక్తి సమాచార సేకరణ పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువ నాయకుడు బావి భారత తరాలకు కాబోయే ప్రధాని రాహుల్ గాంధీని అన్నారు. ఈ కార్యక్రమంలో అధికార ప్రతినిధి గౌరి సతీష్, మండల అధ్యక్షులు మార్కెట్ కమిటీ చైర్మన్ సురేందర్ రెడ్డి, డైరెక్టర్స్, యూత్ కాంగ్రెస్ నాయకులు, వర్కింగ్ ప్రెసిడెంట్స్, ఎన్ఎస్‌యుఐ నాయకులు మహిళా కాంగ్రెస్ నాయకులు, సేవదళ్ నాయకులు స్థానిక కార్య కర్తలు నాయకులు, కాంగ్రెస్ అభిమానులు కాంగ్రెస్ పార్టీ మాజీ జెడ్పిటిసిలు మాజీ ఎంపీపీలు మాజీ ఎంపిటీసీలు మాజీ సర్పంచులు కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు యూత్ కాంగ్రెస్ ఎన్ఎస్‌సిఐ మైనార్టీ సెల్ మహిళా కాంగ్రెస్ అధ్యక్షులు కిసాన్ సెల్ అధ్యక్షులు బీసీ సెల్ అధ్యక్షులు ఎస్సీ సెల్ అధ్యక్షులు గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ప్రజా ప్రతినిధులు కార్యకర్తలు అభిమానులు భారీ సంఖ్యలో ప్రజలు, సకాలంలో పాల్గొని విజయవంతం చేశారు.

# తాళం వేసి ఉన్న ఇండ్లే వాళ్ళ టార్గెట్

- జల్సాలకు అలవాటు పడి... దొంగలుగా మారిన యువకులు
- నలుగురు యువకులను అదుపులోకి తీసుకున్న పోలీసులు
- వివరాలు వెల్లడించిన జిల్లా ఎస్పీ నర్సింహ



**కోదాడ/ సూర్యాపేట,జూన్ 19 (నినాదం న్యూస్):** జల్సాలకు అలవాటు పడి కోదాడ, చిలుకూరు, హుజూర్ నగర్, చౌటుప్పల్, అనంతగిరి, మునగాల, వేములపల్లి, నిడమానూరు, నేలకొండపల్లిలో తాళం వేసిన ఇళ్లను ఎంచుకుని దొంగతనాలు చేస్తున్న వ్యక్తులను గురువారం పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. జిల్లా ఎస్పీ నరసింహ తెలిపిన వివరాల ప్రకారం.. కోదాడలో నివసిస్తున్న ఇటికాల ఫణిచంద్, చేకూరి నాగేంద్రబాబు, ఇద్దరు మైనర్ బాలురు రాత్రివేళల్లో సంచరిస్తూ తాళం వేసి ఉన్న ఇళ్లను ఎంచుకునేవారు. తాళాలు పగలకొట్టి విలువైన ఆభరణాలు, నగదు అపహరిం చేవారు. ఇంతేకాక ఒంటరి వృద్ధులు, ఒంటరిగా వాహనాలపై వెళుతున్న మహిళలపై దాడి చేసి ఆభరణాలు అపహరించేవారు. అలా అపహరిం చిన బంగారు, వెండి ఆభరణాలను గురువారం కోదాడలో విక్రయించేం దుకు నిందితులు ఫణిచంద్, నాగేంద్రబాబు ప్రయత్నిస్తుం డగా పోలీసు లు వారిని అదుపులోకి తీసుకున్నారు. ఏడు చోట్ల వీరు దొంగతనాలకు పాల్పడ్డారని, వారి నుంచి రూ.11 లక్షల విలువైన 8 తులాల బంగారం, వెండి, బైక్, రూ.60 వేల విలువైన 3 సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నట్లు ఎస్పీ తెలిపారు. వీరు గతంలో కూడా పలు కేసుల్లో జైలు శిక్ష అనుభవించారని, మైనర్లను జువైనల్ కోర్టులో హాజరు పరుస్తామని తెలిపారు. అనుమానితులు ఎదురైతే వెంటనే 100 నంబర్ కు డయల్ చేయాలని ఎస్పీ ప్రజలకు సూచించారు. కేసులను ఛేదించడంలో చాకచక్యం ప్రదర్శించిన కోదాడ డీఎస్పీ శ్రీధర్ రెడ్డి, టౌన్ సీఐ కే. శివశంకర్, ఎస్సై బీ. సుధీర్ కుమార్, స్పెషల్ బ్రాంచ్ ఏఎస్సై బీ హనుమ నాయక్, హెచ్ సీలు బీ శ్రీనివాస్, కరుణాకర్, కృష్ణ, పీసీలు ఎల్లారెడ్డి, కొండలు, సతీష్ నాయుడు ను ఎస్పీ అభినందించి రివార్డులు ప్రకటించారు.

# సీజనల్ వ్యాధులపై ప్రజలను చైతన్య పరచండి

**మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్**



**జమ్మికుంట, జూన్ 19 (నినాదం న్యూస్):** జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని ప్రజలకు సీజనల్ వ్యాధులపై ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించాలని మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్ అర్పిలను ఆదేశించారు. గురువారం అర్పిలతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మహమ్మద్ అయాజ్ మాట్లాడుతూ మెప్మా అర్పిలు ప్రతి సమాఖ్య మీటింగ్ లో, సంఘం మీటింగ్‌లో ఒక ప్రత్యేక అంశంగా డ్రై డే అనే కార్యక్రమాన్ని చేర్చి, ప్రతి ఒక్కరికి నీరు నిల్వ ఉన్న ప్రదేశాలను ఎప్పటికప్పుడు క్లీన్ చేయాలన్నారు. టైర్ల మధ్యలో, కొబ్బరి బొండాలలో, కూలర్ లలో నీరు నిల్వ ఉన్న చోట నీరును తొలగించి శుభ్ర పర్చాలని ఆయన అన్నారు. నీరు నిల్వ ఉన్న ప్రదేశాల్లో దోమలు వృద్ధి చెంది, డెంగ్యూ, మలేరియా వంటి వ్యాధులకు గురయ్యే ప్రమాదం అధికంగా ఉందన్నారు. ఈ విషయంపై అర్పిలు విధిగా ప్రత్యేక సమావేశాలు నిర్వహించి ప్రజలకు వివరించాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఏఈ వికాస్, సి.ఎల్.అర్పిలు మంజుల, జ్యోతి, టి.ఎల్.ఎఫ్.ఆర్పీ సరళ, అర్పిలు పలువురు పాల్గొన్నారు.

## కేజీబీవీ పాఠశాలలో నైట్ వాచ్ ఉమెన్‌కు దరఖాస్తుల ఆహ్వానం

**మండల విద్యాధికారి మంతెన హేమలత**

**జమ్మికుంట, జూన్ 19 (నినాదం న్యూస్):** జమ్మికుంట పట్టణంలోని కేజీబీవీ పాఠశాలలో తాత్కాలిక పద్ధతిలో పనిచేయుటకు గాను నైట్ వాచ్ ఉమెన్ (మహిళ)కు దరఖాస్తులు కోరబడుతున్నాయని మండల విద్యాధికారి మంతెన హేమలత గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. దరఖాస్తుదారులు 10వ తరగతి ఉత్తీర్ణులు అయి ఉండాలని వయోపరిమితి 40 సంవత్సరాలులోపు ఉండి, జమ్మికుంట మండల పరిధిలో వాస్తవ్యులు అయి ఉండాలన్నారు. ఎక్కడైనా సెక్యూరిటీ ట్రైనింగ్ తీసుకొని ఉంటే అదనంగా ప్రాధాన్యత ఇవ్వబడునని తెలిపారు. ఆసక్తి గలవారు, దరఖాస్తు చేసుకునేవారు ఈనెల 21 వరకు తగిన వివరాలతో ఎం ఈ ఓ కార్యాలయం జమ్మికుంట నందు అప్లికేషన్ అందజేయాలని కోరారు.

# రైతు భరోసా నిధులను తక్షణమే విడుదల చేయండి

**మంత్రి తుమ్మలకు విజ్ఞప్తి చేసిన ఎమ్మెల్యే జిఎంఆర్ - ప్రతి రైతుకు రైతు భరోసా అందించే వరకు అండగా ఉంటాం**



**జిన్నారం/పటాన్ చెరు జూన్ 19 (నినాదం న్యూస్):** వ్యవసాయాన్ని నమ్ముకొని జీవనం కొనసాగిస్తున్న రైతులకు ఆర్థిక భరోసా కల్పిస్తూ రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న రైతు భరోసా నిధులు పటాన్చెరు నియోజకవర్గంలోని రైతులకు జమ కాకపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని.. తక్షణమే నిధులు విడుదల చేసేలా చర్యలు తీసుకోవాలని కోరుతూ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుని పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. మూడు రోజుల క్రితం రాష్ట్రవ్యాప్తంగా రైతులందరికీ రైతు భరోసా నిధులు విడుదల చేస్తూ ప్రభుత్వం ఆదేశాలు ప్రకటించిన నేపథ్యంలో.. పటాన్చెరు నియోజకవర్గ పరిధిలోని 27,120 మంది రైతులకు నిధులు జమ కాలేదన్న విషయం తెలియడంతో.. గురువారం ఉదయం మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కి ఫోన్ చేసి.. రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను తెలియజేశారు.. రైతు భరోసా నిధులు జమ కాకపోవడంతో వ్యవసాయ పనులు ప్రారంభించడం కష్టతరంగా మారిందని తెలిపారు. నియోజకవర్గ పరిధిలో ఐదు మండలాలు ఉండగా.. కేవలం గుమ్మడిదల మండల రైతులకు మాత్రమే నిధులు జమ అయ్యాయని తెలిపారు. మిగిలిన రామచంద్రపురం, అమీన్ పూర్, పటాన్ చెరు, జిన్నారం మండలాల పరిధిలోని 27,120 మంది రైతులు 43,302 ఎకరాల్లో వ్యవసాయం సాగు చేస్తున్నారని.. వీరందరికీ తొలి విడత రైతు భరోసా ద్వారా 12 కోట్ల 99 లక్షల రూపాయలు నిధులు విడుదల కావలసి ఉందని తెలిపారు. ఇందుకు సానుకూలంగా స్పందించిన మంత్రి తుమ్మల.. అతి త్వరలో రైతులందరికీ రైతు భరోసా నిధులు అందజేస్తామని హామీ ఇచ్చారని ఎమ్మెల్యే జిఎంఆర్ తెలిపారు.. ఈ అంశంలో రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని..అర్హులైన ప్రతి రైతుకు రైతు భరోసా అందించే వరకు తాను అండగా ఉంటానని పటాన్ చెరు రైతాంగానికి ఎమ్మెల్యే జిఎంఆర్ హామీ ఇచ్చారు.

## బనకచర్లపై బిఆర్ఎస్ రాజకీయ చిచ్చు !

బనకచర్ల ప్రాజెక్టుపై రాజకీయ నాయకులు మళ్లీ వివాదం రేపే పబ్బం గడుపుకునే ప్రయత్నంలో ఉన్నారు. గతంలో ఉమ్మడి ఏపిలో బాబ్లీ గొడవ చేశారు. అది సమసిపోయింది. తాజాగా బనకచర్ల దొరికింది. ఇప్పుడు దీనిని సాగదీస్తూ, సమస్యలను పక్కదారి పట్టించే ప్రయత్నం చేసే యత్నాలు మొదలయ్యాయి. రాయల సీమకు నీరందిస్తామని జగన్‌తో లంచ్ మీటింగ్‌లో ప్రకటించిన కెసిఆర్ పార్టీ బిఆర్ఎస్ ఇప్పుడు బనకచర్లపై విమర్శలు అందుకుంది. బనకచర్ల అసలు వృధాగా పోతున్న గోదావరి నీళ్లను మాత్రమే నిల్వచేసే ప్రాజెక్ట్. దీని నిర్మాణంతో ఎగువన ఉన్న తెలంగాణలో నీటిని తరలించుకునే అవకాశం లేదు. పైగా నీళ్లు లేకుంటే గోదావరి ఎండిపోతుంది. అప్పుడు బనకచర్లకు నీరు వెళ్లడం అసాధ్యం కూడా. మొన్నటి వరకు తెలుగు రాష్ట్రాలు ఒక్కటే. ఉమ్మడి ఏపి అయినా, విడిపోయి రెండు రాష్ట్రాలుగా వేరైనా రైతులు, ప్రజల ప్రయోజనాలు పొందాల్సిందే. నిజానికి గోదావరిలో ఏటా వందల టీఎంసీల నీరు వృధాగా సముద్రంలో కలుస్తున్నాయి. ఇలా మనం ఏటా వర్షాకాలంలో వృధాగా పోతున్న నీటిని చూసి చింతిస్తున్నాం తప్ప అడ్డుకట్ట వేయడానికి ప్రయత్నించడం లేదు. కాళేశ్వరం పేరుతో కట్టిన అనకట్ట వృధాగా పోయింది. కేవలం కమీషన్ల కోసం కట్టి ఇంజనీరింగ్ ప్రతిభ అని చెప్పుకున్న కెసిఆర్, ఇప్పుడేమో, దానిపై విచారణ సాగనివ్వకుండా మాటమారుస్తున్నారు. కాళేశ్వరం సరిగా కట్టివుంటే, సరైన ప్రాంతంలో డిజైన్ చేసివుంటే గోదావరి నీళ్లను మనం ఉపయోగించుకునే వీలుండేది. కానీ ఇప్పుడది తెల్ల ఏనుగులా మారింది. రాజకీయ నాయకులు తమ పబ్బం గడుపుకోవడానికి ఎలా వ్యవహరిస్తారన్న దానికి కాళేశ్వరం ప్రత్యేక ఉదాహరణ. బిఆర్ఎస్ సహా అనేక చోట్ల దీనిని మానవనిర్మిత విధ్వంసంగా ప్రచారం చేసుకున్న కెసిఆర్, ఆయన బృందం ఇప్పుడు కేబినెట్ ఆమోదంతోనే నిర్మించామని మాటమార్చారు. నిజానికి గోదావరి జలాలను ఎంతగా వినియోగించుకుంటే అంతమంచిది. చుక్కనీరు కూడా సముద్రంలో కలిసి పోకుండా తెలంగాణ, ఏపిలు ఉమ్మడిగా ప్రజలకు సిద్ధం చేయాలి. అంతేగాని వివాదాలు కాదు. దీనికోసం కేంద్రాన్ని కలవడం, సుప్రీం కోర్టుకు వెళ్లడం సరికాదు. ఈ వ్యవహారంలో చిచ్చురాజేసి చలి కాచుకోవాలన్న బిఆర్ఎస్ ప్రయత్నాలు కూడా ఆమోద యోగ్యం కాదు. నిజానికి బనకచర్ల వివాదం ఇప్పట్లో తేలదు. అయితే బిఆర్ఎస్ పార్టీ ప్రముఖంగా లేవదీసింది. ఆ పార్టీ అధికార మీడియాలో ప్రతిరోజూ వరుసకట్టి ఈ అనుసంధానానికి, ఆంధ్రప్రదేశ్‌కు వ్యతిరేక కథనాలు వస్తున్నాయి. ఎగువ రాష్ట్రమైన తెలంగాణ ఉపయోగించుకోగా మిగిలిన నీరే కిందకు పోతుందనే స్పృహ లేకుండా బిఆర్ఎస్ తీరు ఉంది. కాళేశ్వరం ప్రాజెక్టులో భాగమైన మేడిగడ్డ కుంభకోణం బిఆర్ఎస్ పార్టీ మెడకు చుట్టుకోవడంతో దాన్ని పక్కదారి పట్టించేందుకు బనకచర్ల వ్యవహారాన్ని బిఆర్ఎస్ ప్రచారం చేసుకుంటోంది. కాళేశ్వరం ప్రాజెక్టులోని మేడిగడ్డ బ్యారేజీలో పిల్లర్లు దెబ్బ తిని నీటిని నిల్వ చేయక పోవడానికి, అవినీతిపై కమిషన్ విచారణ చేయడంతో పూసపోతకంగా బిఆర్ఎస్ బరితెగింపు రాజకీయం చేస్తోంది. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంపై న్యాయ విచారణ జరుపుతున్న ఘోష్ కమిషన్ ముందు కెసిఆర్ విచారణకు హాజరై ప్రశ్నలకు సమాధానమిచ్చారు. అయితే కాళేశ్వరం ఎపిసోడ్ నుంచి ప్రజల దృష్టి మరల్చేందుకు బిఆర్ఎస్ పార్టీ బనకచర్ల అనుసంధాన ప్రాజెక్టును దుమ్మెత్తి పోస్తోందనడంలో ఎలాంటి సందేహం లేదు. ఇలాంటి వాదనలు తీసుకుని వచ్చే వారి రాజకీయ దురుద్దేశ్యాలను ఎండగట్టాల్సిందే. ఈ నీటిని పూర్తిగా ఎలా నిలువరించాలనే ఆలోచన చేయాలి. తెలంగాణ వాడుకోగా మిగిలిన నీళ్లు కిందకు వస్తేనే ఆంధ్రప్రదేశ్ ఉపయోగించుకునే వీలుంటుంది. అప్పుడే బనకచర్లకు నీరు వెళుతుంది. అంతే తప్ప సముద్రంలోకి వెళ్లడం ఈ ఆలోచన మంచిది. మహారాష్ట్ర కట్టిన బాబ్లీ ప్రాజెక్టు గేట్లు ఎత్తితేనే శ్రీరామ్‌సాగర్‌కు నీళ్లు వస్తున్నాయి. గోదావరి నదిలో దిగువ రాష్ట్రమైన ఆంధ్రప్రదేశ్ తన వాటాకు మించి ప్రాజెక్టులు కట్టుకొంటే పై నుంచి అవసరమైన మేరకు నీళ్లు రాకుంటే అవి వృధాగా ఉండాల్సిందే. బనకచర్ల ద్వారా వృధానీటి తరలింపు సఫలమైతే నదుల అనుసంధానానికి అడుగు వేసిన వారం అవుతాం. కేంద్రం కూడా ఇలాంటి సమస్యలపై సత్వరంగా స్పందించి, ఇరు రాష్ట్రాల ప్రతినిధులతో చర్చించాలి. అంతేతప్ప తాత్సారం చేయరాదు. చోద్యం చూడరాదు. రెండు తెలుగు రాష్ట్రాల మధ్య నీటివాటాల వివాదం అపరిష్కృతంగా ఉంది. కృష్ణా విషయంలో కూడా తరచూ కీచులాటలు తప్పడం లేదు. ఒకవేళ బనకచర్ల సాకారం అయితే కృష్ణాపై ఒత్తిడి తగ్గుతుంది. గోదావరి ట్రిబ్యునల్ కేటాయించిన 1486.85 టీఎంసీల్లో 957.85 టీఎంసీల నీళ్లు తమవని తెలంగాణ చెబుతున్నది. ఇదే నిజమైతే.. ఈ నీటిని నిలవచేయడానికి అవసరమైన ప్రాజెక్టులు నిర్మించాలి. ట్రిబ్యునల్ నియామకమైతే దాని ముందు తన వాటాను గురించి వాదించవచ్చు. ప్రస్తుతం తను చెబుతున్న వాటా మేరకు కొన్ని ప్రాజెక్టుల డీపీఆర్‌లు ఆమోదం కోసం కృషి చేస్తున్నది. తెలంగాణ కూడా గోదావరి జలాలను ఒడిసిపట్టే ప్రయత్నం చేయడంలో తప్పు లేదు. అయితే దిగువ రాష్ట్రమైన ఆంధ్రప్రదేశ్ ఎన్ని ప్రాజెక్టులు కట్టుకున్నా, ఇక్కడి నుంచి నీరు కిందికి పోతేనే వారి ప్రయత్నం ఫలిస్తుంది. ఎగువ రాష్ట్రాలు నిర్మించే ప్రాజెక్టులపై సాధారణంగా దిగువ రాష్ట్రాలు అభ్యంతరాలు చెబుతాయి. ఎందుకంటే దిగువన ఉన్న తమకు నీరు వస్తుందో రాదో అన్న భయం ఉంటుంది. ఆల్మట్టి, నారాయణపూర్ , బాబ్లీ ప్రాజెక్టులు ఇలా కట్టినవే. దీంతో కృష్ణా గోదవరుల్లో సకాలంలో నీరు రావడం లేదు. ఎగువన భారీ వర్షాలు పడి, ప్రాజెక్టుల్లోకి నీరు వస్తేనే కృష్ణమ్మ గలగలలు వినిపిస్తాయి. ఇదే క్రమంలో తెలంగాణ ప్రాజెక్టులు కడితే ఎపికి నష్టం తప్ప, ఎపి ప్రాజెక్టులు కడితే తెలంగాణకు నష్టం ఉండబోదు. పోలవరం వల్ల వరద ముంపు ఉందంటున్న తెలంగాణ నేతలు, దానినీరు మరింతగా రాకుండా కిందకు వెళితే మంచిదే అన్న విషయం ఆలోచించడం లేదు. దిగువన ఉండే ఆంధ్రప్రదేశ్ ప్రాజెక్టులు కట్టుకొంటే ఎగువన వుండే తెలంగాణకు ఏ విధంగా నష్టం కలుగుతుందో బిఆర్ఎస్ నేత హరీష్ రావు చెప్పాలి. రాయలసీమకు నీళ్లు పారిద్దామన్న కెసిఆర్ ఈ పంచాయితీపై ఎందుకు నోరు మెదపడం లేదో చెప్పాలి. తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో ఉన్న ప్రాజెక్టులకు వాడుకోగా ఏటా అపారమైన వరదనీరు వెల్లువెత్తుతుంది. ఈ వరదనీటిని వాడుకొనేందుకే గోదావరిపై బనకచర్ల అనుసంధానం రూపకల్పన చేస్తున్నారు. ఈ వివాదం జటిలం కావడానికి బిఆర్ఎస్ కారణం తప్ప మరొకరు కాదు. దీంతో పాటు జగన్మోహన్‌రెడ్డి కూడా బాధ్యులే. 2020లో జరిగిన అపెక్స్ కౌన్సిల్ సమావేశంలో కృష్ణ జలాలు పంపకానికి తోడు, గోదావరి జలాల వాటాలు తేల్చేందుకు ట్రిబ్యునల్ వేయాలని తీర్మానం చేశారు. అయితే కృష్ణ జలాల ట్రిబ్యునల్ కోసమే కేసీఆర్ పట్టుబట్టారు. దానితో బీజేపీ 2023 ఎన్నికల్లో రాజకీయ లబ్ధి కోసం కృష్ణా ట్రిబ్యునల్ వేసింది. కానీ గోదావరి ట్రిబ్యునల్ ఇంతవరకు వేయలేదు. కేసీఆర్ లాగా జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం గోదావరి ట్రిబ్యునల్ కోసం కేంద్రం వెంట పడలేదు. సంవత్సరం గడచిపోయినా చంద్రబాబు నాయుడు ప్రభుత్వం కూడా గోదావరి ట్రిబ్యునల్‌పై అంత పట్టుదలగా లేదు. గోదావరి ట్రిబ్యునల్ నియామకమై ఎవరి వాటాలు ఎంతో తేలిపోయి ఉంటే, ఇప్పుడు గోదావరి బనకచర్ల అనుసంధానంపై తెలంగాణ వ్యతిరేకించే అవకాశం ఉండేది కాదు. పైగా ఏ నదీ పరీవాహక ప్రాంతంలోనైనా చిట్టచివరన వుండే రాష్ట్రానికి మిగులుతో పాటు వరద జలాలపై హక్కులు లభిస్తాయి. ఇది గుర్తిస్తే మంచిది

ఎడిటోరియల్

## అమెరికా వెళ్లే విద్యార్థులకు వీసోదయం

**వీసా ఇంటర్వ్యూలను పునరుద్ధరిస్తున్నట్లు ప్రకటన**

**సోషల్ మీడియా ఖాతాలను పరిశీలిస్తామని వెల్లడి**

**వాషింగ్టన్:** అమెరికాలో చదువుల కోసం ఎదురుచూస్తున్న విదేశీ విద్యార్థులకు అగ్రరాజ్యం గుడ్‌న్యూస్ చెప్పింది. ఇటీవల తాత్కాలికంగా నిలిపి వేసిన విద్యార్థి వీసా ఇంటర్వ్యూల షెడ్యూలింగ్‌ను మళ్లీ ప్రారంభించింది. అయితే, వీసా కోసం దరఖాస్తు చేసుకునే విద్యార్థుల సోషల్ మీడియా ఖాతాలను తప్పనిసరిగా తనిఖీ చేస్తామని వెల్లడించింది. ఈమేరకు అమెరికా విదేశాంగ శాఖ తాజాగా మార్గదర్శకాలు విడుదల చేసింది. ఈ ఏడాది మే చివరి వారం నుంచి ప్రపంచవ్యాప్తంగా ఉన్న అమెరికా రాయబార కార్యాలయాల్లో కొత్తగా దరఖాస్తు చేసుకునే విద్యార్థుల వీసా ఇంటర్వ్యూల షెడ్యూలింగును తాత్కాలికంగా నిలిపివేసిన సంగతి తెలిసిందే. వీసా జారీకి అవసరమైన సామాజిక మాధ్యమ ఖాతాల పరిశీలనకు సన్నాహాలు చేస్తున్నామని, అందుకే వీసాల జారీని నిలిపివేశామని అప్పట్లో విదేశాంగ శాఖ వెల్లడించింది. ఈ క్రమంలోనే తాజాగా సోషల్ మీడియా వెట్టింగ్‌ను తప్పనిసరి చేస్తూ వీసా అపాయింట్‌మెంట్ల ప్రక్రియను పునరుద్ధరించింది. ఈ సోషల్ మీడియా వెట్టింగ్‌తో తమ దేశంలోకి వచ్చేందుకు ప్రయత్నించే ప్రతి వ్యక్తిని పూర్తిగా పరిశీలించేందుకు వీలు లభిస్తుంది. వీసా దరఖాస్తుదారులకు అనుమతి ఇవ్వొచ్చా.. లేదా అనే దాన్ని అంచనా వేయడం కోసం వారి ఆన్‌లైన్ యాక్టివిటీని



అధికారులు తనిఖీ చేయను న్నారు. దీన్నే 'సోషల్ మీడియా వెట్టింగ్' అంటారు. సంబంధిత విద్యార్థుల సోషల్ మీడియా ప్రొ÷ళ్లెను పరిశీలించిన తర్వాతే వీసా మంజూరు చేస్తారు. ఉదాహరణకు.. ఎవరైనా విద్యార్థి తమ సామాజిక మాధ్యమ ఖాతాలో పాలస్తీనా జెండాను పోస్ట్ చేసినట్లయితే ఆ వ్యక్తిని క్షుణ్ణంగా పరిశీలించనున్నారు. వారి వల్ల దేశ భద్రతకు ఏ ప్రమాదం లేదని నిర్ధరించుకున్న తర్వాతే వారిని అమెరికా విద్యాసంస్థల్లో చదువుకునేందుకు అనుమతినిస్తారు. అప్పుడే వారికి విద్యార్థి వీసా లభిస్తుంది. వీసా కోసం దరఖాస్తు చేసుకునే విద్యార్థుల సామాజిక మాధ్యమ ఖాతాలను యూఎస్ కాన్సులర్ అధికారులు క్షుణ్ణంగా తనిఖీ చేస్తారు. ఇందుకోసం దరఖాస్తు దారులు తమతమ సోషల్ మీడియా ప్రొఫైళ్ల ప్రైవేటు సెట్టింగ్స్‌ను మార్చుకుని 'పబ్లిక్' ఆప్షన్ పెట్టుకోవాలి' అని విదేశాంగ శాఖ సీనియర్ అధికారి ఒకరు వెల్లడించారు.

# ఇరాన్ అధినేత ఖొమేనీ హత్య సాధ్యమేనా?


## ఇజ్రాయిల్ దూకుడను ట్రంప్ అడ్డుకున్నాడా

### ఖొమేనీ తరవాత ఇరాన్ భవిత్యవం ఏమిటి?

**టెహ్రాన్: ఇరాన్ సుప్రీం లీడర్ అయతుల్లా అలీ ఖమేనీని హత్య చేయాలన్న ఇజ్రాయెల్ ప్రణాళికను అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అడ్డుకున్నట్లుగా ఇటీవల పలు నివేదికలు పేర్కొన్నాయి. ఈ క్రమంలో ఆందోళనలు వ్యక్తమయ్యాయి. ముఖ్యంగా ఇజ్రాయెల్ దాడిలో ఇరాన్ ఇస్లామిక్ రివల్యూషనరీ గార్డ్ కార్ప్స్ కమాండర్ చనిపోయిన విషయం తెలిసిందే. ఇజ్రాయెల్ సైతం ఈ వార్తలను తోసిపుచ్చలేదు. సుప్రీం కమాండర్‌కు అనుకోని విధంగా ఏదైనా జరిగితే కొత్తగా బాధ్యతలు ఎవరు స్వీకరిస్తారనే చర్చ జరుగుతున్నది. ఇరాన్ రాజకీయాలు సంక్లిష్టంగా ఉన్నప్పటికీ నిపుణులు మాత్రం ఖమేనీ కుమారుడు అతని తర్వాత సుప్రీం లీడర్‌గా వచ్చేందుకు అవకాశం లేదని స్పష్టం చేస్తున్నారు. ఇటీవల 30 మంది ఇరానియన్ నిపుణులతో నిర్వహించిన బీబీసీ పర్షియన్ పోల్‌లో.. అయతుల్లా అలీ ఖమేనీ రెండో తనయుడు మోజ్‌తబా తన తండ్రి బాధ్యతలను చేపడుతాడని విశ్వసిస్తున్నట్లుగా తెలింది. కానీ, ఇరాన్ సొంత వ్యవస్థ అడ్డంకిగా మారే అవకాశం ఉంది.**




వంశపారంపర్య వారసత్వం ద్వారా అధికారాన్ని బదిలీ చేయాలన్న ఆలోచన 'ఇస్లాం వ్యతిరేకంగా' పేర్కొన్నారు. షాను తొలగించిన అయతుల్లా రుహోల్లా ఖమేనీ.. కుటుంబ పాలనకు వ్యతిరేకంగా తీవ్రస్థాయిలో స్పందించారు. ఇది రాచరికం కంటే మెరుగైంది ఏమీ కాదన్నారు. ఈ విషయంలో ఆయన ఆలోచనలు ప్రసంగాలు, ఇతర రచనలను సేకరించిన 21-సంపుటాల సముదాయం సహిఫెయే ఇమామ్ ఖమేనీలో నమోదయ్యాయి. 1989లో ఖమేనీ తర్వాత సుప్రీం నాయకుడిగా మారిన ఖమేనీ.. వంశపారంపర్య పాలన ఇస్లామిక్ వ్యవస్థకు తగదని అన్నారు. ఇరాన్‌లో అయతుల్లా రుహోల్లా ఖమేని చిత్రం ప్రతిచోటా కనిపిస్తుంది. ఇరాన్ కరెన్సీ నోట్లు.. తరగతి గదులు.. ప్రభుత్వ భవనాల్లో ఆయన చిత్రం కనిపిస్తుంది. ఆయన 1979 ఇస్లామిక్ విప్లవానికి నాయకత్వం వహించారు. పాశ్చాత్య దేశాల మద్దతు ఉన్న షాను పదవి నుంచి తొలగించారు. అమెరికా సెంట్రల్ ఇంటెలిజెన్స్ ఏజెన్సీ 1983 నివేదికలో.. ఖమేనీ ప్రభావం లేకుండా ఈ విప్లవం సాధ్యమయ్యేది కాదని పేర్కొంది. మతం-రాజకీయాలు విడదీయరానివని ఆయన భావించేవారు. ఇస్లాం అంటే రాజకీయాలని ఆయన ఓ సారి వ్యాఖ్యానించారు. ఆయనపై షియా విశ్వాసాల లోతైన ప్రభావం కనిపిస్తుంది. ఆయన తాత సయ్యద్ అహ్మద్ ముసావికి భారత్‌తో సంబంధాలున్నాయి. ఉత్తరప్రదేశ్‌లోని బారాబంకీ పట్టణం ఆయన స్వస్థలం. 1979 ఇస్లామిక్ విప్లవానికి నాయకత్వం వహించిన ఖమేనీ తన తాత అహ్మద్ ఆధ్యాత్మిక మార్గం నుంచే ప్రేరణ పొందారు. అహ్మద్ భారతదేశం నుంచి ఇరాన్‌కు వెళ్లారు. ఖమేనీ ఆ తర్వాత ఇరాన్ దేశ మొదటి సుప్రీం నాయకుడు అయ్యాడు. ఇరాన్‌ను దైవపరిపాలనా రాజ్యంగా మార్చాడు. అహ్మద్ తన భారతీయ మూలాలను ప్రతిబింబించడానికి 'హిందీ' అనే పేరును తన పేరులో కలిపి పెట్టుకున్నాడు. అహ్మద్ 1830లో బారాబంకిని వదిలి వెళ్లాడు. ఆయన తండ్రి దిన్ అలీ షా 1700లో మధ్య ఇరాన్ నుంచి భారతదేశానికి ప్రయాణించాడు. 1800 ప్రాంతంలో జన్మించిన అహ్మద్.. మొఘల్ సామ్రాజ్యం పతనం తర్వాత భారతదేశంలో బ్రిటిష్ నియంత్రణ పెరుగుతున్న సమయంలో లక్నో నుంచి 30 కిలోమీటర్ల దూరంలో ఉన్న బారాబంకీ సమీపంలోని కింటూరు గ్రామంలో పెరిగాడు. ఇస్లాంకు పునరుజ్జీవనం అవసరమని.. ముస్లింలు సమాజంలో తమ స్థానాన్ని తిరిగి పొందాలని నమ్మిన ముస్లిం ప్రముఖుల్లో ఒకడు. ఆయన షియా మత గురువు. 1800 ప్రారంభంలో భారతదేశం నుంచి ఇరాక్‌కు బయలుదేరాడు. ఆ సమయంలో పర్షియా పేరుతో పిలువబడ్డాడు. 1830లో నజాఫ్‌లోని అలీ సమాధిని సందర్శించాడు. 1834 నాటికి ఇరానియన్ పట్టణమైన ఖోమిన్‌కు వెళ్లి ఒక ఇల్లు కొనుక్కున్నాడు. అక్కడే కుటుంబాన్ని ప్రారంభించాడు. ఆయన ప్రయాణం తన మతంపై నమ్మకంతో దాన్ని వ్యాప్తి చేయాలనే కోరిక ఉండేది. ఖోమిన్‌లో ఆయన మూడు సార్లు వివాహం చేసుకున్నాడు. ఆయనకు ఐదుగురు సంతానం. వారిలో ఒకరు రుహోల్లా ఖోమినీ తండ్రి మోస్తఫా. ఆయన 1902లో జన్మించాడు. అహ్మద్ హిందీ 1869లో తుదిశ్వాస విడిచారు. ఖమేనీ పుట్టడానికి చాలా కాలం ముందే అహ్మద్ హిందీ మరణించినప్పటికీ.. కుటుంబ విలువలు, విశ్వాసం సుప్రీం లీడర్ ఖమేనీ ద్వారా ఇరాన్ భవిష్యత్‌ను తీర్చిదిద్ద డంలో కీలకపాత్ర పోషించాయి.



# బనకచర్ల ప్రాజెక్టుపై తెలుగు రాష్ట్రాల మధ్య వివాదం

## కేంద్ర ప్రభుత్వ చొరవ అనివార్యం

**రాయలసీమ ప్రాంతానికి సాగునీరు అందించాలనే ఉద్దేశంతో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చేపట్టిన బనకచర్ల లిఫ్ట్ ఇరిగేషన్ స్కీం** (Banakacharla Lift Irrigation Scheme) **ప్రస్తుతం రెండు తెలుగు రాష్ట్రాల మధ్య వివాదాస్పద అంశంగా మారింది.**

రాష్ట్రవిభజన తర్వాత గోదావరి-కృష్ణా జలాల వినియోగంపై తెలుగు రాష్ట్రాల మధ్య కొనసాగుతున్న ఉద్వేగపూరిత పోరాటానికి బనకచర్ల ప్రాజెక్టు తాజా ఉదాహరణగా మారింది. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిపాదించిన గోదావరి%-%బనకచర్ల లింక్ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు ప్రస్తుతం తీవ్ర వివాదానికి దారి తీసింది. ఒకవైపు ఇది రాయలసీమ సాగునీటి అవసరాల తీర్చడానికని ఏపీ వాదిస్తుండగా, మరోవైపు అనుమతులు లేకుండానే ప్రాజెక్టును ప్రారంభించడంపై తెలంగాణ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తోంది. తెలంగాణ ఇప్పటికే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంపై పోలవరం, పత్యరేడు, గాలేరు నాగరి, వేలు గోడు వంటి ప్రాజెక్టుల విషయంలో అనుమతుల లేమిపై నిరసన వ్యక్తం చేస్తోంది. ఇక బనకచర్ల లిఫ్ట్ కూడా అదే కోవలోనిదే.

గోదావరి లోని మించి సముద్రంలోకి పోతున్న నీటిని ఎత్తిపోసి నంద్యాల జిల్లా బనకచర్ల వరకు తీసుకువచ్చే ఉద్దేశంతో ఈ లింక్ ప్రాజెక్టును ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిపాదించింది. ఇది పూర్తిగా ఎత్తిపోతల పథకంగా రూపొందించబడింది. గోదావరి నుంచి నీటిని తీసుకొని కృష్ణా నదీ పరివాహక ప్రాంతమైన రాయలసీమకు తరలించాలన్నదే దీని లక్ష్యం.

బనకచర్ల లిఫ్ట్ ప్రాజెక్టు, కృష్ణా నదిపై ఉన్న సంజీవయ్య సాగర్ (వెలిగొండ జలాశయం) వద్ద నుండి నీటిని ఎత్తిపోసి ప్రకాశం, నెల్లూరు జిల్లాలకు సాగునీటిగా వినియోగించాలనే ఉద్దేశంతో రూపొందించ బడింది. ఇది ముఖ్యంగా రాయలసీమ ప్రాంతానికి నీటి అవసరాలను తీర్చడానికే లక్ష్యంగా ఉంది.

ప్రాజెక్టు ద్వారా నెల్లూరు, ప్రకాశం, కడప జిల్లాల్లో కొత్తగా 7.4 లక్షల ఎకరాలకు సాగునీరు అందించడంతో పాటు, ఇప్పటికే సాగులో ఉన్న 22.6 లక్షల ఎకరాలకు స్థిరీకరణ చేయనున్నారు. పథకాన్ని పురోగతిలో పెట్టేందుకు 9,600 కోట్ల రూపాయల టెండర్లు మే 2024లోనే విడుదల చేయడమే కాకుండా, పనులు ప్రారంభించేందుకు సిద్ధమయ్యారు.

అయితే ఈ ప్రాజెక్టుపై నైతిక, న్యాయ, పారిశ్రామిక, పర్యావరణ పరంగా అనుమతుల కొరత స్పష్టంగా కనిపిస్తోంది. కేంద్ర జలవనరుల మంత్రిత్వ శాఖ నుంచి టెక్నికల్ క్లియరెన్స్ (%ఖవఛష్ట్రఅఱషaశ్రీ జశ్రీఱaతీaఅషవ%), కేంద్ర పర్యావరణ శాఖ నుంచి పర్యావరణ అనుమతులు (%జఅఙఱతీశీఅఎవఅ్‌aశ్రీ జశ్రీఱaతీaఅషవ%), కేంద్ర జలకమిషన్ (%జఔజ%), గోదావరి నది నిర్వహణ మండలి (%+=వీదీ%), మరియు రెండు రాష్ట్రాల సమన్వయ సంస్థ అయిన ఏపెక్స్ కౌన్సిల్ నుండి ఎలాంటి అంగీకారం లేకుండానే ఏపీ ప్రాజెక్టును చేపట్టింది. ఇది ఏకపక్ష చర్యగా భావిస్తూ తెలంగాణ రాష్ట్రం తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తోంది.

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రధానంగా నాలుగు విషయాల్లో అభ్యంతరాలు తెలియజేసింది. మొదటిది - ఇది చట్ట ఉల్లంఘన. 2014లో అమలులోకి వచ్చిన ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టం ప్రకారం, రెండు రాష్ట్రాల మధ్య నీటి వినియోగానికి సంబంధించి ఏవైనా ప్రాజెక్టులు ప్రారంభించడానికి కేంద్ర అనుమతులతో పాటు ఏపెక్స్ కౌన్సిల్ అంగీకారం తప్పనిసరి. రెండవది %-% ఈ లింక్ ప్రాజెక్టు వల్ల గోదావరి లోని ప్రవాహం తగ్గి తెలంగాణలోని ములుగు, భూపాలపల్లి, మానుగూరు ప్రాంతాలలో బ్యాక్వాటర్ ప్రభావంతో వరద ముప్పు పెరిగే అవకాశం ఉంది. మూడవది %-% కృష్ణా జలాలపై ఇప్పటికే అన్యాయం జరుగుతుంటే, మరింత నీటిని డైవర్ట్ చేయడం అన్యాయమని తెలంగాణ అభిప్రాయం. నాలుగవది %-% కేంద్రం నిష్పక్షపాతంగా వ్యవహరించక పోవడం వల్లే ఏపీకి కొంత ధైర్యం వచ్చినట్టు తెలంగాణ నేతలు ఆరోపిస్తున్నారు.

తెలంగాణ నీటిపారుదల మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, మాజీ మంత్రి హరీష్ రావు, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ అంశంపై స్పష్టమైన వైఖరి ప్రకటించారు. ఇది తెలంగాణ రైతుల హక్కులపై దాడిగా పేర్కొంటూ కేంద్రాన్ని పలుమార్లు అప్రమత్తం చేశారు. ఇప్పటికే కేంద్ర జలవనరుల మంత్రికి, గోదావరి నది నిర్వహణ మండలికి, జల శక్తి మంత్రిత్వ శాఖకు లేఖలు పంపారు. గురువారం సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి డిల్లీ వెళ్లి, సంబంధిత మంత్రికి తమ అభ్యంతరాలు స్పష్టం చేశారు. అవసరమైతే సుప్రీంకోర్టును కూడా ఆశ్రయిస్తామన్నది తెలంగాణ వాదన.

ఇక్కడ గణాంకాలు ఆసక్తికరంగా ఉన్నాయి. గోదావరిలో ప్రతి ఏడాది సుమారు 3,000 టీఎంసీల నీరు సముద్రంలో కలుస్తుంది. ఏపీ ప్రతిపాదించిన ప్రాజెక్టు ద్వారా దాదాపు 200 టీఎంసీలు మాత్రమే ఎత్తిపోసి రాయలసీమకు తరలించాలన్నదే ప్రధాన ఉద్దేశం. దీనిని 'పొయ్యే నీటిని వినియోగించు కుంటున్నాం' అనే పేరుతో సమర్ధించు కుంటున్నారు. కానీ ఇందులోను ఓ



వ్యాజ్యం ఉంది. 1980లో ఏర్పడిన గోదావరి జలాల తత్వ విచారణ కమిటీ (%+ఔఱ%) తీర్పుల ప్రకారం, ఏ ఒక్క రాష్ట్రం కూడ ఇతర రాష్ట్ర అంగీకారం లేకుండా గోదావరి నీటిని వేరే బేసిన్‌కు తరలించ లేదు.

ఇది న్యాయపరంగా మాత్రమే కాదు, సాంకేతికంగా, పర్యావరణ పరంగా కూడా తీవ్ర పరిణామాలను కలిగించే అంశం. ఎత్తిపోతల ద్వారా 250 మీటర్ల ఎత్తు వరకు నీటిని తరలించాలి. ఇందుకోసం విద్యుత్ వినియోగం, పారిశ్రామిక నిర్మాణం, బ్యాక్వాటర్ ప్రభావం వంటి అంశాలు వివరంగా పరిశీలించాల్సి ఉంటుంది. కానీ ఇప్పటి వరకు %ణఝఱఅశ్రీవస ౹ాతీశీయవష్ =వజూశీతీ (ణూ=), జుఅజఱతీశీఅఎవఅ్‌aశ్రీ ×ఎజూaష్ ూంంవంంఎవఅ్ (జు×ూ%) వంటి కీలక నివేదికలు అందుబాటులో లేవు.

ఇక కేంద్రం పాత్ర విషయానికి వస్తే, అది ఇప్పటికీ స్పష్టత ఇవ్వకుండా రెండు రాష్ట్రాలకు మధ్య వివాదాన్ని పెంపొందించేలా వ్యవహరిస్తోంది. రెండు రాష్ట్రాలు ఒకే నదిని పంచుకుంటున్నప్పుడు కేంద్రం నిష్పక్షపాత ధోరణితో మెలగాల్సిన, వ్యవహరించాల్సిన అవసరం ఉంది. కానీ ప్రస్తుతం కనిపిస్తున్న పరిణామాలు రాజకీయ పక్షపాతం, ప్రాంతీయ ఒత్తిళ్లకు లోనవుతున్నట్టు అనిపిస్తోంది.

సంపూర్ణంగా చూస్తే బనకచర్ల ప్రాజెక్టు అవసరం కలిగిన ప్రాంతానికి నీరు అందించాలన్న మంచి ఉద్దేశంతో ప్రారంభమైనా, పారదర్శకత, చట్టపరమైన ప్రక్రియలు, పర్యావరణ ప్రమాణాలు పాటించక పోవడం వల్ల ఈ ప్రాజెక్టు వ్యతిరేకతకు గురవుతోంది. ఒక రాష్ట్రం నీటి ప్రాజెక్టును కొత్తగా గా ప్రారంభించడమంటే అది పరస్పర అపనమ్మకానికి, నదీ జలాల పంచాయితీకి, అవకాశం లేకుండా ఉండాలి.

రెండు రాష్ట్రాల ప్రభుత్వాలు తమ తమ ఆవశ్యకతలు సమర్పించుకుని, కేంద్ర ప్రభుత్వం పారదర్శక విచారణతో తేల్చాల్సిన అవసరం ఉంది.

ఇది కేవలం నీటి ప్రాజెక్టు అనేగాక, నీటి రాజకీయం, న్యాయం, సహకార పద్ధతుల పరీక్షగా భావించాలి. మిగతా రాష్ట్రాలకు ఇది ఒక ఉదాహరణ కావాలి %-% అవసరాల నేపథ్యంలో కూడా చట్టబద్ధతకు, సమగ్ర అనుమతులకు, సమన్వయానికి విలువ ఇవ్వాల్సిన అవసరం ఎంతగానో ఉంది. బనకచర్ల లిఫ్ట్ ప్రాజెక్టు దక్షిణ ఆంధ్రప్రదేశ్‌కు సాగునీటి శాపమా, లేక తెలంగాణకు నదీ హక్కుల అపహరణా అనే ప్రశ్న ఇప్పటికీ తేలలేదని చెప్పాలి. కేంద్ర ప్రభుత్వం స్పష్టమైన నిబంధనలు అమలు చేయకుండా రెండు రాష్ట్రాలకు మధ్య సంఘర్షణ కొనసాగే అవకాశం ఉంది

జలాలపై సమన్వయ, పారదర్శకత, న్యాయబద్ధమైన వాటా నిర్ణయాలు కేంద్రం ద్వారా తీసుకోవడం అత్యవసరం. రాష్ట్రాలు పరస్పరం నమ్మకం కలిగి పరిష్కార మార్గాలను అన్వేషించాల్సిన అవసరం అనివార్యంగా ఉంది.

**రామ కిష్టయ్య సంగన భట్ల,**
**సీనియర్ ఇండిపెండెంట్ జర్నలిస్ట్,**
**కాలమిస్ట్...**
**9440595494**

iran israel war

# ఇరాన్ అణు స్థావరాలు దెబ్బతిన్నాయా?

## ఇజ్రాయిల్ దాడులతో అణు ప్రమాదం ఉందా

**టెహ్రాన్:** ఇరాన్ అణ్వాయుధ ప్రణాళికలను నిర్వీర్యం చేయడమే లక్ష్యంగా ఇజ్రాయెల్ భీకర దాడులు కొనసాగిస్తోంది. ఇప్పటికే దాడుల్లో ఇరాను ముఖ్యులు హతమయ్యారు. ఖొమేనిని కూడా అంతమొందిస్తామని అంటున్నారు. ఇకపోతే పలు యురేనియం శుద్ధి కేంద్రాలను ఐడీఎఫ్ ధ్వంసం చేసింది. అయితే.. అణు బాంబుల తయారీ కోసం టెహ్రాన్‌కు ఉన్న అన్ని వనరులను సమూలంగా నాశనం చేసేందుకు ఇజ్రాయెల్ సిద్ధమైనట్లు తెలుస్తోంది.



ఈ క్రమంలోనే తాజాగా అరాక్ హెవీ వాటర్ రియాక్టర్ ప్రాంతాన్ని ఖాళీ చేయాలంటూ ఐడీఎఫ్ పోస్ట్ పెట్టడం గమనార్హం. ఆ తర్వాత కాసేపటికే అక్కడ ఇజ్రాయెల్ దాడులు చేసింది. ఈ ప్లాంట్ ఉపగ్రహ చిత్రాన్ని సోషల్ మీడియాలో పోస్ట్ చేస్తూ అక్కడి ప్రజలకు ఐడీఎఫ్ వార్నింగ్ ఇచ్చింది. ఆ రియాక్టర్ సమీపంలోని ప్రజలు తక్షణమే ఆ ప్రాంతాన్ని ఖాళీ చేయాలని హెచ్చరించింది. ఈ పోస్ట్ చేసిన కొన్ని గంటలకే అరాక్ హెవీ వాటర్ రియాక్టర్‌పై ఇజ్రాయెల్ వైమానిక దాడులు చేసింది. అయితే, ప్రస్తుతానికి అక్కడ రేడియేషన్ ప్రమాదం ఏదీ లేదని తెలుస్తోంది. అరాక్ హెవీ వాటర్ రియాక్టర్.. టెహ్రాన్‌కు నైరుతి దిశగా 250 కిలోమీటర్ల దూరంలో ఉంది. ఈ హెవీ వాటర్‌ను న్యూక్లియర్




రియాక్టర్లు చల్లబర్చేందుకు ఉపయోగిస్తారు. అయితే ఈ ప్రక్రియలో ప్లూటోనియం ఉప ఉత్పత్తిగా లభిస్తుంది. దీన్ని అణ్వాయుధాల తయారీలోనూ వినియోగిస్తారు. అంటే.. శుద్ధి చేసిన యురేనియం లేకుండానే అణుబాంబును అభివృద్ధి చేసేందుకు ఇరాన్‌కు ఉన్న ప్రత్యామ్నాయ మార్గం ఇది.
2015లో ప్రపంచదేశాలతో కలిసి ఇరాన్ అణుఒప్పందంపై సంతకం చేసింది. ఆ ఒప్పందానికి అనుగుణం గానే 2019లో హెవీ వాటర్ రియాక్టర్ సెకండరీ సర్క్యూట్‌ను టెహ్రాన్ ప్రారంభించింది. అప్పట్లో ఈ అరాక్ రియాక్టర్‌ను రీడిజైన్ చేసేందుకు ఇరాన్‌కు బ్రిటన్ సాయం చేసింది. ప్లూటోనియం ఉత్పత్తిని పరిమితం చేసేలా దీన్ని పునర్‌నిర్మించేందుకు సన్నాహాలు జరిగాయి. అయితే, ఇరాన్ మాత్రం దీనికి విరుద్ధంగా ప్లూటోనియం ఉత్పత్తిని పెంచుతున్నట్లు తెలిసింది. సాధారణంగా ఈ కార్యక్రమాలపై ఇంటర్నేషనల్ అటామిక్ ఎనర్జీ ఏజెన్సీ (ఎంఇం) ఇన్‌స్పెక్టర్ల నిఘా ఉంటుంది. కానీ, ఇరాన్ వీరిపై ఆంక్షలు విధించడంతో.. హెవీ వాటర్ రియాక్టర్ కేంద్రం సామర్థ్యాలపై అంచనాల్లేకుండా పోయాయని ఐఏఈఏ వెల్లడించింది.

# రెడ్‌బుక్ తప్ప పేదలను ఆదుకునే చర్యలేవీ

**ఆడపిల్లల రక్షణకు తీసుకుంటున్న చర్యలు శూన్యం - చంద్రబాబు తీరుపై మండిపడ్డ జగన్**



**అమరావతి, (నినాదం న్యూస్) :** ఎంత సేపు 'రెడ్ బుక్.. రెడ్ బుక్' తప్ప పేదలకు న్యాయం చేయాలనే ఆలోచన కూటమి ప్రభుత్వానికి కనిపించడం లేదని జగన్ పేర్కొన్నారు. వైసీపీ కేంద్ర కార్యాలయంలో జగన్ విలేఖరులతో మాట్లాడారు. రామగిరి మండలం ఏడుకుర్రాకులలో తొమ్మిదో తరగతి చదువుతున్న బాలికను 14 మంది టీడీపీ వాళ్లు సామూహిక అత్యాచారాన్ని చేశారు. కనీసం ఫిర్యాదు కూడా ఇవ్వనీయకుండా భయపెట్టింది నిజం కాదా?. తండ్రి లేని ఆ కుటుంబాన్నీ భయపడితే వాళ్లు ఊరు విడిచి వెళ్లింది నిజం కాదా?. ఆ బాలికకు న్యాయం చేసే దమ్ము చంద్రబాబుకు లేదా?. న్యాయం చేయాలనే సిన్సియారిటి ఆయనకు లేదు. అనంతపురం జిల్లాలో ఇంటర్ చదువుతున్న గిరిజన బాలిక కనిపించటం లేదని తల్లిదండ్రులు ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదు. ఆరు రోజుల తర్వాత ఆ పాప శవమై దొరికింది. కుప్పం నియోజకవర్గంలో అప్పు చెల్లించలేదని మహిళను చెట్టుకు కట్టేశారు. ఈ మనిషా ఆడవారి గౌరవం గురించి మాట్లాడేది. ఎంత సేపు రెడ్ బుక్.. రెడ్ బుక్ తప్ప పేదలకు న్యాయం చేయాలనే ఆలోచన ఏది?' అని వైఎస్ జగన్ మండిపడ్డారు. 'ఎన్నికల ముందు చంద్రబాబు నాయుడు సూపర్ సిక్స్ అన్నాడు.. సూపర్ సెవెన్ అన్నాడు. ప్రతీ కుటుంబంలో మహిళలు తన సొంత కాళ్ల మీద నిలబడాలి. మహిళలు స్వయంగా వాళ్ళ కాళ్ల మీద వాళ్లు నిలబడాలి అని ఆరాట పడ్డాం. మహిళలకు ఎంతో చేసింది ఒక్క వైసీపీ ప్రభుత్వం మాత్రమే. చట్టం చేసి మరీ 50 శాతం పదవులు మహిళలకు ఇచ్చిన ఘనత జగన్‌దని అన్నారు. ఎవరికి మహిళల మీద గౌరవం ఉంది అని అడుగుతున్నా. మంచి చేసినా మాకా.. ఆ ముసుగులో ఇలాంటి పనులు చేసిన ఆయనకా. మహిళలకు అయినా.. పిల్లను ఇచ్చిన మామకు అయినా వెన్నుపోటు పొడవటంతో ఆయనకు ఆయనే సాటి. ఎన్నికల ముందు జగన్ సంక్షేమ కార్యక్రమాలు ఆగిపోవు.. ఇంకా మెరుగైన కార్యక్రమాలు చేపట్టి ముందుకు తీసుకెళ్తా అని చెప్పిన చంద్రబాబు.. చూ మంతర్ అంటూ సూపర్ సిక్స్ మొత్తం చేసేసా అని చెబుతున్నారు. ఎవరైనా సూపర్ సిక్స్ అని అడిగితే నీ నాలుక మందం అని బెదిరిస్తున్నారు. నిరుద్యోగ యువతకు ఏడాదికి 36 వేలు ఇస్తామని చెప్పారు.. ఎంత ఇచ్చారు. ఒక్కరికి ఇచ్చిన పాపాన పోలేదు. 18 ఏళ్లు నిండిన మహిళకు ఆడబిడ్డ నిధి ఇస్తామన్నారు.. 2.10 కోట్ల మంది మహిళలు ఓటర్లుగా ఉన్నారు. 60 ఏళ్లు నిండిన వాళ్లను తీసేస్తే 1.80 కోట్ల మంది ఉన్నారు. ఇప్పుడు మళ్ళీ పీ4 అని కొత్త డ్రామా ఆడుతున్నారు. 1.59 కోట్ల మందికి దీపం గ్యాస్ కనెక్షన్స్ ఇవ్వాలి అంటే 4109 కోట్లు ఖర్చు అవుతుంది. దీనికి టికీ ఏడాది బ్జడెట్ కేటాయింపు 860 కోట్లు. మరి చెప్పిన మాటలు మొత్తం మోసం కాదా అని అడుగుతున్నా' అని జగన్ ప్రశ్నించారు. 'మహిళలకు ఉచిత బస్సు అన్నిటి కన్నా సులభం. రాష్ట్రంలో మహిళలు మొత్తం ఎదురుచూస్తున్నారు. సంవత్సరం అయ్యింది, పండుగల పేర్లు మారుతున్నాయి. అధ్యయనం కోసం ఎక్కడికో వెళ్ళాల్సిన పనేముంది.. ఆర్టీసీకి డబ్బులు ఇస్తే చాలు. ఎవరికి కావలసిన వాళ్ళు అక్కడకు వెళ్ళి చూసి వస్తారు. 50 ఏళ్లకు పెన్షన్ అన్నారు.. రాష్ట్రంలో 20 లక్షల మంది అర్హులు ఉన్నారు. మొదటి సంవత్సరం ఎవరికీ ఇవ్వలేదు.. రెండవ ఏడాది వచ్చింది. ఇచ్చే పెన్షన్లు కూడా తగ్గించేశారు. ఎన్నికల తర్వాత ఐదు లక్షల పెన్షన్లు తీసేసారు. ఒక్కటి కొత్తది ఇవ్వకపోగా ఐదు లక్షల పెన్షన్లు తీసేసారు. ప్రధాని పీఎం కిసాన్తో సంబంధం లేకుండా రైతులకు అన్నదాత సుఖీభవ పథకం కింద 20 వేలు ఇస్తా అన్నాడు. గత ఏడాది ఒక్కరికి కూడా రూపాయి ఇవ్వలేదు.. ఇది మోసం కాదా? అని ప్రశ్నించారు. . రాష్ట్రంలో 10,716 కోట్లు ఇవ్వాల్సింది ఎగగొట్టారు. తల్లికి వందనం పేరిట తల్లులకు వంచన చేస్తున్నారు. ప్రతీ విద్యార్థికి ఎలాంటి షరతులు లేకుండా ఒక్కొక్కరికీ 15 వేలు ఇస్తా అన్నాడు. ఆంక్షలు లేవు.. కటింగ్ లు లేవని చెప్పారు. వీళ్ళందరికి ఇవ్వాలంటే 13 వేల కోట్లు కావాలి.. ఇస్తానంటున్నది 8 వేల కోట్లు. దాదాపుగా 30 లక్షల మందికి కోత పడుతుంది' అని జగన్ చెప్పారు.

# పోలీస్ ఆంక్షల ధిక్కరణ..బారికేడ్ల తొలగింపు

**సత్తెనపల్లి రూరల్ పోలీసుల కేసు నమోదు - రెచ్చగొట్టేలా ప్లకార్డుల ప్రదర్శించిన వారిపైనా కేసు**



**గుంటూరు,(నినాదం న్యూస్):** వైకాపా నేత, మాజీ మంత్రి అంబటి రాంబాబు పై సత్తెనపల్లి రూరల్ పోలీసులు కేసు నమోదు చేశారు. మాజీ సీఎం జగన్ పర్యటన సందర్భంగా కొర్రపాడు వద్ద అంబటి తన సోదరుడు మురళితో కలిసి పోలీస్ ఆంక్షలను ధిక్కరించారు. బారికేడ్లు తోసేసి పోలీసులతో వాగ్వాదానికి దిగారు. వారించిన పోలీసులను కూడా అంబటి నెట్టివేశారు. విధులకు ఆటంకం కలిగించి దాడి చేశారంటూ వివిధ సెక్షన్ల కింద పోలీసులు ఆయనపై కేసు నమోదు చేశారు. జగన్ బుధవారం సత్తెనపల్లి మండలం రెంటపాళ్లలో వైకాపా కార్యకర్త నాగమల్లేశ్వరరావు విగ్రహావిష్కరణకు హాజరయ్యారు. ఆయన ర్యాలీ గుంటూరు, నల్లపాడు, మేడికొండూరు మీదుగా పల్నాడు జిల్లా వరకు సాగింది. గుంటూరు, పల్నాడు జిల్లాల సరిహద్దు ప్రాంతం కొర్రపాడు శివారులోని ఒక పెట్రోల్ బంకు వద్ద పోలీసులు చెక్‌పోస్టు ఏర్పాటుచేశారు. జగన్ వాహనంతో పాటు మరికొన్ని ముందుకెళ్లగా.. రద్దీని నియంత్రించేందుకు వెనుక ఉన్న వాహనాలను పోలీసులు ఆపారు. మాజీమంత్రి అంబటి రాంబాబు అక్కడికి వచ్చి.. వాహనాలను ఎందుకు ఆపారని, వెంటనే పంపాలని పోలీసులతో వాదనకు దిగారు. వాహనాల సంఖ్య ఎక్కువగా ఉందని, ఏటుకూరు వద్ద ప్రమాదంలో ఓ వ్యక్తి చనిపోయినందున జగన్ కాన్వాయ్‌కు ఇబ్బంది కలగకూడదనే వాహనాల్ని ఆపామని పోలీసులు వివరించినా వినిపించుకోలేదు. పోలీసులతో వాగ్వాదానికి దిగిన అంబటి.. ఓ దశలో తన సోదరుడు మురళితో కలిసి రోడ్డుపై అడ్డుగా పెట్టిన బారికేడ్లు నెట్టేశారు. అడ్డుచెప్పిన పోలీసులపై నోరు పారేసుకుని వారిపైకి దూసుకెళ్లారు. జగన్ రెంటపాళ్ల పర్యటనలో నిబంధనలు ఉల్లంఘించడంపై సత్తెనపల్లి పట్టణ పోలీసులు కేసులు నమోదు చేశారు. వైకాపా నేత, నరసరావుపేట మాజీ ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, సత్తెనపల్లి వైకాపా ఇన్‌ఛార్జ్ గజ్జల సుధీర్ భార్గవ్ రెడ్డితో పాటు మరికొందరిపై పట్టణ పోలీసులు కేసు నమోదు చేశారు. అలాగే వివాదాస్పద ప్లకార్డులు ప్రదర్శించిన వైకాపా కార్యకర్తను పోలీసులు అరెస్టు చేశారు. పల్నాడు జిల్లా రెంటపాళ్లలో జగన్ పర్యటనలో రవితేజ అనే కార్యకర్త వీటిని ప్రదర్శించాడు. దీంతో 88 తాళ్లూరు గ్రామానికి చెందిన అతడిని అరెస్టు చేశారు. సత్తెనపల్లి తెదేపా నాయకులు, తెలుగు మహిళల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశారు. నకరికల్లు పోలీసు స్టేషన్‌లో పోలీసులు రవితేజను ప్రశ్నిస్తున్నారు. వైకాపా అధ్యక్షుడు జగన్ బుధవారం పల్నాడు జిల్లా సత్తెనపల్లె నియోజకవర్గంలోని రెంటపాళ్లకు వెళ్లినప్పుడు వైకాపా శ్రేణులు ప్రజలను భీతావహుల్ని చేసే విధంగా రెచ్చగొట్టే వ్యాఖ్యలతో ఫ్లెక్సీలను ప్రదర్శించారు. నినాదాలు చేశారు. జగన్ ఇటీవల రాష్ట్రంలో ఎక్కడికి వెళ్లినా వైకాపా శ్రేణులు ఇలాగే చెలరేగిపోతున్నాయి.

# తిరుమలలో ఆర్టీసీ ఉచిత బస్సులు

**ప్రారంభించిన టిటిడి అదనపు ఇవో వెంకయ్య చౌదరి**



**తిరుమల, (నినాదం న్యూస్):**తిరుమలలో శ్రీవారి రథాలకు తోడు ఉచితంగా ఆర్టీసీ బస్సులను నడుపనుంది. భక్తులను ఒక ప్రాంతం నుంచి మరో ప్రాంతానికి చేరవేసేందుకు ఏపీఎస్‌ఆర్టీసీ బస్సుల ద్వారా ఉచిత సర్వీసులను అందుబాటులోకి తీసుకొచ్చినట్లు తిరుమల తిరుపతి దేవస్థానం అదనపు ఈవో సి. హెచ్.వెంకయ్య చౌదరి తెలిపారు. తిరుమలలోని అశ్వినీ ఆసుపత్రి సర్కిల్ వద్ద గురువారం ఆయన జెండా ఊపి బస్సులను ప్రారంభించారు. ఈ సందర్భంగా వెంకయ్య చౌదరి మాట్లాడుతూ.. తిరుమలలో భక్తుల నుంచి ప్రైవేటు వాహనాల వారు అధికంగా డబ్బులు వసూలు చేయడాన్ని అరికట్టేందుకు, కాలుష్యాన్ని నియంత్రించేందుకు బస్సులను ఉచితంగా తిప్పాలని ఏపీఎస్ ఆర్టీసీని కోరినట్లు తెలిపారు. సానుకూలంగా స్పందించిన ఆర్టీసీ యాజమాన్యం.. తిరుమలలో బస్సులను ఉచితంగా నడిపేందుకు ముందుకు రావడం హర్షించదగ్గ విషమయన్నారు. ఇందుకు ఆర్టీసీ యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు. తిరుమలలో శ్రీవారి ధర్మ రథాలు తిరిగే మార్గంలోనే ఆర్టీసీ బస్సులు తిరుగుతూ ఒక ప్రాంతం నుంచి మరో ప్రాంతానికి భక్తులను ఉచితంగా చేరవేస్తాయని వెల్లడిరచారు.

# వృధా నీటి వినయోగంపై ఎందుకీ రాద్ధాంతం

**కాళేశ్వరానికి నేనెప్పుడ్కెనా అడ్డుపడ్డానా - ఎపి సిఎం చంద్రబాబు నాయుడు**



**తిరుమల, (నినాదం న్యూస్):** సముద్రంలో కలిసే వృధా నీటి వాడకంపై సమస్య సృష్టించడం ఎంత వరకు సమంజసమని ఏపీ సీఎం చంద్రబాబు ప్రశ్నిం చారు. బనకచర్లపై తెలం గాణ వివాదం చేయడం సరికాదని అన్నారు. అమరావతిలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గోదావరి నీళ్లను ఇరు రాష్ట్రాలు వాడుకుంటు న్నాయని, పోలవరం తప్ప మిగతావన్నీ అనుమతి రాని ప్రాజెక్టులేనని చెప్పారు.'మనం మనం కొట్లాడుకుంటే ఎవరికి లాభం? తెలంగాణపై ఎప్పుడ్కెనా గొడవ పడ్డానా? కృష్ణాలో తక్కువ నీటిపై గొడవ పడితే లాభం లేదు. కొత్త ట్రిబ్యునల్ వచ్చాక కేటాయింపుల మేరకు ముందుకెళ్లాలి. ఏపీ, తెలంగాణ ఎవరి శక్తి మేరకు వాళ్లు ప్రాజెక్టులు కట్టుకుందాం. ఎవరూ ఎవరిపైనా పోరాడాల్సిన అవసరం లేదు. కూర్చుని మాట్లాడుకుంటే సమస్యలు పరిష్కారమవుతాయని సూచించారు. గోదావరిలో నీళ్లు పుష్కలంగా ఉన్నాయి. కృష్ణానదిలో మాత్రమే నీళ్లు తక్కువగా ఉన్నాయి. కొత్త అథారిటీ ఎలా కేటాయిస్తే అలా తీసుకుందాం. కాళేశ్వరం ప్రాజెక్టుకు నేను ఎప్పుడూ అభ్యంతరం చెప్పలే దని చంద్రబాబు అన్నారు. వృధా నీటి విషయంలో గొడవ పడడం ద్వారా ప్రయోజనాలు ఉండవన్నారు.


# ఎన్నికల మేనిఫెస్టోపై చర్చిద్దాం రండి : మాజీమంత్రి గంటా

**విశాఖపట్టణం, (నినాదం న్యూస్) :** ఎన్నికల మేనిఫెస్టోపై దమ్ము, ధ్కెర్యం ఉంటే చర్చకు రావాలని మాజీ ముఖ్యమంత్రి జగన్‌కు ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు సవాల్ విసిరారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ఇప్పటికే 80శాతం పైగా తాము అమలు చేశామని, 80 శాతం హామీలను నెరవేర్చలేదని నిరూపిస్తే రాజకీయాల నుంచి శాశ్వతంగా తప్పుకుంటానని అన్నారు. జగన్ రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టివేసినా... కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేరుస్తుందన్నారు. అయితే, వైసీపీ నాయకులు తప్పుడు పనులు చేస్తున్నారు కాబట్టే రెడ్ బుక్ అంటే భయపడుతున్నారని గంటా శ్రీనివాసరావు కామెంట్స్ చేశారు. జగన్ వ్యవహార శ్కెలి, భాష ఇంకా ఏ మాత్రం మారలేదని, గంగమ్మ జాతర లాంటి డ్కెలాగ్స్ కొడితే.. జగన్ పార్టీ 11 స్థానాలు నుంచి సింగిల్ డిజిట్‌కి పడిపోతుందని అన్నారు. వైసీపీ మునిగిపోయిన పడవ అని ఎద్దేవా చేశారు. ఈ క్రమంలోనే ఋషికొండ భవనాలపై త్వరంలోనే నిర్ణయం తీసుకుంటామన్నారు. యోగ లాంటి మంచి కార్యక్రమాల్లో జగన్ పాల్గొనడని, కూటమి విజయోత్సవాలు అహ్మదాబాద్ విమాన ప్రమాద ఘటన వలన వాయిదా పడిరదని వివరించారు. ఈ విజయోత్సవాలు ఈ నెల 23న నిర్వహించాలని అనుకుంటున్నట్లు తెలిపారు. అంతర్జాతీయ యోగా దినోత్సవంపై ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు మాట్లాడుతూ.. విశాఖలో జరిగే అంతర్జాతీయ యోగా దినోత్సవంలో ప్రధాని మోదీ, సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పాల్గొంటారని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని అందరూ విజయవంతం చేయాలని, ఇది కచ్చితంగా గిన్నిస్ వరల్డ్ రికార్డ్ అవుతుందని భావిస్తున్నామన్నారు. చరిత్రాత్మక ఘట్టానికి విశాఖ వేదిక అవుతుందని పేర్కొన్నారు. రాష్ట్ర కేబినెట్, అధికార యంత్రాంగం విశాఖలో ఉండి యోగ దినోత్సవం ఏర్పాట్లు చేస్తున్నారని తెలిపారు.

# రాజకీయాల్లో నేరస్థులను ప్రోత్సహిస్తారా

**రఫ్ఫా రఫ్ఫా అంటూ రౌడీయిజం చేస్తామంటే చూస్తూ ఊరుకోవాలా**

- రౌడీలు, గూండాలకు విగ్రహాలు పెడతారా
- యోగాను డ్కెవర్ట్ చేయడానికి ఇంత రౌడీయిజమా
- నేరస్థులతో రాజకీయాలు చేయాల్సిన పరిస్థితి
- చట్టం తనపని తాను చేసుకు పోతుంది
- మేము ఎక్కడా జోక్యం చేసుకోవాల్సిన అవసరం లేదు
- జగన్ తీరుపై మండిపడ్డ సిఎం చంద్రబాబు నాయుడు



**అమరావతి, (నినాదం న్యూస్) :**ఓ వైపు యోగా జరుగుతుంటే.. మరోవైపు వైసీపీ శ్రేణులు రప్పా రప్పా అంటున్నారని సీఎం చంద్రబాబు మండిపడ్డారు. చంపండి.. నరకండి.. అని ఎవరైనా అంటారా అని ప్రశ్నిం చారు. గంజాయి, బెట్టింగ్ బ్యాచ్‌లు, రౌడీలకు విగ్రహాలు పెడతారా అని నిలదీశారు. వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి సత్తెనపల్లి పర్యటన సందర్భంగా అల్లర్లు చోటు చేసుకున్న ఘటనపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తీవ్రంగా స్పందించారు. గురువారం సచివాలయంలో సీఎం చంద్రబాబు విలేఖరులతో మాట్లాడారు. ఇరుకు వీధుల్లో మీటింగ్‌లు పెట్టి ప్రజలను ఇబ్బంది పెడతారా అని సీఎం చంద్రబాబు అడిగారు. హింసను ప్రోత్సహించి పోలీసులపై నిందలు మోపుతారా అని ఫైర్ అయ్యారు. ఏపీలో ఎప్పుడ్కెనా ఇలాంటి పోకడలు చూశారా అని ప్రశ్నించారు. నేరస్థులతో రాజకీయాలు చేయాల్సిన పరిస్థితి వచ్చిందని అన్నారు. తాము ఎవరినీ టార్గెట్ చేయడం లేదు.. చట్టం తన పని తాను చేసుకుపోతుందని స్పష్టం చేశారు. రౌడీయిజం చేసేవారిని, చట్టాన్ని ఉల్లంఘించేవారిని వదిలేయాలా అని నిలదీశారు. ఒక్కసారి ఉన్మాదులుగా మారితే వారిని మార్చగలమా అన్నారు. భవిష్యత్‌ను తీర్చిదిద్దే నాయకుల గురించి ప్రజలు ఆలోచించాలని కోరారు సీఎం చంద్రబాబు. 'కొందరికి క్రైమ్ కూడా అలవాటు అయిపోయింది. అంతా యోగా చేస్తే పబ్లిక్ అటెన్షన్ డ్కెవర్ట్ చేయాలని ఇలాంటివి చేస్తున్నారు. ఇప్పుడు రఫ్ఫా రఫ్ఫా అంటున్నారు. గంగమ్మ జాతరలో పొట్టేలు నరికినట్లుగా నరికేస్తాం అంటున్నారు. ఒకప్పుడు చెడ్డ లక్షణాలు ఉన్న వ్యక్తిని రాజకీయాల్లో దూరం పెట్టేవారు. ఇప్పుడు వారినే వెనకేసుకుని తిరుగుతున్నారు. మేము ఎప్పుడ్కెనా పోలీసులు వద్దంటే నిబంధనలకు విరుద్ధంగా వెళ్లామా. గంజాయి, బెట్టింగ్ బ్యాచ్, అత్యాచారాలు చేసే వారికి విగ్రహాలు పెడుతున్నారు. ఏపీలో గంజాయి చాలా వరకు కంట్రోల్ చేశాం. గంజాయి, డ్రగ్స్ అరికట్టడానికి ఈగల్ టీం ఏర్పాటు చేశాం' అని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. 'గత జగన్ ప్రభుత్వ హయాంలో ఎన్నో అరాచకాలు జరిగాయి. తాను చేసిందే చట్టం అంటే ఎలా కుదురుతుంది. వీరిరు మారాలి.. లేకుంటే ప్రజలు మార్చాలి. వైసీపీ నేతలు సమాజానికే పెద్ద సమస్యగా మారిపోయారు. అన్ని నేరాల్లో వాళ్లే ఉంటున్నారు.. మళ్లీ రాజకీయం చేస్తున్నారు. ప్రశాంతంగా ఉండే కుప్పంలో అలజడి సృష్టించే ప్రయత్నం చేస్తున్నారు. తప్పుడు పనులతో అతలాకుతలం చేస్తామంటే సరికాదు. ఏడాది క్రితం చనిపోయిన వ్యక్తికి ఇప్పుడు పరామర్శా. వైసీపీ హయాంలోనే నాగమల్లేశ్వరరావు చనిపోయాడు. వైసీపీ నేతల వాహనం ఢీకొని చనిపోతే పట్టించుకోరా. రౌడీయిజం చేయాలని అందరినీ ప్రోత్సహిస్తున్నారు' అని సీఎం చంద్రబాబు ప్రశ్నల వర్షం కురిపించారు. 'ఏపీ మొత్తం ఒక మంచి పని చేస్తే వైసీపీ నేతలు మాత్రం నేరాలకు పాల్పడుతున్నారు. నేరస్థుల మెంటాలిటీ అలానే ఉంటుంది. ఇష్టానుసారం వ్యవహరిస్తే చట్టం ఊరుకోదు. విచిత్రమైన మనస్తత్వం ఉన్నవాళ్లు అలా మాట్లాడుతారు. ఆయన చేసిన పనులను చూసి జనం ఆ తీర్పు ఇచ్చారు. జగన్‌కు సత్తెనపల్లి పర్యటన నిమిత్తం 3 కార్లు, 100 మంది జనానికి మాత్రమే ఏపీ పోలీసులు అనుమతి ఇచ్చారు. అంతకంటే ఎక్కువమంది ఎలా వెళ్తారు. మేం ప్రతిపక్షంలో ఉన్నప్పుడు మాకు అనుమతులు ఇచ్చారా. 2029లో ఎన్నికలు ఉంటాయి.. ఇప్పుడు నీ వెంట వచ్చిన జనాన్ని చూసి మేము ఎందుకు భయపడతాం. అప్పటికీ నీ ఆటలు ఎలా సాగుతాయనేది చూస్తాం. వీరీ భవిష్యత్తును తీర్చిదిద్దే నాయకుడి విషయంలో జాగ్రత్తగా ఉండాలి. రాష్ట్ర నాయకుడిని ఎన్నుకునేట ప్పుడు ఎంత జాగ్రత్తగా ఉండాలి. ప్రజలు అడిగితే మేము సమాధానం చెబుతాం. కానీ మా నేతలను వైసీపీ శ్రేణులు నిలదీస్తే తాట తీస్తాను .. ఇందులో సందేహం లేదు. నీ వాహనాలు ఢీ కొట్టి ఒకరు చనిపోతే ఎందుకు పరామర్శించవు. బెట్టింగ్ ప్రాణానికి ఉన్న విలువ నీ వాహనం ఢీకొట్టి చనిపోయిన వారి ప్రాణానికి లేదా. నన్ను, వైజాగ్, తిరుపతిలో ఆపితే నేను దౌర్జన్యం చేశానా. 40 వేల మందిని పొదిలిలో ఎందుకు పోగేశావ్. నువ్వు పొగాకు వేలం కేంద్రానికి 40 వేల మందిని ఎలా తీసుకెళ్తావు. కుప్పంలో జరిగిన సంఘటనకు నేను సిగ్గు పడుతున్నాను. శాంతి భద్రతలు ప్రభుత్వానికి చాలా ముఖ్యం. చంపడం కూడా సినిమాల్లో చూపిస్తారు... వాటిని చూసి నేను బయట చంపుతానంటే ఎలా అని' సీఎం చంద్రబాబు ప్రశ్నించారు.


# ఏడాది కూటమి పాలనపై పోరాడుతున్నాం

**తిరుమల, (నినాదం న్యూస్):** ఏపీలో ఏడాదిగా కూటమి పాలనలో.. టీడీపీ, ఎల్లో మీడియాతో యుద్ధం చేస్తున్నామని వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి అన్నారు. రాష్ట్రంలో దిగజారిన శాంతిభద్రతలు, పాలన వైఫల్యాలు, మోసాల మధ్య చంద్రబాబు పాలన కొనసాగుతోందన్నారు. గురువారం తాడే పల్లి వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో జరిగిన మీడియా సమావేశంలో వైఎస్ జగన్ మాట్లాడారు. చంద్రబాబు అరాచక పాలనకు వ్యతిరేకంగా జూన్4న ప్రజలు, వైఎస్సార్‌పీ శ్రేణులు భారీ ఎత్తున పాల్గొని వెన్నుపోటు దినాన్ని విజయవంతం చేశారు. టీడీపీ నేతలు, పోలీసుల వేధింపులతో ఆత్మహత్య చేసుకున్న నాగమల్లేశ్వరరావు కుటుంబాన్ని పరామర్శించేందుకు రెంటపాళ్ల వెళ్లా. కర్ఫ్యూలాంటి పరిస్థితుల మధ్య నా రెంటపాళ్ల పర్యటన జరిగింది. అయినా విజయవంతమైంది. మా పార్టీ శ్రేణుల్ని పరామర్శిస్తే తప్పా? మొన్నటి పొదిలి పర్యటనలో 40వేల మందిపై రాళ్లేసే ప్రయత్నం చేశారు. రైతులు సంయమనం పాటించారు. అయినా కేసులు పెట్టారు. రైతుల సమస్యల గురించి ఎవరూ మాట్లాడకూడదు. సంఘీభావం తెలపకూడదా? అని ప్రశ్నించారు. చంద్రబాబు ఎందుకు భయపడు తున్నారు. ఓ టీవీ ఛానెల్‌లో చంద్రబాబు అహంకార మాటలు వినండి. ప్రతిపక్షంను భూస్థాపితం చేస్తారట. ప్రశ్నిస్తున్న వ్యక్తిని భూస్థాపితం చేస్తారా?. ఏడాది కాలంలోనే ఎన్నడూ లేని విధంగా ప్రజల్లో చంద్రబాబు పాలనపై అసహనం పెరిగింది. ఆ అసహనాన్ని డ్కెవర్ట్ చేస్తూ వైఎస్సార్‌సీపీ సానుభూతిపరులపై, నేతలపై కేసులు పెడుతున్నారు. టాపిక్ డ్కెవర్ట్ చేస్తున్నారని మండిపడ్డారు. డ్కెవర్షన్ పాలిటిక్స్‌లో భాగంగా వైఎస్సార్‌సీపీ శ్రేణులు, నేతలపై తప్పుడు కేసులు పెడుతున్నారు. మద్యం కేసులో అక్రమ అరెస్టులు జరుగుతున్నాయి. చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డిని అరెస్ట్ చేశారు. చెవిరెడ్డి అరెస్ట్ నిజంగా ఆశ్చర్యకరం. తప్పుడు స్టేట్‌మెంట్ ఇవ్వాలని గన్‌మెన్‌ను బలవంతం చేశారు. తప్పుడు స్టేట్‌మెంట్ ఇవ్వనందుకు గన్‌మెన్‌పై దాడి కూడా చేశారు. తనపై జరిగిన దాడిని గురించి ప్రస్తావిస్తూ రాష్ట్రపతి, గవర్నర్, డీజీపీకి గన్‌మెన్ లేఖ రాశారు. మరో గన్‌మెన్‌ను ప్రలోభాలకు గురి చేసి వారికి అనుకూలంగా స్టేట్‌మెంట్ ఇప్పిం చుకున్నారు. చెవిరెడ్డితో పాటు ఆయన కొడు కును కేసులో ఇరికించారు. సొంత నియో జవకర్గంలో గెలవలేని వ్యక్తి. చంద్రగిరిలో ఇబ్బంది ఉండకూడదనే చెవిరెడ్డిని అరెస్ట్ చేశారు. తప్పుడు కేసులో పిన్నెల్లిని అరెస్ట్ చేశారు. మాజీ ఎంపీ నందిగం సురేష్‌ను అక్రమంగా అరెస్ట్ చేశారు. సుప్రీంకోర్టుకు వెళ్లి బెయిల్ తీసుకొచ్చాం. మళ్లీ తప్పుడు కేసులు పెట్టి అరెస్ట్ చేశారు. సురేష్ భార్యపైనా కేసులు పెట్టారు. వల్లభనేని వంశీపై 11 కేసులు పెట్టారు. జోగి రమేష్ కొడుకు, కాకాణిపై తప్పుడు కేసులు. కృష్ణమోహన్‌రెడ్డి, పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, మిథున్‌రెడ్డిపైనా అక్రమ కేసులు పెట్టారు. కొడాలి నాని, సజ్జల రామకృష్ణారెడ్డి, పేర్నినాని, వైవి సుబ్బారెడ్డి, ఆయన కుమారుడిపై తప్పుడు కేసులు. దేవినేని అవినాష్, మాజీ ఎమ్మెల్యే ఆర్కే,అంబటి రాంబాబు, విడదల రజినిపై తప్పుడు కేసులు దళిత ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్‌పైనా అక్రమ కేసులు. బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డిపై, ఉషశ్రీ చరణ్, తోపుదుర్తి ప్రకాష్, గోరంట్ల మాధవ్‌పై కేసులు. ఇలా వైఎస్సార్‌సీపీ నాయకులపై తప్పుడు కేసులు పెట్టి అరెస్ట్ చేయాలని చూస్తున్నారు. సీనియర్ జర్నలిస్ట్ కొమ్మినేని శ్రీనివాసరావు ఏం పాపం చేశారు? ఏం చేశారని కొమ్మినేనిని అరెస్ట్ చేశారు?టీవీ డిబెట్‌లో అనలిస్ట్ మాటలకు కొమ్మినేనికి ఏం సంబంధం? గతంలో కేఎస్‌ఆర్ ఉద్యోగాన్ని చంద్రబాబు ఊడగొట్టిం చారు. కేఎస్‌ఆర్ అరెస్ట్ అక్రమమేనన్న సుప్రీంకోర్టు.. తనకున్న విచక్షణాధికారాల్ని ఉపయోగించి ఆయన్ను వెంటనే విడుదల చేయాలని ఆదేశాలించింది. సుప్రీం కోర్టు తీర్పు చంద్రబాబుకు చెంపపెట్టు లాంటిదని జగన్ అన్నారు. ప్రజల కోసం ఆలోచన చేసిన ప్రభుత్వం మాది. 32లక్షల ఇళ్ల పట్టాలు ఇచ్చాం. 22 లక్షల ఇళ్లను మంజూరు చేసి 10లక్షల ఇళ్లు పూర్తి చేశాం. చట్టం చేసి మరి నామినేటెడ్ పదవుల్లో మహిళలకు అవకాశం కల్పించ్చాం. మహిళలపై ఎవరికి గౌరవం ఉంది?. మహిళలంటే చంద్రబాబుకు గౌరవం లేదు. వెన్నుపోటు పొడవటంలో చంద్రబాబుకు ఆయనే సాటి అంటూ విమర్శించారు. 5వేల కోట్లు కరెంట్ బిల్లుల బాదుడు, గవర్నమెంట్ స్కూళ్లు కాలేజీ కాలేజీల్ని నిర్వీర్యం చేశాడు. ప్రైవేట్ స్కూల్స్, కాలేజీల్లో ఫీజుల పేరిట బాదుడే బాదుడే. రేషన్ వెహికల్స్ వాహనాల్ని తీసేశాడు. రేషన్ ద్వారా ఇచ్చే పప్పు దాన్యాల్ని ఎగనామం పెట్టాడు. ఫలితంగా పప్పు దాన్యాల రేట్లు పెంచి బాదుడే బాదుడు. కొత్త ఉద్యోగాలు ఇవ్వాల్సింది పోయి.. సుమారు 3లక్షలపై చీలూకు ఉద్యోగాల్ని తొలగించారు.

# రౌడీ మూకలను ఏకం చేసే పనిలో జగన్

**భయపెట్టి రాజకీయాలు చేయాలని చూస్తున్నారు - జగన్ తీరుపై మండిపడ్డ మంత్రి పయ్యావుల కేశవ్**

**అమరావతి,(నినాదం న్యూస్) :** రాష్ట్రంలో రౌడీలను ఏకంచేసి ప్రజల్ని భయపెట్టి పబ్బం గడుపుకోవాలని చూస్తున్నారని వైసీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్మోహన్ రెడ్డిపై ఏపీ ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ విమర్శించారు. రౌడీలను ప్రోత్సహించేలా జగన్ కార్యక్రమాలు ఉన్నాయని పయ్యావుల కేశవ్.. తీవ్ర స్థాయిలో మండిపడ్డారు.రాష్ట్రంలో రౌడీలను తన వెనక నడవమని జగన్ చెప్తున్నారని.. జగన్ ఎప్పుడూ భయపెట్టి రాజకీయం చెయ్యాలని అనుకుంటారని పయ్యావుల చెప్పారు. 'అధికారంలో ఉన్నప్పుడు హౌస్ అరెస్టులు చేశారు. అధికారం పోయాక రౌడీలను ఏకం చేస్తున్నారు. రాజును రాజ్యం నుంచి తరిమేస్తే చాణుక్యుడు బందిపోటులను ఏకం చెయ్యి అని సలహా ఇస్తాడు.. ఇప్పుడు అదే సలహాను జగన్ ఫాలో అవుతున్నారు. గంజాయి, బ్లేడ్ బాచ్‌లను జగన్ ప్రోత్సాహిస్తున్నారు. రాజారెడ్డి రాజ్యాంగం అని ఫ్లెక్సీలు కట్టి, రప్పా..రప్పా నరుకుతాం అంటున్నారు.' అని కేశవ్ తూర్పారబట్టారు. వైఎస్ జగన్ పల్నాడు పర్యటనలో తలెత్తిన పరిణామాలపై మంత్రి పయ్యావుల అమరావతిలో విలేఖరులతో మాట్లాడారు. జగన్ కోసం వైసీపీ నేతలు, వాళ్లు తయారు చేసిన రౌడీలు పెట్టిన కటౌట్లు ప్రజల్ని భయపెట్టేలా ఉన్నాయన్నారు. నక్సల్కైట్లను చూసి కలబడి నిలబడిన నాయకుడు చంద్రబాబ్కెతే, రౌడీలను సవరీకరించి, కొత్త రౌడీలను తయారు చేసి రాష్ట్రాన్ని, రాష్ట్ర ప్రజల్ని భయపెట్టాలనుకునే వ్యక్తి జగన్ అని పయ్యావుల అన్నారు. ఏడాది క్రితం చనిపోయిన వ్యక్తి కుటుంబానికి ఇప్పుడు పరామర్శనా? పరామర్శ పర్యటనలో ఇద్దరు చనిపోతే పరామర్శించలేదే అని పయ్యావుల నిలదీశారు. సొంత బాబాయి కుటుంబాన్ని జగన్ ఎందుకు పరామర్శించలేదని కూడా పయ్యావుల చురకలంటించారు. అరాచక పాలనను ప్రజలు రప్పా రప్పా నరికి ఏడాది అయిందన్న కేశవ్.. 'రప్పా.. రప్పా నరుకుతారట'.!, 'కు.. చెక్కేస్తాం'.. 'తొక్కుకుంటూ పోతాం'.. 'అంతు చూస్తాం..' 'నరుకుతాం నా కొడకల్లారా...' అంటోన్న ఉన్మాదులని నిస్సిగ్గుగా సమర్థించుకుంటున్న జగన్ రెడ్డి, వీటి గురించి ఏమి చెప్తావ్ ? ఇవి కూడా సినిమా డ్కెలాగులు అంటావా ? లేదా మేము ఇలాగే మాట్లాడుకుంటాం తప్పేముంది అంటావా ? అంటూ కేశవ్.. వైఎస్ జగన్‌ను సూటిగా ప్రశ్నించారు.



# మహాలక్ష్మి పథకానికి కాంగ్రెస్ ప్రభుత్వం మంగళం పాడింది

## సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ చేసిన ఎమ్మెల్యే ధన్ పాల్



**నిజామాబాద్ ప్రతినిధి, జూన్ 19 (నినాదం న్యూస్) :** మహాలక్ష్మి పథకానికి కాంగ్రెస్ ప్రభుత్వం మంగళం పాడిందని, తులం బంగారం హామీకీ తూట్లు పొడిచారాని నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ ఎద్దేవ చేశారు. గురువారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో లబ్ధిదారులకు ఎమ్మెల్యే ధన్ పాల్ సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వివిధ కారణాలతో అనారోగ్యంతో బాధపడి చికిత్స చేసుకున్న బాధితులకు సీఎం సహాయ నిధి ద్వారా 64 మందికి 22,28,000 రూపాల విలువ గల చెక్కులను పంపిణీ చేశారు. సీఎంఆర్ఎఫ్ దరఖాస్తుల విషయంలో ఎటువంటి జాప్యం లేకుండా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నుండి అప్లై చేసుకున్న ప్రతి లబ్ధిదారుని దరఖాస్తులను సెక్రటరేట్ కి పంపించడం జరుగుతుందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం బాధితులకు అప్లై చేసుకున్న మొత్తంలో 15, 20 శాతం మాత్రమే చెల్లిస్తుందని లక్షల్లో ఖర్చు ఉంటే 15వేలు, 20 వేలు ఇస్తే సామాన్యులకు చికిత్స ఖర్చు ఆర్థిక భారంగా మారుతుందని అన్నారు.బాధితులు అప్లై చేసుకున్న మొత్తంలో 50 శాతం ప్రభుత్వం చెల్లించేల చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసారు.గత ఎమ్మెల్యే హయాంలో సంవత్సరాలు గడిచిన చెక్కులు రాలేదని ఇప్పుడు అప్లై చేసుకున్న 3 నెలల్లో చెక్కులు వచ్చేలా కృషి చేసిన ఎమ్మెల్యేకి లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి కార్పొరేటర్లు, మండల అధ్యక్షులు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# భూ భారతి నిబంధనల ప్రకారం భూ సమస్యల పరిష్కారానికి కృషి

**ఏదులాపురం చెరువు హద్దులు నిర్ధారించి కబ్జాకు గురికాకుండా కాపాడాలి**
**రెవెన్యూ సదస్సును పరిశీలించిన కలెక్టర్**





**ఖమ్మం, జూన్19(నినాదం న్యూస్):** భూ భారతి చట్టం నిబంధనల ప్రకారం భూ సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు.గురువారం జిల్లా కలెక్టర్, ఖమ్మం రూరల్ మండలం ఏదులాపురం గ్రామంలో ఏర్పాటు చేసిన రెవెన్యూ సదస్సు కార్యక్రమంలో దరఖాస్తు స్వీకరణ ప్రక్రియను పరిశీలించి నేరుగా దరఖాస్తులను తీసుకొని సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ రెవెన్యూ సదస్సులో భూ సమస్యలపై వచ్చే దరఖాస్తులను భూ భారతి చట్టం నిబంధనల ప్రకారం పరిష్కరించాలని కలెక్టర్ ఆదేశించారు. పాస్ బుక్ ల కోసం వచ్చిన దరఖాస్తులను క్షేత్ర స్థాయిలో పరిశీలించి, సర్వేయర్ ద్వారా పకడ్బందీ సర్వే నిర్వహించి సమస్యలను పరిష్కరించాలని సూచించారు. ఏదులాపురం చెరువు కబ్జాపై ఫిర్యాదులు వస్తున్నాయని, వెంటనే సర్వే చేసి కబ్జా కాకుండా ఏదులాపురం చెరువు హద్దులు ఏర్పాటు చేయాలని, చెరువు ప్రక్కన వాక్ వే ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఏదులాపురం మున్సిపల్ కమిషనర్‌ను ఆదేశించారు. అనంతరం జిల్లా కలెక్టర్ ఏదులాపురం చెరువు, మిషన్ భగీరథ ఇన్ టేక్ వెల్ కం పంప్ హౌస్ ను పరిశీలించారు. రాబోయే 10 నుంచి 20 సంవత్సరాల కాలానికి ఉపయోగపడేలా చెరువు పరిసర ప్రాంతాల అభివృద్ధికి ప్రణాళికలు తయారు చేయాలని అన్నారు.
చెరువు పరిసరాల్లో మొక్కలను నాటి మంచి నీడ నిచ్చే విధంగా చెట్లను పెంచాలని అన్నారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ వెంట ఏదులాపురం మున్సిపల్ కమీషనర్ ఏ. శ్రీనివాస రెడ్డి, ఖమ్మం రూరల్ మండలం తహసీల్దార్ రాంప్రసాద్, సంబంధిత అధికారులు, తదితరులు ఉన్నారు.

# మునిసిపల్ కార్మికులకు ఉచిత ఆరోగ్య పరీక్షలు



**నిజామాబాద్ (ప్రతినిధి, జూన్ 19 (నినాదం న్యూస్) :** 2030నాటికి టిబి ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమం ద్వారా ఈ వ్యాధి నుంచి ప్రజలకు విముక్తి కలిగించేందుకు వైద్య ఆరోగ్యశాఖ చర్యలు చేపట్టింది. టీబీ ముక్త్ భారత్ కార్యక్రమం తో వందరోజుల టీబి నిర్ధారణ పరీక్షలు నిర్వహణ చేయడం వైద్య సిబ్బంది రంగంలోకి దిగారు. గురువారం నగరంలోని న్యూఅంబేద్కర్ భవన్ లో మున్సిపాలిటీలో పని చేస్తున్నసానిటేషన్ సిబ్బందికి ఉచితంగా పరీక్షలు నిర్వహించారు.ముఖ్యఅతిథిగా హాజరైన జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిని డాక్టర్ బి రాజశ్రీ మాట్లాడుతూ మున్సిపాలిటీలో పనిచేస్తున్న ప్రతి ఒక్కరూ ఆరోగ్యం పట్ల జాగ్రత్త వహించా లని టీబీ వ్యాధి ఎప్పుడైనా ఎవరికైనా వచ్చే అవకాశాలు ఉన్నాయని అది ధనిక పేద అనే భేద భావాలు చూడకుండా ప్రతిఒక్కరికి వచ్చే అవకాశాలు ఉన్నాయన్నా రు. కాబట్టి శానిటేషన్ వర్కర్స్ అందరూ జాగ్రత్తలు పాటిస్తూ తమ విధులు నిర్వహించాలని,గుంపులుగా ఉన్న ప్రదేశాల్లో మాస్కులు ధరించాలని, సబ్బుతో చేతులు శుభ్రంగా కడుక్కో వాలని సూచించారు. రెండు వారాలకు మించి ఎవరి కైతే దగ్గు ఉన్న ఆకలి లేకపోవటం బరువు తగ్గిన చెమటలు పట్టడం, దగ్గు చారలు కనబడిన వారందరూ టీబీకి సంబంధించిన పరీక్షలు తప్పనిసరిగా చేసుకోవాలన్నారు. నిజామా బాద్ జిల్లాలో జూన్ ఇరవై రోజుల వరకు మున్సిపాలిటీలో పనిచేస్తు న్న ప్రతిఒక్క సానిటరీ వర్కర్స్ అందరికీ టీబీ, హెచ్ఐవి, హెపటైటిస్ బి సి ,సిఫిలిస్, బీపీ డయాబెటిక్ వంటి వాటికి పరీక్షలు నిర్వహిస్తున్నామని తెలిపారు, అలాగే డిఎంహెచ్ ఓ ,డి ఎం అండ్ హెచ్ ఓ చేతులమీదుగా టీబీ రోగులకు ఫుడ్ బాస్కెట్స్ అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో జిల్లా టిబి నియంత్రణ అధికారిని డాక్టర్ దేవి నాగేశ్వరి, జిల్లా ఇమ్యూనైజేషన్ ఆఫీసర్ డాక్టర్ అశోక్,డా సుశాంత్, మున్సి పల్ ఆఫీసర్ వాహిద్ అలీ, సానిటరీ ఇన్స్పెక్టర్ ప్రశాంత్, డిస్ట్రిక్ట్ హెల్త్ ఎడ్యుకేటర్ ఘన్పూర్ వెంకటేష్,జిల్లా పిపిఎండిటి కోఆర్డినేటర్ రవి, డిపీసీ. లక్ష్మణ్, పిపిఎం కోఆర్డినేటర్ నరేష్, నాగరాజు, శ్యామల, విజయ, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

# భూముల సమస్యల పరిష్కారానికి భూభారతి చట్టం ఒకటే మార్గం

**డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్**



**ఖమ్మం,జూన్19(నినాదం న్యూస్):** తెలంగాణలోని భూముల సమస్యల పరిష్కారం కొరకు గత ప్రభుత్వం ప్రవేశపెట్టిన ధరణిలో అనేక లోపాలు ఉన్నాయని గుర్తించి సులభంగా పరిష్కరించే విధానానికి నాంది పలుకుతూ తెలంగాణ ప్రభుత్వం భూభారతి చట్టాన్ని తీసుకువచ్చిందని,ఈచట్టమైన అనేక ప్రయోజనాలు ఉన్నాయని మాజీ జెడ్పీటీసీ డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ అన్నారు. భూభారతి చట్టంపై అవగాహన దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమం కామేపల్లి ఎమ్మార్వో సోహెబ్ సుధాకర్ అధ్యక్షతన కామేపల్లి మండలం పండితాపురం గ్రామంలో గురువారం అవగాహన సదస్సు జరిగింది. ఈ సదస్సులో పాల్గొన్న డిసిసి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ మాట్లాడుతూ అనేక అంశాలు ప్రస్తావించారు. గత ప్రభుత్వం తీసుకొచ్చిన ధరణి చట్టం లోప భూయిష్టంగా ఉందని, దీనివల్ల రైతులు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని, రైతుల ప్రయోజనాలు కాపాడటానికి కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం హయాంలోరేవెన్యూ, చట్టాన్ని అన్ని అంశాలను పరిశీలించి తీసుకువచ్చిందని, ఈ చట్టాన్ని ప్రతి ఒక్కరి సద్వినియోగం చేసుకోవాలని పిలుపు నిచ్చారు, అనేక సంవత్సరాలుగా పెండింగ్ లో ఉన్న గ్రామకంఠం సమస్యలు, పెండింగ్లో ఉన్న సాదా బైనామాల సమస్యలు పరిష్కరించి క్రమబద్ధీకరించటం, ప్రతి వ్యక్తికి ఆధార్ నెంబర్ లాగా వారి భూమికి కూడా భూధార్ నెంబర్ కేటాయిస్తారని, కొత్తగా పాస్ బుక్కులు జారీ చేస్తారని, ప్రతి సర్వే నెంబర్ కు గూగుల్ మ్యాప్ ద్వారా టాగింగ్ చేసి భూమి సరిహద్దులను కూడా నిర్ణయించే అవకాశం ఉంటుందని, దీనివలన భూమి ఆక్రమించబడడం గాని, తప్పుడు రిజిస్ట్రేషన్ చేయడానికి కూడా ఎలాంటి అవకాశం ఉండదని భూ సమస్య పరిష్కారాల కోర్టులకు వెళ్లకుండా ఎమ్మార్వో ఆర్డీవో కలెక్టర్ స్థాయిలో 60 రోజులలో పరిష్కారం అయ్యే అవకాశం ఉందని, చట్టం పారదర్శకంగా ఉంటుందని వివరించారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఐ. సక్రు, కొండాయిగూడెం పీఏసీఎస్ కార్యదర్శి ముత్తయ్య, కామేపల్లి కార్యదర్శి నాగయ్య, బానోతు నరసింహ నాయక్, కొండాయి గూడెం మత్స్యశాఖ సొసైటీ అధ్యక్షులు మేకల మల్లికార్జునరావు శీలం పుల్లయ్య, గుగులోత్ రవి ధనియాకుల హనుమంతరావు కొమ్మినేని శ్రీను, అంబడిపూడి సత్యనారాయణ, ముత్యాల వెంకటేశ్వర్లు, పల్లె ఉపేందర్ తిరుమల కొండ బాబు రైతులు,తదితరులు పాల్గొన్నారు.

# సికెల్ సెల్ వ్యాధిగ్రస్తులకు అవగాహన



**ఆళ్లపల్లి జూన్ 19 నినాదం న్యూస్ ):** మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ప్రాంగణంలో వైద్య అధికారి సంఘమిత్ర ఆధ్వర్యంలో ప్రపంచ సికెల్ సెల్ దినం పురస్కరించుకొని వ్యాధిగ్రస్తు లకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... సికెల్ సెల్ అనేది ఒక జన్యుపరమైన రక్తహీనత రక్తంలో హీమో గ్లోబిన్ శాతం తక్కువగా ఉంటుందని, రక్త కణాల సంఖ్య తగ్గడం కళ్ళు పసుపు రంగులో మారడం తీవ్రమైన నొప్పులు కీళ్ల నొప్పులు శ్వాస తీసుకో వడం ఇబ్బంది పడడం అంటువ్యాధులకు మొదలగు వ్యాధులకు గురి అవుతుంటారని తెలిపారు. కార్యక్రమంలో హెల్త్ ఎడ్యుకేటర్ రమాదేవి, ల్యాబ్ టెక్నీషియన్ పార్వతి, ఏఎన్ఎం సుగుణ, సావిత్రి, స్టాఫ్ నర్స్ సునీత, ఫార్మసిస్ట్ మురళీమోహన్, డిఇఓ నాగేశ్వరరావు, మాలు తదితరులు పాల్గొన్నారు.

# రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు



**ఖమ్మం,జూన్ 19(నినాదం న్యూస్):** కాంగ్రెస్ పార్టీ అగ్రనేత, లోక్ సభా పక్ష నాయకుడు రాహుల్ గాంధీ జన్మదిన వేడుక లను గురువారం ఖమ్మం లోని గట్టయ్య సెంటర్‌లో ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి క్యాంప్ కార్యాలయంలో ఘనం గా నిర్వహించారు. కాంగ్రెస్ జిల్లా నాయకులు కొప్పుల చంద్రశేఖర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమానికి పార్టీ జిల్లా అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ హాజరై కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా.. వారు మాట్లాడుతూ.. రాహుల్ గాంధీ నిజమైన దార్శనికుడని, దేశ ప్రజల సంక్షేమానికి నిరంతరం పోరాడే సైనికుడని తెలిపారు. త్యాగధనుల కుటుంబపు ఆశా కిరణమని, అందరి శ్రేయస్సు మన ప్రియతమ నేత లక్ష్యమని పేర్కొంటూ హృదయ పూర్వక శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా మార్కెట్ కమిటీ చైర్మన్ యరగర్ల హనుమంతరావు, టెలిఫోన్ అడ్వైజరీ కమిటీ సభ్యులు, కార్పొరేటర్లు, కాంగ్రెస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు, మహిళా, అనుబంధ సంఘాల నేతలు, యువజన కాంగ్రెస్ జిల్లా బాధ్యులు యడ్లపల్లి సంతోష్ కుమార్, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# నిస్వార్థ శ్రామికుడు రాహుల్ గాంధీ

**-జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు దుర్గా ప్రసాద్.**
**-డిసిసిలో రాహుల్ గాంధీ పుట్టినరోజు వేడుకలు**



**ఖమ్మం,జూన్19(నినాదం న్యూస్):** జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డిభవన్ లో లోక్‌సభ పక్షనేత ఏఐసిసి అగ్రనేత రాహుల్‌గాంధీకి 55వ జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, మాజి శాసనమండలి సభ్యులు పోట్ల నాగేశ్వరరావు, బాలసాని లక్ష్మీనారాయణ, ఖమ్మం అగ్రికల్చర్ మార్కెట్ చైర్మన్ యరగర్ల హనుమంతరావు, జిల్లా కాంగ్రెస్ అనుబంధ సంఘ అధ్యక్షులు, నగర కాంగ్రెస్ కమిటి అనుబంధ సంఘాల అధ్యక్షులు, కార్పొరేటర్లు, శ్రేణులతో కలిసి కేక్ కట్ చేసి మిఠాయిలు పంచినారు.జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ మాట్లాడుతూ దేశం కోసం తన నానమ్మని పోగొట్టుకున్నాడని కానీ ఆ నానమ్మ నుండి వొచ్చిన మొండి పట్టుదలని పోగొట్టుకోలేదు అని అన్నారు.దేశం కోసం అత్యున్నత పదవిని త్యాగం చేసిన అమ్మకి కొడుకుగా తమని ద్వేషించిన వాళ్ళని సైతం ప్రేమించాడాని కానీ తన ప్రజల మీద ప్రేమని మాత్రం ఎప్పుడూ వొదులుకోలేదు అని తెలిపారు. మనుషులందర్నీ ఒకేలా ప్రేమించే మంచి మనసుని కొంతమంది ఎంత నిందించినా, ఎంత ద్వేషించినా చిరునవ్వుతో భరించాడు కానీ ప్రేమించటం మాత్రం మాను కోలేదన్నారు. ఈ కార్యక్రమంలో వీరితో పాటు జిల్లా మహిళా, ఐఎన్ టి యు సి, యూత్ కాంగ్రెస్,సేవాదళ్, మైనారిటీ, ఓబీసీ సెల్ అధ్యక్షులు-దొబ్బల సౌజన్య, కొత్తా సీతారాములు, వేజండ్ల సాయికుమార్, సయ్యద్ గౌస్, సయ్యద్ ముజాహిద్ హుస్సేన్, పుచ్చకాయల వీరభద్రం, జిల్లా ఆర్ టి ఏ మెంబర్ గజ్జెల్లి వెంకన్న,జిల్లా కాంగ్రెస్ నాయకులు మద్దినేని రమేష్,మిక్కిలినేని నరేంద్ర,కార్పొరేటర్లు లకావత్ సైదులు నాయక్,చామకూరి వెంకటనారాయణ, మలీదు వెంకటేశ్వరరావు, మాజి కౌన్సిలర్ పాలకుర్తి నాగేశ్వరరావు తదితర నాయకులు పాల్గొన్నారు.

# హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ జిల్లా వైస్ చైర్మన్‌గా మాచర్ల సాయికిరణ్ గౌడ్



**నిజామాబాద్ ప్రతినిధి, జూన్ 19 (నినాదం న్యూస్) :** సోషల్ జస్టిస్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ నిజామాబాద్ జిల్లా వైస్ చైర్మన్ గా మాచర్ల సాయికిరణ్ గౌడ్ నియామక మయ్యారు. సోషల్ జస్టిస్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ నేషనల్ చైర్మన్ డా.కొప్పుల విజయ్ కుమార్, నేషనల్ జనరల్ సెక్రెటరీ డా. గంప హనుమ గౌడ్, తెలంగాణ స్టేట్ జనరల్ సెక్రెటరీ నవీన్ కుమార్, తెలంగాణ స్టేట్‌సెక్రెటరీ బట్టి దత్తాద్రిగౌడ్,తెలంగాణ స్టేట్ లీగల్ అడ్వైజర్ రమేష్‌లు జిల్లా వైస్ చైర్మన్‌గా మాచర్ల సాయికిరణ్ గౌడ్‌కు నియామక పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో నిజామాబాద్ జిల్లా వర్కింగ్ కమిటీ చైర్మన్ రాజేంద్ర ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# యువతకు ప్రాధాన్యత ఇవ్వాలి

**జిల్లా యువజన కాంగ్రెస్ నాయకులు**



**నిజామాబాద్ ప్రతినిధి, జూన్ 19 (నినాదం న్యూస్) :** రాబోయే స్థానిక ఎన్నికల్లో యువతకు ప్రాధాన్యత ఇవ్వాలని జిల్లా యువజన కాంగ్రెస్ నాయకులు యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు విపుల్ గౌడ్, తూంపల్లి మహేందర్‌లు కోరారు. గురువారం నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో నిజామాబాద్ రూరల్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు తూంపల్లి మహేందర్ ఆధ్వర్యంలో నియోజవర్గ యూత్ కాంగ్రెస్ నాయకుల సమావేశం నిర్వహించారు.సమావేశానికి యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు విపుల్ గౌడ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.విపుల్ గౌడ్,తూంపల్లి మహేందర్ లు మాట్లాడుతూ ఎంపిటిసి, జడ్పిటిసి, సర్పంచ్ ఎన్నికల్లో యువతకు ప్రాధాన్యత ఇచ్చి,గెలిచేవిధంగా తోడ్పాటుపడాలన్నారు. నిజామాబాద్ జిల్లా కాంగ్రెస్ యువజన నాయకులు ప్రతిఒక్కరు గ్రామగ్రామాన వెళ్లి, స్థానిక ఎన్నికల ప్రచారం చేసి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించుకోవాలన్నారు. సమావేశంలో జిల్లా యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు కిరణ్ అనుపాల్,నిజామాబాద్ జనరల్ సెక్రెటరీఆకాశ్ రెడ్డి ,రూరల్ ఉపాధ్యక్షులు మోతే నవీన్ రెడ్డి ,ఎండి ఇర్ఫాన్ ,సొప్పరి వినోద్ ,రూరల్ జనరల్ సెక్రెటరీ పురుషోత్తం,నిజామాబాద్ రూరల్ యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు ఉపాధ్యక్షులు తూర్పు రాజేష్, నాడ్పుడా వెంకటేష్, సతీష్ రెడ్డి, దమా సుమన్, కాల్పోల్ వంశీ, మైలారం మధు, మొట్టల రాము, జీవన్ నాయక్, చౌకీ వెంకటేష్, రోహిత్ గౌడ్, కేతవత్ తిరుపతి, రవి నాయక్, సంజీవ్, సాగర్, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# రానున్న తరానికి కాబోయే ప్రధానమంత్రి రాహుల్ గాంధీ

**నిజామాబాద్ రూరల్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తూంపల్లి మహేందర్**



**నిజామాబాద్ ప్రతినిధి, జూన్ 19 (నినాదం న్యూస్) :** నిజామాబాద్ రూరల్ నియోజవర్గం ఎమ్మెల్యే భూపతిరెడ్డి ఆదేశాల మేరకు రూరల్ యువజన అధ్యక్షుడు తూంపల్లి మహేందర్ ఆధ్వర్యంలో రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు నగరంలోని నాల్కల్ రోడ్‌లో గల మానసిక వికలాంగుల ప్రత్యేక పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు విపుల్ గౌడ్, యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు మహేందర్‌లు సంయుక్తంగా మాట్లాడుతూ నిజామాబాద్ జిల్లా యువజన కాంగ్రెస్ పార్టీ తరపున రాహుల్ గాంధీకి జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ, రాబోయే తరానికి కాబోయే ప్రధానమంత్రి రాహుల్ గాంధీ అని అన్నారు. భారతదేశానికి స్వాతంత్రం కోసం గాంధీ కుటుంబం ప్రాణ త్యాగాలు చేసిందని, అలాగే దేశంలోని నిరుపేదల కోసం ఎన్నో సంక్షేమ పథకాలు కాంగ్రెస్ పార్టీ చేపట్టిందని వారు అన్నారు. రాహుల్ గాంధీ జన్మదిన వేడుక సందర్భంగా నిజామాబాద్ నగరంలోని న్యాల్కల్ రోడ్లో గల వికలాంగుల ప్రత్యేక పాఠశాలలో విద్యార్థులకు పండ్లు, పుస్తకాలు, పిల్లలు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు కిరణ్ అనుపాల్ ,నిజామాబాద్ జనరల్ సెక్రెటరీ ఆకాశ్ రెడ్డి ,రూరల్ ఉపాధ్యక్షులు మోతే నవీన్ రెడ్డి ,ఎండి ఇర్ఫాన్ ,సొప్పరి వినోద్ ,రూరల్ జనరల్ సెక్రెటరీ పురుషోత్తం,నిజామాబాద్ రూరల్ యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు ఉపాధ్యక్షులు తూర్పు రాజేష్, నడుకూడ వెంకటేష్, సతీష్ రెడ్డి, దమా సుమన్, కల్పోల్ వంశీ, మైలారం మధు, మొట్టల రాము, జీవన్ నాయక్, చౌకి వెంకటేష్, రోహిత్ గౌడ్, కేతవత్ తిరుపతి, రవి నాయక్, సంజీవ్, సాగర్, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# వన్యప్రాణులను వేటాడితే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదు

**రేగళ్ల రేంజర్ జస్వంత్ ప్రసాద్**



**ఆళ్లపల్లి జూన్ 19 నినాదం న్యూస్ ) :** మండల పరిధిలోని రేగళ్ల రేంజ్ పరిధిలోని బుసరాయి గ్రామానికి చెందిన లచ్చు వెంకటేష్ అనే వ్యక్తులకు వన్యప్రాణు లను వేటాడిన కేసులో నిందితులకు 45 రోజుల తరువాత రూ 20,000/- పూచీకత్తు పై ప్రతి సోమవారం రేంజ్ ఆఫీస్ నందు హాజరయ్యే ల షరతులతో కూడిన బెయిల్ మంజూరు చేయడం జరిగింది, గౌరవ జిల్లా జడ్జి గారికి అటవీశాఖ తరుపున ప్రత్యేక కృతజ్ఞతలు రేగళ్ల రేంజ్ అధికారి జశ్వంత్ ప్రసాద్ ఓ ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... వన్యప్రాణుల విషయంలో ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని, అటవీ రక్షణలో, వన్యప్రాణులసంరక్షణలో కట్టుబడి ఉన్నామని దీనికి ప్రజలు కూడా సహకరించాలని కోరారు.

# మణుగూరులో రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు

**కేకులు కట్ చేసి స్వీట్లు పంచుకున్న కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు**



**మణుగూరు జూన్ 19 (నినాదం న్యూస్):** కాంగ్రెస్ పార్టీ అగ్రనేత పార్లమెంటు ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ 55 వ జన్మదిన వేడుకలను గురువారం మణుగూరులో రేణుకా చౌదరి మహిళా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఘనంగానిర్వహించారు. రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలను కాంగ్రెస్ పార్టీ మాజీ జిల్లా ఉపాధ్యక్షులు గురజాల గోపి ఆధ్వర్యంలో కార్యాలయంలో కేకును కట్ చేసి స్వీట్లు పంచిపార్టీ కార్యకర్తలు ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గురజాల గోపి మాట్లాడుతూ దేశం కోసం ప్రాణాలు అర్పించిన ఇందిరాగాంధీ కుటుంబ సభ్యులు దేశం యావత్తు చిరస్మరణీ యంగా నిలిచి పోతారని ఆయన అన్నారు. రాహుల్ గాంధీ కాంగ్రెస్ పార్టీని ప్రగతి పదంలో నడిపించుటలో రాహుల్ గాంధీ ప్రధాన భూమిక పోషిస్తాడని ఆయన అన్నారు. ఇచ్చిన మాట కోసం ప్రాణాలు త్యాగాలు చేసి ప్రజాసేవకే అంకితమైన రాహుల్ గాంధీ కుటుంబం దేశం ఎన్నటికీ మర్చిపోదని ఆయన అన్నారు. కాశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు పాదయాత్ర నిర్వహించిదేశంలో ప్రజలు ఎదుర్కొంటున్న స్థితిగతులను స్వయంగా అర్థం చేసుకొని ప్రజా సేవకే అంకితమైన నాయకుడు రాహుల్ గాంధీని ఆయన అన్నారు. లోక్ సభలో ప్రతిపక్ష నేతగా ప్రధాన భూమికను పోషిస్తూ పాలక పార్టీలను ముప్పు తిప్పలు పెడుతున్న రాహుల్ గాంధీ చరిష్మా దేశంలో చిరస్థాయిగా నిలిచిపోతుంద న్నారు. తెలంగాణలోని కుల గణన చేపట్టి కులాలు వారిగా వర్గాల వారీగా ప్రజలకు రిజర్వేషన్ కల్పించడంలో తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో చేపట్టడం జరిగిందన్నారు.
పేద బడుగు వర్గాలకు సంక్షేమ పథకాలు అమలు చేసే విధంగా ముందస్తు ప్రణాళికను సిద్ధం చేసింది కూడా రాహుల్ గాంధీ అని అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ పార్టీ నాయకులు నూరుద్దీన్, మోహన్ రెడ్డి, షరీఫ్ మహిళా కాంగ్రెస్ కార్యకర్తలు సరోజినీ కోరి శ్యామల షబానా తదితరులు పాల్గొన్నారు.

# సన్నబియ్యం పథకంపై సునితారావు సంతోషం

**'సన్నబియ్యం'న్ని పరిశీలించిన రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు సునీతారావు**





**ఖమ్మం,జూన్ 19(నినాదం న్యూస్):** ఖమ్మం నగర పరిధిలోని స్థానిక 43 డివిజన్లో రేవంతన్న ప్రవేశపెట్టిన సన్న బియ్యం కార్యక్రమంలో భాగంగా గుంటి భవాని ఇంటి దగ్గర సన్న బియ్యం కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సన్న బియ్యం కార్యక్రమంతో పాటుగా రాహుల్ గాంధీ బర్త్ డే సందర్భంగా కేక్ కటింగ్ చేసి మహిళలకు భోజనాలు ఏర్పాటు చేశారు.కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ మహిళ అధ్యక్షులు సునీత రావు గారు మరియు ఖమ్మం జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షులు దొబ్బల సౌజన్య మాట్లాడుతూ పేద ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా ప్రతి పేద వాడు నాలుగు మెతుకులు నోట్లోకి వెళ్ళే విధంగా సన్నబియ్యం పథకాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రవేశపెట్టడం చాలా సంతోషంగా ఉందని వారు అన్నారు. అదేవిధంగా కాంగ్రెస్ ప్రభుత్వం పేద ప్రజలకు ఇలాంటి పథకాలు మరెన్నో పెట్టిందని అదేవిధంగా మహిళలకు ఉచితంగా తెలంగాణ మొత్తం బస్సులో తిరిగే అవకాశం రేవంత్ రెడ్డి ప్రభుత్వం కలిగించడం జరిగిందని తెలంగాణ మహిళా ప్రజల తరఫున ప్రత్యేక ధన్యవాదాలు ఈ సందర్భంగా తెలిపారు.కార్యక్రమంలో కొత్తగూడెం కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు దేవి ప్రసన్న, ఖమ్మం జిల్లా కాంగ్రెస్ మహిళా నాయకురాలు సుగుణగ నేలవేణి నస్సీమ, అన్నపూర్ణ జ్యోతి చంద్రిక తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా వరల్డ్ కిడ్నీ క్యాన్సర్ డే అవగాహన




**ఖమ్మం,జూన్ 19(నినాదం న్యూస్):** ఖమ్మంలో మొదటిసారిగా ఫ్రీ కాన్సర్ సెకండ్ ఒపీనియన్ క్లినిక్, EMI ఫెసిలిటీ, ఫీవర్ క్లినిక్ ప్రారంభించిన సాయిరామ్ హాస్పిటల్స్‌ముఖ్యఅతిధిగా హాజరైన ఖమ్మం GGH & ప్రభుత్వ వైద్య కళాశాల మెడికల్ సూపరిం టెండెంట్ డాక్టర్ ఎల్.కిరణ్ కుమార్‌అవగాహనా కార్యక్రమంలో పాల్గొన్న వందకు పైగా స్టూడెంట్స్‌జూన్ 19, 2025: ప్రపంచ కిడ్నీ క్యాన్సర్ దినోత్సవం సందర్భంగా సాయిరామ్ హాస్పిటల్స్ ప్రాంగణంలో కిడ్నీ క్యాన్సర్ అవగాహన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. కిడ్నీ క్యాన్సర్ గురించి ప్రజలలో అవగాహన కల్పించడం, ముందస్తు గుర్తింపును ప్రోత్సహించడం, రోగులు, వారి కుటుంబాలకు నిపుణుల సంప్రదింపుల ద్వారా మద్దతు అందించడం లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. డాక్టర్ సునీల్ కుమార్ జంగాలా ఆధ్వర్యంలో సాయిరామ్ హాస్పిటల్ వైద్య నిపుణులు, కిడ్నీ క్యాన్సర్ లక్షణాలు, ప్రమాద కారకాలు, నివారణ, చికిత్స గురించి సమాచారాన్ని అందించారు. ఖమ్మం GGH & ప్రభుత్వ వైద్య కళాశాల మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ ఎల్. కిరణ్ కుమార్ మాట్లాడుతూ "గత కాలంలో అంటువ్యాధులు చాలా ఎక్కువగా ఉండేవి, ఇప్పుడు అవి తగ్గుముఖం పట్టి, కాన్సర్ సంబంధిత వ్యాధులు ఎక్కువయ్యాయి, కాన్సర్ మహమ్మారిలా మారి ప్రాణాంతకం కాకముందే గుర్తించి చికిత్స పొందడం ఉత్తమం" అని అన్నారు. కార్యక్రమంలో డాక్టర్ సునీల్ కుమార్ జంగాల ఎం.డితోపాటు డాక్టర్ స్వాతి జంగాల చైర్మన్, శ్రీధర్ జంగాల – డైరెక్టర్, డాక్టర్ వెంకటేష్ సి.ఈ.ఓ, డాక్టర్ విజేష్ వర్మ నెఫ్రోలోజిస్ట్ డాక్టర్ వెంకటేష్ పున్న సర్జికల్ ఆంకాలజిస్ట్ డాక్టర్ త్రిశూల్ రెడ్డి జనరల్ ఫిజీషియన్ పాల్గొన్నారు.కార్యక్రమంలో భాగంగా ఖమ్మం లో మొట్టమొదటి సారిగా ఫ్రీ కాన్సర్ సెకండ్ ఒపీనియన్ క్లినిక్‌ను ప్రారంభించారు. ఎవరికైతే కాన్సర్ నిర్ధారణ పై సందేహాలు ఉంటె ఫ్రీ గా సాయి రామ్ హాస్పిటల్స్ కాన్సర్ సెకండ్ ఒపీనియన్ క్లినిక్ ని సందర్శించొచ్చు. వీటితో పాటు చికిత్స ఖర్చులను సులభమైన వాయిదాలలో చెల్లించే సౌకర్యం (EMI) అందుబాటు లోకి తీసుకొచ్చారు. ఇక రాబోయే వర్షాకాలంలో జ్వరాలు, ఇన్ఫెక్షన్ల నివారణ కోసం ప్రత్యేక ఫీవర్ క్లినిక్ కూడా అందుబాటులోకి తీసుకొచ్చారు.

# పల్లె దవాఖాన ద్వారా మెరుగైన వైద్య సేవలు అందించాలి

**-అంగన్వాడిలో పిల్లలకు బోధన పకడ్బందీగా జరగాలి**
**-పిల్లల ఎదుగుదలను ఎప్పటికప్పుడు మానిటరింగ్ చేయాలి**
**పల్లె దవాఖాన, అంగన్వాడీ సెంటర్‌లను తనిఖీ చేసిన కలెక్టర్**





**ఖమ్మం, జూన్19(నినాదం న్యూస్):** పల్లె దవాఖాన ద్వారా ప్రజలకు మెరుగైన వైద్య సేవలను అందించాలని కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. గురువారం కలెక్టర్, ఖమ్మం రూరల్ మండలం ఏదులా పురంలోని పల్లె దవాఖానా, అంగన్వాడీ సెంటర్ ను తనిఖీ చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి పల్లె దవాఖాన ద్వారా ప్రజలకు, గర్భిణీ స్త్రీలకు అందిస్తున్న వైద్య సేవలు,పల్లె దవాఖానలో ఔషధ వివ రాలను అడిగి తెలుసుకొని, పల్లె దవాఖానాలో బీపి చెక్ చేయించుకున్నారు. తనిఖీ సమయంలో ఏ.ఎన్.ఎం. సెలవులో ఉన్నారని ఆశాలు చెప్పగా,సెలవు విషయం డిఎం హెచ్‌ఓకు ఫోన్ ద్వారా అడిగి తెలుసుకున్నారు. గర్భిణీలకు టీకాలను సకాలంలో అందించాలని సూచించారు. దవాఖానాలో ఉన్న మందుల నిల్వలను పరిశీలించారు.అనంతరం జిల్లా కలెక్టర్ ఏదులాపురం అంగన్వాడీ కేంద్రాన్ని తనిఖీ చేశారు. పిల్లల అటెండెన్స్, స్టాఫ్ వివరాలను అడిగి తెలుసుకొని పిల్లలకు అందించే గుడ్లు, బాలామృతం స్టాక్ వివరాలను పరిశీలించారు. కోడి గుడ్లు నాణ్యత పరిశీలించి స్టాక్ తీసుకోవాలన్నారు. పిల్లల ఎదుగుదలను ఎప్పటి కప్పుడు మానిటరింగ్ చేయాలన్నారు.పాఠ్యపుస్తకాలు, ఏక రూప దుస్తులు వచ్చాయా అని అడిగి తెలుసుకున్నారు. ఈ తనిఖీ సమయంలో ఏదులాపురం మున్సిపల్ కమీషనర్ ఏ. శ్రీనివాస రెడ్డి, ఖమ్మం రూరల్ మండలం తహసీల్దార్ రాంప్రసాద్, పల్లె దవాఖాన ఆశాలు సి. హెచ్. జానమ్మ, వి.కళావతి, అంగన్వాడీ టీచర్ ఎం. దుర్గమ్మ, ఆయా తిరుపతమ్మ, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## 19న స్పోర్ట్స్ స్కూల్ సెలక్షన్



**మహాముత్తారం, జూన్ 18(నినాదం):** పాఠశాలలో మండల స్థాయి స్పోర్ట్స్ స్కూల్ ఎంపికలు నిర్వహిస్తున్నామని మండల విద్యాధికారి స్పోర్ట్స్ స్కూల్ ఎంపిక కన్వీనర్ మండల రవీందర్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు తెలంగాణ రాష్ట్రంలో ఉన్న హకీంపేట కరీంనగర్ ఆదిలాబాద్ క్రీడా పాఠశాలలో 4వ తరగతి అడ్మిషన్ కొరకు 1-09-2016 నుండి 31-08-2017 మధ్యలో జన్మించిన బాలబాలికలకు మహాముత్తారం ఉన్నత పాఠశాలలో ఎంపికలు జరుగుతాయని తెలిపారు క్రీడలో రాణించాలనుకునే వారికి ఒక సువర్ణ అవకాశంగా తీసుకోవాలని అన్నారు. ఈ క్రీడా పాఠశాలలో అడ్మిషన్లు ఎంపికలలో షటిల్ రన్ మెడిసిన్ బాల్ వర్టికల్ జంప్ 800 మీటర్స్ పరుగు ఫ్లెక్సిబిలిటీ టెస్ట్ స్టాండింగ్ బ్రాడ్ జంపు ఎత్తు బరువు విభాగాలలో పరీక్షలు నిర్వహించి ఎంపికలు చేస్తామన్నారు మండల స్థాయి క్రీడా పాఠశాలల ఎంపిక కోఆర్డినేటర్ ఫిజికల్ డైరెక్టర్ కొంకరా జ్యోతి మాట్లాడుతూ ఎంపికలో పాల్గొనే విద్యార్థులు జనన ధ్రువీకరణ పత్రాలు స్టడీ సర్టిఫికెట్లు తీసుకురావాలన్నారు. వివరాలకు 8499077089 నెంబర్ లో సంప్రదించాలన్నారు.

## సైనిక పాఠశాల ప్రవేశం కోసం ఎంపికలు



**చింతపల్లి, జూన్ 19( నినాదం న్యూస్ ) :**
రాష్ట్రంలోని హాఖీమ్ పేట, కరీంనగర్, ఆదిలాబాద్, లలో ఉన్న సైనిక పాఠశాలలో ప్రవేశం కోసం మండల కేంద్రంలోని డాక్టర్ అలుక జైహింద్ రెడ్డి ప్రభుత్వ జూనియర్ కళాశాలలోని మైదానంలో చిన్నారులకు ఎంపిక కార్యక్రమాన్ని నిర్వహించారు. సైనిక పాఠశాలలో నాలుగో తరగతిలో ప్రవేశం కోసం ఈ ఎంపిక పరీక్షలను మండల స్థాయిలో నిర్వహించారు.ఈ ఎంపిక పరీక్షలో పాల్గొన్న ఇరువురు విద్యార్థినీ, విద్యార్థులైన రిబా సమేరా, వజ్ర చైతన్య లకు 30 మీటర్ల ఫ్లయింగ్ స్టార్స్, 800 మీటర్ల పరుగు, షటిల్ రన్, వర్టికల్ జంప్, ఫ్లెక్సిబిలిటీ పరీక్ష, ఎత్తు బరువు, తదితర 9 విభాగాలలో 27 మార్కులకు గాను పరీక్ష నిర్వహించారు. ఇక్కడ ఎంపికైన విద్యార్థులు నల్లగొండలో ఎంపిక పరీక్షల్లో పాల్గొనాల్సి ఉంటుందని మండల విద్యాధికారి నీరుడు అంజయ్య తెలిపారు. ఈ ఎంపిక పరీక్షలు ఫిజికల్ డైరెక్టర్, దేవరకొండ డివిజన్ ఎస్ జి ఎఫ్. కార్యదర్శి సౌజన్య,ఫిజికల్ డైరెక్టర్లు ఎండి. తస్లీమ్, జంగిటి చంద్రయ్య, ఎండి. రెహనా, రవి, పి ఈ టి నాగలక్ష్మి లు నిర్వహించగా ఎండి.షఫీ, గోవింద్ శివ రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# బీసీ వాదానికి మద్దతివ్వకుంటే పుట్టగతులుండవ్

- బీసీ రిజర్వేషన్లు పెంచిన తరువాతే స్థానిక ఎన్నికలు నిర్వహించాలి
- బీసీ పొలిటికల్ జెఎసి స్టేట్ చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్



వనపర్తి ప్రతినిధి, జూన్ 19(నినాదం న్యూస్) దేశంలో నడుస్తున్న బీసీ వాదానికి రాజకీయ పార్టీలు మద్దతు ఇవ్వకుంటే భవిష్యత్తులో పుట్టగతులు ఉండవని బీసీ పొలిటికల్ జేఏసీ స్టేట్ చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్ పేర్కొన్నారు.గురువారం వనపర్తి జిల్లా కొత్తకోట మండల కేంద్రంలో బీసీ కులాల ఐక్యవేదిక కన్వీనర్ రాములు యాదవ్ ఆధ్వర్యంలో విద్య, ఉద్యోగ, స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని దీక్ష చేపట్టారు. ఈ దీక్షకు రాచాల యుగంధర్ గౌడ్ ముఖ్య అతిథిగా హాజరై దీక్షను ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గతంలో బీసీ నినాదం వచ్చినప్పుడల్లా అగ్రవర్ణ నాయకులు కుట్రలు పన్ని అణచివేయడం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు.ఇప్పుడు బీసీ ఉద్యమాన్ని అడ్డుకోవాలని ప్రయత్నిస్తే అధికారం లేకుండా చేసే రోజులు వచ్చాయన్నారు.42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని కాంగ్రెస్ పార్టీ హామీ ఇవ్వడంతోనే బీసీలు మొన్నటి అసెంబ్లీ ఎన్నికల్లో అధికారం కట్టబెట్టారని గుర్తు చేశారు.ఇచ్చిన హామీ మేరకు బీసీలకు 42శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్ర ప్రభుత్వానికి పంపామని ఊరుకుంటే సరిపోదని, బిల్లు పార్లమెంటులో ఆమోదం పొందేవరకు కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని కోరారు. స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధం కావాలని ఒకపక్క మంత్రులు చెప్తుండగా మరోపక్క రిజర్వేషన్లు లేకుండా ఎన్నికలు వస్తే మళ్లీ అధికారం అగ్ర కులాలదేనని బీసీలు భయాందోళన చెందుతున్నారన్నారు.ఇచ్చిన హామీ ప్రకారం 42 శాతం రిజర్వేషన్లు అమలు చేసి స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఓసీ హిందువులకు పది శాతం ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ కల్పించినట్లుగానే బీసీ హిందువులకు రిజర్వేషన్ ఎందుకు కల్పిస్తలేరని కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. సమగ్ర కులగణనకు ముందుకు వచ్చినట్లుగానే రిజర్వేషన్ బిల్లును ఆమోదించడానికి చర్యలు తీసుకోవాలని లేకుంటే ఉద్యమాలు చేయడానికి వెనుకాడేది లేదని స్పష్టం చేశారు.వివిధ రాజకీయ పార్టీల్లో ఉన్న బీసీ నాయకులారా మనకు వేదిక సిద్ధంగా ఉంది, మీరంతా కలిసి రావాలని కోరారు ఈ కార్యక్రమంలో బీసీ సమాజ్ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్ సాగర్, బీసీ పొలిటికల్ జెఎసి రాష్ట్ర కార్యదర్శి వివి గౌడ్, కొత్తకోట మండల అధ్యక్షులు అంజన్న యాదవ్, జిల్లా కార్యదర్శి బత్తుల జితేందర్, వనపర్తి పట్టణ అధ్యక్షుడు దేవర శివ, శ్రీరంగాపూర్ మండల అధ్యక్షుడు ధర్మేంద్ర సాగర్, ప్రధాన కార్యదర్శి అస్కని రమేష్, నాయకులు శ్యాంసుందర్ గౌడ్, బుచ్చన్న సాగర్, ఎస్పీ అనిల్ కుమార్, ప్రసాద్, వెంకటన్న గౌడ్, బాలకొండయ్య, సంధ్య శ్రీను, తిరుపతయ్య గౌడ్, రాములు, మేస్త్రి నాగరాజు తదితరులు పాల్గొన్నారు

### జిల్లా స్థాయికి ఎంపికైన
## స్పోర్ట్స్ స్కూల్ విద్యార్థులు



**డోర్నకల్/మరిపెడ జూన్ 19(నినాదం న్యూస్):**
మరిపెడ మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఈ నెల 19న మండలస్థాయిలో స్పోర్ట్స్ స్కూల్స్ ప్రవేశాలకు ఎంపిక పోటీలు జరిగాయని ఎంఈవో అనితా దేవి గురువారం తెలిపారు. 2025-26 విద్యాసంవత్సరంలో హకీంపేట, కరీంనగర్, ఆదిలాబాద్ లో ఉన్న స్పోర్ట్స్ స్కూల్స్ లో 4వ తరగతిలో ప్రవేశాలకు బాల, బాలికలకు ఎంపికలు జరిగాయి.ఈ పోటీలలో 20 మందిని ఎంపిక చేయనుండగా,హాజరైన 13 మందిని జిల్లా స్థాయికి ఎంపిక చేయడం జరిగింది.బాలుర లో ఎం.సాత్విక్ నాయక్,ఎం. రోషన్, పి. చిన్న, ఆర్. జై సాయినాథ్,ఏ. వీక్షిత్, కే. సంజయ్, పి. ప్రణీత్ కుమార్,బి. వర్షిత్, ఏ. ప్రేమ్ చంద్,బాలికలలో బి. శ్రావణి, బి. నందన,ఎం. అముక్తమాల్యద, బి. వర్షిత,బి. సాత్విక జిల్లా స్థాయికి ఎంపికయ్యారు.ఎంపికైన విద్యార్థులు 24 జూన్ జిల్లాస్థాయి పోటీలకు ఎన్టీఆర్ స్టేడియం మహబూబాబాద్ లో హాజరు కావలసి ఉంటుంది. కాబట్టి తల్లిదండ్రులు విద్యార్థులను తీసుకొని ఉదయము ఎనిమిది గంటల వరకు హాజరు కావాలని, విద్యార్థులతో పాటు వారి యొక్క సర్టిఫికెట్లను కూడా తీసుకొని రావాలి.కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు అనంతరావు, పాఠశాల స్టాప్ సెక్రెటరీ రామ్మోహన్ బయగాని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

### తెలంగాణ టీడీపీ మరిపెడ
## మండల నూతన కమిటీ ఎన్నిక



**డోర్నకల్/మరిపెడ జూన్ 19(నినాదం న్యూస్):**మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం కేంద్రంలోని స్థానిక హౌసింగ్ బోర్డ్ లో ఏర్పాటు చేసుకున్న సమావేశంలో నూతన కమిటీ ఏకగ్రీవ ఎన్నికలు జరిగింది.ఈ కార్యక్రమానికి రాష్ట్ర పరిశీలకులు సూతారపు వెంకటనారాయణ మరియు ముఖ్యఅతిథిగా టిడిపి పార్లమెంట్ అధ్యక్షులు కొండపల్లి రామచంద్రరావు డోర్నకల్ నియోజకవర్గ ఇన్చార్జి దరావతు వెంకటేష్ నాయక్ ఆధ్వర్యంలో నూతన కమిటీ ఏర్పటుకోవడం జరిగింది.మండల పార్టీ అధ్యక్షులుగా మామిడాల వెంకన్న,ఉపాధ్యక్షులుగా కందాల శ్రీనివాసగౌడ్,ప్రధాన కార్యదర్శిగా గండి సత్యనారాయణ గౌడ్, కార్యదర్శులు పెద్దపులి లింగయ్య,నా రెడ్డి దామోదర్ రెడ్డి,పొన్నం శ్రీకాంత్ గౌడ్,కార్యవర్గ సభ్యులుగా బర్మావత్ బాలాజీ,ఉబ్బనపల్లి కొండయ్య, నేతకాని దశరథ,సాయిలు పాల్గొన్నారు.టౌన్ అధ్యక్షులుగా మూడు విజయ్ కుమార్, ఉపాధ్యక్షులుగా గడ్డం నరేష్,ప్రధాన కార్యదర్శిగా గడ్డం వినోద, కార్యవర్గ సభ్యులుగా గుండగని ఉపేందర్ ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది..

# దివ్యాంగులకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం






- దివ్యాంగులు ప్రజాసేవలో బాగస్వాములు కావాలి
- ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (నినాదం):** దివ్యాంగులకు ప్రభుత్వం ఎల్లప్పుడు అండగా ఉంటుందని జయశంకర్ భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. గురువారం ఐడిఓసీ కార్యాలయంలోని సమావేశ మందిరంలో మహిళా, శిశు, దివ్యాంగుల, వయోవృద్ధుల సంక్షేమ శాఖ, అలింకో వారి సహాయంతో దివ్యాంగులకు సహాయ ఉపకరణముల పంపిణి శిభిరాన్ని ఆయన జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దివ్యాంగులు అన్ని రంగాలలో ముందుండాలని దివ్యాంగులకు అద్భుతమైన తెలివి తేటలు, ప్రతిభా పాటవాలు ఉంటాయని అన్నారు. ప్రభుత్వం ప్రవేశ పెట్టిన రాజీవ్ యువ వికాసం పథకంలో దివ్యాంగులకు ప్రత్యేక కోటా ఏర్పాటు చేసి వారిని ఆర్థికంగా బలపడేందుకు తోడ్పడుతామని అన్నారు. జైపాల్ రెడ్డి దివ్యాంగుడు అయినప్పటికి సుదీర్ఘ కాలం పాటు రాజకీయ నాయకుడుగా ప్రజలకు సేవలు అందించారని, అదే విధంగా లోకల్ బాడి ఎన్నికల్లో సైతం దివ్యాంగులు ప్రజాసేవలో భాగస్వాములు కావాలని ఆయన ఆకాంక్షించారు. అలింకో సంస్థ ద్వారా జిల్లా వ్యాప్తంగా 204 భూపాలపల్లి నియోజక వర్గంలో 154 దివ్యాంగులకు 21 రకాల వివిధ సహాయ ఉపకరణాలు అందించడం జరిగిందని ఆయన తెలిపారు. ఇందిరమ్మ అమృతం పథకం ద్వారా జిల్లాలో 8640 మంది 14 నుండి 18 సంవత్సరాల వయసు గల కిషోర బాలికలను గుర్తించి వారిని రక్త హీనత నుండి కాపాడి, సంపూర్ణ ఆరోగ్య వంతులుగా తయారు చేసేందుకు పల్లి పట్టీలు, మిల్లెట్ పట్టీలు, నెలకు రెండుసార్లు అందించనున్నట్లు తెలిపారు. మహిళల ఆరోగ్య పరిరక్షణలో భాగంగా ప్రభుత్వం ఇందిరమ్మ అమృతం కార్యక్రమాన్ని చేపట్టినట్లు ఆయన వివరించారు. అనంతరం దివ్యాంగులకు ఉప కరణాలు అందచేశారు.అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మీ, డిడబ్ల్యూఓ మల్లేశ్వరి, ఆలిం కో ప్రోస్టేటిక్ అండ్ ఆర్థోటిస్ట్ రష్మీ పాల్గొన్నారు

### ప్రభుత్వ పథకాలను
# గిరిజనులు సద్వినియోగించుకోవాలి

### డిటిడీఓ ఎస్ఆర్పి తెజావత్ గంగయ్య



.వరంగల్ జూన్ 19 (నినాదం న్యూస్ ) : గిరిజనుల సంక్షేమం కోసం కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలని డిటిడీఓ ఎస్ ఆర్ పి తెజావత్ గంగయ్య అన్నారు. కేంద్ర ప్రభుత్వ గిరిజన సంక్షేమశాఖ ఆదేశాల మేరకు వరంగల్ జిల్లా ఖానాపురం మండలం మంగళావారిపేట గ్రామపంచాయతీ కార్యాలయంలో ప్రధానమంత్రి జన జాతి ఆదివాసీ న్యాయ మహా అభియాన్ అవగాహన సదస్సు జరిగింది. ఈసందర్భంగా అయన మాట్లాడుతూ ఎస్ టి తెగలుకు చెందిన అదివాసీ ,గిరిజనులు తమ నివాస ప్రాంతాలలో అన్ని రకాల ధృవీకరణ పత్రాలు ,ప్రభుత్వ పథకాలు లబ్ధిపొందడానికి ఉద్దేశించి గిరిజన గ్రామాలలో సదస్సులు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఆధార్ కార్డు ,రేషన్ కార్డు ,నివాస ,కుల ధృవీకరణ పత్రాలు ,పిఎం మాతృవందనయోజన ,మిషన్ ఇంద్రధనుష్ ,ముద్రయోజన ,కిసాన్ క్రెడిట్ కార్డు ,ఆయుష్మాన్ భారత్ ,టిబి ముక్త అభియాన్ ,పిఎం జన్ ధన్ యోజన ,పీఎం విశ్వకర్మ యోజన, పిఎం కిసాన్ తదితర అంశాలపై గిరిజనులకు అవగాహన కల్పించారు. ఈసమావేశానికి మంగళావారిపేట పంచాయతీ కార్యదర్శి యుగెందర్ అధ్యక్షతన వహించగా , ఎఈఓ అంకూష్ ,లీడ్ బ్యాంగ్ ఉద్యోగి నరేష్ , ఆశాకార్యకర్తలు ,మాజీ ఎంపిటీసీ పూల్ సింగ్ ,గొంది నాగేశ్వర్ ,గిరిజన ఆదివాసీలు పాల్గొన్నారు.

## ప్రభుత్వ స్కూళ్లలో విద్యార్థుల సంఖ్య పెంచేందుకు కృషి

### జిల్లా విద్యాధికారి బొల్లారం బిక్షపతి



**నల్లగొండ ప్రతినిధి జూన్ 19 (నినాదం న్యూస్):** నల్గొండ జిల్లాలో ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్య పెంచేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని జిల్లా విద్యాధికారి బొల్లారం బిక్షపతి కోరారు. గురువారం స్థానికంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ నల్గొండ జిల్లాలో 1438 ప్రభుత్వ పాఠశాలలు ఉన్నాయని అందులో 229 హై స్కూల్ పాఠశాలలు ఉన్నాయని 117 అప్పర్ ప్రైమరీ స్కూల్స్ 1100 పైగా ప్రైమరీ స్కూల్స్ ఉన్నాయని తెలిపారు. కేజీబీవీ 27 మోడల్ స్కూల్ 17 యు ఆర్ ఎస్ ఒకటి పాఠశాలలో ఉన్నాయని చెప్పారు. ఇప్పటివరకు 69 వేల మంది విద్యార్థులు అడ్మిషన్లు పొందాలని తెలిపారు. ఆగస్టు 31 నాటికి అడ్మిషన్ గడువు ముగిస్తుందని అప్పటి లోగా పాఠశాలలో విద్యార్థుల సంఖ్య పెంచేందు పాఠశాలలో చేస్తామన్నారు. గతంలో కంటే ఈ సంవత్సరం విద్యార్థుల సంఖ్య పెరిగే విధంగా అన్ని చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. ఇప్పటికే బడిబాట కార్యక్రమం ద్వారా ఇంటింటికి తిరుగుతూ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులను చేర్పించాలని తల్లిదండ్రులను ప్రోత్సహిస్తున్నామని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలో అర్హత కలిగిన ఉపాధ్యాయులు ఉంటారని ఉచిత పుస్తకాలు యూనిఫామ్ మధ్యాహ్న భోజనం అందించబడుతుందని నాణ్యమైన గుణాత్మక విద్య ప్రభుత్వ పాఠశాలలను అదుతుందని తల్లిదండ్రులకు వివరించి ప్రోత్సహిస్తున్నట్లు తెలిపారు. 100% పుస్తకాలు, ఒక చెత్త యూనిఫాం విద్యార్థులకు అందజేశామని తెలిపారు. జిల్లాలో పర్మిషన్ లేని పాఠశాలలపై చర్యలు తీసుకున్నందుకు ఇప్పటికి నోటీసులు జారీ చేశామని సమాధానాలు సంతృప్తికరంగా లేకపోతే చర్యలు తీసుకుంటామన్నారు. అనుమతులు లేకుండా పాఠశాలలో నడపకూడదని సూచించారు. అనుమతులు ఒక పేరులా పాఠశాలలో మరో పేరు మీద కొనసాగితే కఠినంగా చర్యలు తీసుకుంటామన్నారు. విద్యార్థులేని పాఠశాలలను 24వ గుర్తించామని వాటిని మూసివేసామని ప్రస్తుత విద్యా సంవత్సరంలో పది పాఠశాలలను తిరిగి పున: ప్రారంభించినట్లు తెలిపారు. జిల్లాలలో 24 ప్రాథమిక పాఠశాలలో ప్రీ ప్రైమరీ విద్యా బోధన అందిస్తున్నామని తెలిపారు. మరిన్ని పాఠశాలలలో ఫ్రీ ప్రైమరీ కొనసాగించేందుకు ఉన్నత అధికారులకు ప్రతిపాదన చేశామన్నారు. ఆయన వెంట ఎంఈఓ బాలు నాయక్ ఉన్నారు.

## మృతుడి కుటుంబానికి మిత్రుల ఆర్థిక సాయం



**భూపాలపల్లి, జూన్ 19 (నినాదం న్యూస్):** భూపాలపల్లి పట్టణంలో నీ సుభాష్ కాలనీకి చెందిన పులిగంటి రమేష్ గత వారం క్రితం గుండెపోటుతో కాలము గురువారం భూపాలపల్లి పట్టణానికి చెందిన పూర్వ పాఠశాల రాహుల్ విద్యానికేతన్ కు చెందిన తోటి మిత్రులు, పాఠశాల ప్రధానోపాధ్యా యులు లట్ట రాజబాబు, ఉపాధ్యాయులు. లట్ట వెంకటేష్, మేడ వెంకటస్వామి. మృతుడి చిత్రపటానికి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మిత్రులు మొదటి కుటుంబ సభ్యులకు రూ. 25 వేల తో పాటు 50 కిలోల బియ్యం ఇతర నిత్యవసర సరుకులు అందించారు.కుటుంబ పెద్దను కోల్పోయిన కుటుంబానికి అండగా ఉంటామని ఈ సందర్భంగా మిత్రులు తెలిపారు.ఈ కార్యక్రమంలో మిత్రులు దుంద్రా.కుమార్ యాదవ్, గాదం రాజు, అల్లెపు సతీష్, చెక్క గోపి. నాన్డి కమలాకర్, బి కొండ నరేందర్, ఏలుగుల సురేష్ , బొల్లం నరేష్, పూల్యాల తిరుపతి, ఎలకంటి విజయ్, కాలనీ వాసులు కొడపాక శంకర్, రఘుపతి తదితరులు పాల్గొన్నారు.

# భవిత కేంద్రాలకు ప్రత్యేక నిధులు కేటాయిస్తాం



**నల్లగొండ ప్రతినిధి జూన్19( నినాదం న్యూస్) :**
భవిత కేంద్రాల్లో ప్రత్యేక అవసరాలు ఉన్న పిల్లలందరినీ నమోదు చేయాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి కోరారు. గురువారం ఆమె నల్గొండ జిల్లా, మిర్యాలగూడ పట్టణంలో ఏర్పాటు చేసిన భవిత కేంద్రాన్ని మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్ తో కలిసి ప్రారంభించారు మీడియా ప్రతినిధులతో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ , భవిత కేంద్రాల ద్వారా వీరికి కృత్యాధార పద్ధతులలో విద్యను అందించడం జరుగుతుందని, అంతేకాక వారి మానసిక పరమైన లోపాలను సరిదిద్దేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ప్రత్యేక అవసరాలు ఉన్న పిల్లలకు తదుపరి విడతలో విద్యాశాఖ ద్వారా పెన్షన్లు ఇచ్చేందుకు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపిస్తామని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ తెలిపారు. మిర్యాలగూడ పట్టణంలో భవిత కేంద్రాన్ని అందంగా తీర్చిదిద్దడం పట్ల మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్,విద్యాశాఖ అధికారులను ఆమె అభినందించారు. జిల్లా కలెక్టర్ వెంట మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్, డీఈఓ బిక్షపతి , మున్సిపల్ ఎండి యూసుఫ్. ఎంపీడీవో శేషగిరి శర్మ. ఎంఈఓ బాలు నాయక్ ఠాగూర్ రామకృష్ణ అధికారులు, తదితరులు పాల్గొన్నారు

### సీజనల్ వ్యాధుల పట్ల
## వైద్య ఆరోగ్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలి

**-కలెక్టర్ ఇలా త్రిపాటి**



**నల్లగొండ ప్రతినిధి జూన్19( నినాదం న్యూస్)** సీజనల్ వ్యాధుల పట్ల వైద్య ఆరోగ్య కేంద్రాలలో డాక్టర్లు, సిబ్బంది ఎల్లప్పుడు ప్రజలకు అందుబాటులో ఉండాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు.గురువారం ఆమె నల్గొండ జిల్లా, దామరచర్ల ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఆస్పత్రిలోని ఓపి రిజిస్టర్ ,ఇతర రిజిస్టర్ ను,మందుల స్టాక్ ను పరిశీలించారు. డాక్టర్లతో మాట్లాడుతూ సమయం ప్రకారం డాక్టర్లు, సిబ్బంది విధులకు హాజరు కావాలని ,ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలని ,ముఖ్యంగా వైద్యం కోసం వచ్చిన రోగులను వెంటనే ఆస్పత్రిలో చేర్చుకొని వైద్యం అందించాలని , కేసులు సీరియస్గా ఉన్నప్పుడు మాత్రమే నల్గొండ ప్రభుత్వాసుపత్రికి లేదా ఇతర ఆసుపత్రులకు రెఫెర్ చేయాలని చెప్పారు. అంతకుముందు జిల్లా కలెక్టర్ కస్తుర్బా గాంధీ బాలిక విద్యాలయాన్ని తనిఖీ చేసి విద్యార్థినులతో ముఖాముఖి మాట్లాడారు. ఈ సందర్భంగా కె జి బి వి పరిసరాలు, టాయిలెట్స్ అన్నింటిని తిరిగి పారిశుధ్యాన్ని పరిశీలించారు. మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్ ,మండల ప్రత్యేక అధికారి, జిల్లా సహకార అధికారి పత్యా నాయక్, జిల్లా విద్యాశాఖ అధికారి బిక్షపతి, ఇతర అధికారులు, తదితరులు ఉన్నారు.

# ప్రైవేటుకు ధీటుగా ప్రభుత్వ బడుల్లో విద్య



మహాముత్తారం, జూన్ 19(నినాదం న్యూస్): ప్రైవేటుకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య అందుతుందని ములుగుపల్లి కాంప్లెక్స్ హెచ్ఎం దాసరి రాజేంద్రప్రసాద్ అన్నారు. మహాముత్తారం మండలం వజినేపల్లి ప్రాథమిక పాఠశాలలో పాఠశాల హెచ్ఎం వెల్దండి హనుమంతు ఆధ్వర్యంలో విద్యార్థులకు టై బెల్ట్ బ్యాడ్జెస్‌లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లోనూ డ్రెస్ కోడ్ ఆకర్షనీయంగా ఉండాలనే సదుద్దేశంతో టై,బెల్ట్స్ పంపిణీ చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ప్రభుత్వం అందించే ఉచిత పాఠ్య పుస్తకాలు, యూనిఫామ్స్, రుచికరమైన మధ్యాహ్న భోజనం వినియోగించుకొని శ్రద్ధగా చదివి విద్యావంతులు కావాలని ఆయన కోరారు. బడి ఈడు పిల్లలందరిని ప్రభుత్వ పాఠశాలలో చేర్పించి ప్రభుత్వ బడులను బలోపేతం చేయాలనీ పిలుపునిచ్చారు. పీఆర్టీయూ టీఎస్ మండల అధ్యక్షులు భూక్య రవినాయక్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు హనుమంతు, ఉపాధ్యాయులు రాచపల్లి. రాజేంద్రప్రసాద్, పీఈటీ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఓపెన్ టెన్త్, ఇంటర్ అడ్మిషన్లు ప్రారంభం

**కోదాడ,జూన్ 19 (నినాదం న్యూస్):** తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ ఆధ్వర్యంలో క ఓపెన్ టెన్త్, ఇంటర్ అడ్మిషన్ల 2025బి2026 విద్యా సంవత్సరం నికి అడ్మిషన్లు ప్రారంభం అని లక్ష్య డిస్టెన్స్ ఎడ్యుకేషన్ అకాడెమి కో ఆర్డినేటర్ అనంతుల సతీష్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. చదువు మధ్యలో మానివేసినవారు పదవ తరగతికి దరఖాస్తు చేసుకోవచ్చని, పది పాసైన వారు ఇంటర్ ఒక్క సంవత్సరంలో పూర్తి చేసుకునే అవకాశం వున్నదని చెప్పారు. ఈ అవకాశం మళ్ళీ రాదని వెంటనే అడ్మిషన్ తీసుకోవాలని వారు కోరారు. ఇంటర్ లో గ్రూప్స్ ఎంపీసీ బైపిసి, సైన్స్, ఆర్ట్స్ ఇంగ్లీషు, తెలుగు మీడియం ఉర్దూ లలో అడ్మిషన్లు పొందవచ్చును పదవ తరగతి కి రాయడం చదవడం వచ్చి పద్నాలుగు సంవత్సరాలు నిండిన వారు పదవ తరగతి పూర్తి చేసుకునే అవకాశం కలదు అని అన్నారు. రెగ్యులర్ టెన్త్, ఇంటర్ విద్యార్థులు పెయిల్ అయిన సబ్జెక్టులు ఓపెన్ లో రాసుకునే కలదు అన్నారు. అడ్మిషన్లు కి వివరాలకు 9542107771, 7981528312 ను కోరారు.

## ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు



**నాచారం, జూన్19 (నినాదం న్యూస్) :** కాంగ్రెస్ పార్టీ అధినేత పేద ప్రజల నాయకుడు, యువకుల ఆరాధ్య నాయకుడు పార్లమెంటు ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ జన్మదినం సందర్భంగా చర్లపల్లి డివిజన్ కార్పొరేటర్, స్టాండింగ్ కమిటీ సభ్యురాలు బొంతు శ్రీదేవి యాదవ్ ఆధ్వర్యంలో రెడ్డి కాలనీ పార్టీ ఆఫీస్ దగ్గర కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చర్లపల్లి డివిజన్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, మహిళా నాయకులు, విద్యార్థి నాయకులు, కాంగ్రెస్ పార్టీ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు మౌలిక వసతులు కల్పించడమే లక్ష్యం : ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు



**కుత్బుల్లాపూర్, జూన్19 (నినాదం న్యూస్) :** ప్రతి కాలనీలో ప్రజలకు కావాల్సిన మౌలిక వసతులు కల్పించడమే లక్ష్యమని ఎమ్మెల్సీ శంబిపూర్ రాజు తెలిపారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ శంభీపూర్ లోని కార్యాలయంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి చెందిన తాజా మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, యువకులు, వివిధ కాలనీల సభ్యులు, యాదవ సంఘ సభ్యులు మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు,ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు ను కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పలు సమస్యలు పరిష్కరించాలని విన్నవించారు. అందుకు ఎమ్మెల్సీ సానుకూలంగా స్పందించి ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామని తెలిపారు. పలు ప్రాంతాల్లో జరగబోయే శుభకార్యక్రమాల వేడుకల్లో పాల్గొనాలని పలువురు ఆహ్వాన పత్రికలను అందజేశారు.

## రాబోయే తరానికి 'రాహుల్ గాంధీ' దిక్సూచి

- **జిల్లా కార్యాలయంలో రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు**
- **పాల్గొన్న రంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు జ్యోతి భీమ్ భరత్**



**చేవెళ్ల జూన్ 19(నినాదం న్యూస్):** రాబోయే తరానికి రాహుల్ గాంధీ దిక్సూచి అని దేశంలోని సమస్యలపై ప్రభుత్వాన్ని నిలదీస్తూ ప్రజల పక్షాన నిలబడుతున్న ఏకైక నాయకుడు రాహుల్ గాంధీ అని రంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు జ్యోతిభీమ్ భరత్ అన్నారు.ఏఐసీసీ అగ్ర నాయకుడు, ఎంపీ రాహుల్ గాంధీ జన్మదిన పురస్కరించుకుని జిల్లా పార్టీ కార్యాలయంలో గురువారం మహిళ నాయకులు ఏర్పాటు చేసిన జన్మదిన వేడుకల్లో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా బాణాసంచా కాల్చి, కేక్ కట్ చేసి మిఠాయిలు పంచారు. అనంతరం జ్యోతి భీమ్ భరత్ మాట్లాడుతూ భారతదేశ భవిష్యత్ ఆశాజ్యోతి, త్యాగాల కుటుంబాల నుంచి వచ్చిన నాయకుడు రాహుల్ గాంధీ అని కొనియాడారు. కార్యక్రమంలో నియోజకవర్గ, మండలాల మహిళ నేతలు పాల్గొన్నారు.

## రేపటి తరానికి మార్గదర్శకులు రాహుల్ గాంధీ : జగదీశ్వర్ గౌడ్



**శేరిలింగంపల్లి, ప్రతినిధి, (నినాదం న్యూస్) :** నిన్నటి త్యాగాలకు వారసుడు, రేపటి తరానికి మార్గదర్శకులు రాహుల్ గాంధీ అని, గాంధీ కుటుంబం దేశానికి చేసిన నిరుపమాన సేవలు నాటితరం నాయకులే కాదు నేటి తరం నాయకులకు కూడా స్ఫూర్తిదాయకమని జగదీశ్వర్ గౌడ్ పేర్కొన్నారు. గురువారం చందానగర్ డివిజన్ నందు శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి, టిపిసిసి ప్రధాన కార్యదర్శ జగదీశ్వర్ గౌడ్ నేతృత్వంలో రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి, జిహెచ్ఎంసీ కార్మికులకు పండ్లు పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ దేశానికి చేసిన సేవలు మరువలేనివని, భారతదేశపు కీర్తిని నలుమూలల చాటి చెప్పిన ఉక్కు మహిళ ఇందిరా గాంధీ అని అన్నారు. ఇందిరా గాంధీ మనవాడిగా, వ్యక్తిగత జీవితంలో ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కొని దేశాన్ని ఐటి రంగంలో ఎంతో అభివృద్ధి చేసిన నేత రాజీవ్ గాంధీ బిడ్డగా దేశ చరిత్రలో చిరస్థాయిగా నిలిచారని గుర్తు చేశారు. తెలంగాణలోని మారుమూల పల్లెల్లో పేదలకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేసి నిలువ నీడనిచ్చిన పార్టీ కాంగ్రెస్ పార్టీ అని తెలిపారు. ఇందిరమ్మ రాజ్యమే లక్ష్యంగా రేవంతన్న నాయకత్వంలో రాష్ట్ర మంత్రివర్గం తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి కృషి చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర లేబర్ సెల్ ఉపాధ్యక్షులు నల్ల సంజీవ రెడ్డి, కార్డినేటర్ రఘునందహన్ రెడ్డి, మరబోయిన అనిల్ కుమార్ యాదవ్, రఘుపతి రెడ్డి,వీరేందర్ గౌడ్, డివిజన్ అధ్యక్షులు అలీ, మరెలా శ్రీనివాస్, బాప్పక యాదగిరి, విద్య కల్పన ఏకాంత్ గౌడ్, మన్నెపల్లి సాంబశివ రావు, యాలమంచి ఉదయ్, రవి, డివిజన్ అధ్యక్షులు, శేరిలింగంపల్లి నియోజకవర్గం నాయకులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, యూత్ కాంగ్రెస్ నాయకులు, మహిళా కాంగ్రెస్ నాయకులు, డిసిసి నాయకులు, సేవాదళ్ నాయకులు మహిళలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు అండగా చైర్మన్ వెంకటేష్

**మహేశ్వరం, జూన్ 19 (నినాదం న్యూస్) :** తండ్రి లేని ముగ్గురు విద్యార్థులకు చదువుకోడానికి అండగా నిలిచిన ఉప్పల చారలబుల్ ట్రస్ట్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ కల్వకుర్తి నియోజకవర్గం తలకొండపల్లి మండలం కోరంతకుంట తండ నిరుపేద కుటుంబానికి చెందిన చరణ్ నాయక్ ( 9వ తరగతి) చింటు(10 వ తరగతి) అనే విద్యార్థులను ఇద్దరి అన్నదమ్ములకు తండ్రి లేకపోవడంతో చదివించే బాధ్యతను ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ద్వారా తలకొండపల్లి జెడ్పీటిసి, ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ శ్రీ ఉప్పల వెంకటేష్ 8వ, 9వ తరగతి గత సంవత్సరం కూడా చదివించడం జరిగింది విద్యార్థుల కుటుంబంలో ఆర్థిక ఇబ్బందుల దృష్ట్యా ఈ సంవత్సరం కూడా పై చదువుల కొరకు వారిని ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఆమనగల్ ప్రజ్ఞ స్కూల్లో ఉప్పల వెంకటేష్ గారు చదివిస్తున్నారు. కల్వకుర్తి మండలం తిమ్మరాజు పల్లి గ్రామం చెందిన కే ప్రశాంత్ 9వ తరగతి ఎస్టీ లారేట్ స్కూల్ తండ్రి లేని ముగ్గురు విద్యార్థులని ఈ సంవత్సరం కూడా బాధ్యత తీసుకొని ఉప్పల చారిటబుల్ ట్రస్టు చదివించడం జరిగింది విద్యార్థుల కుటుంబ సభ్యులు ఉప్పల వెంకటేష్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.



## ఆదర్శ పాఠశాలగా బొల్లారం ఉన్నత పాఠశాల

- **ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి**
- **అదనపు తరగతి గదుల ప్రారంభోత్సవం**



**జిన్నారం/ పటాన్ చెరు జూన్ 29 (నినాదం న్యూస్):** శరవేగంగా అభివృద్ధి చెందుతున్న బొల్లారం మున్సిపల్ పరిధిలో పెరుగుతున్న విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా జిల్లా పరిషత్, మండల పరిషత్ పాఠశాలలలో అదనపు తరగతులు నిర్మించడంతో పాటు అన్ని రకాల మౌలిక వసతులు కల్పిస్తూ ఆదర్శ పాఠశాలగా తీర్చిదిద్దుతున్నామని పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. గురువారం బొల్లారం మున్సిపాలిటీలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో 37 లక్షల 50 వేల రూపాయల అంచనా వ్యయంతో నిర్మించిన అదనపు తరగతులను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. బొల్లారం మున్సిపాలిటీలో దేశంలోని వివిధ రాష్ట్రాల ప్రజలు స్థానిక పరిశ్రమలలో పనిచేస్తూ జీవనం కొనసాగిస్తున్నారని తెలిపారు. వీరి పిల్లలకు కార్పొరేట్ విద్యను అందించాలన్న లక్ష్యంతో బొల్లారం జిల్లా పరిషత్ మరియు మండల పరిషత్ పాఠశాలలను ఆధునీకరించామని తెలిపారు. విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా అదనపు తరగతి గదులు నిర్మించడంతోపాటు మౌలిక వసతులు కల్పించామని పేర్కొన్నారు. 25 లక్షల రూపాయల సిఎస్ఆర్ నిధులతో ప్రతి తరగతికి పెయింటింగ్, ఫ్లోరింగ్ తో పాటు రంగురంగుల బొమ్మలు, వివిధ శాస్త్రవేత్తల చిత్రాలు వేయించడం జరిగిందని తెలిపారు. విద్యార్థుల సౌకర్యార్థం పాఠశాల ఆవరణలో గల క్రీడా ప్రాంగణాన్ని సైతం ఆధునికరిస్తున్నామని తెలిపారు. వాలీబాల్, బ్యాడ్మింటన్, కోకో, కబడ్డీ కోర్టులను సైతం ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ప్రస్తుతం ఉన్నత పాఠశాలలో 975 మంది, ప్రాథమిక పాఠశాలలో 250 మంది విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారని తెలిపారు. రాబోయే రోజుల్లో పాఠశాలను మరింత అభివృద్ధి పరుస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ మధుసూదన్ రెడ్డి, ఎంపీడీవో అరుణ, మాజీ జెడ్పిటిసి బాల్ రెడ్డి, సీనియర్ నాయకులు చంద్రా రెడ్డి, హనుమంత్ రెడ్డి, అనిల్ రెడ్డి, మాజీ ప్రజా ప్రతినిధులు, పాఠశాల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు, పాల్గొన్నారు.

## రోడ్డు నిర్మాణంలో నాణ్యత పాటించాలి

- **కార్పొరేటర్ శాంతి సాయిజెన్ శేఖర్**



**నాచారం, జూన్ 19 ( నినాదం న్యూస్ ) :** రోడ్డు నిర్మాణంలో నాణ్యత పాటించాలి అని కార్పొరేటర్ శాంతి సాయి జెన్ శేఖర్ తెలిపారు. 35 లక్షల రూపాయల వ్యయంతో నాచారం డివిజన్ రాఘవేంద్ర నగర్ లో నిర్మిస్తున్న నూతన సిమెంటు రోడ్డు నిర్మాణ పనులను కార్పొరేటర్ అధికారులతో కలిసి పరిశీలించారు. నాచారంలో దాదాపుగా అన్ని ప్రాంతాలలో భూగర్భ డ్రైనేజీ సమస్యలు పరిష్కరించి సిమెంట్ రోడ్లు వేయిస్తున్నామని కార్పొరేటర్ తెలియజేశారు. తొందర్లోనే మిగిలిన అన్ని ప్రాంతాలలో భూగర్భ డ్రైనేజీ పనులు సిమెంటు రోడ్డు నిర్మాణ పనులు చేపడతామని కార్పొరేటర్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏఈ వినీత్, బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయ కులు సాయిజెన్ శేఖర్, బీఆర్ఎస్ పార్టీ నాయకులు విఠల్ యాదవ్, తోట ప్రభావతి, కట్ట బుచ్చన్న గౌడ్, అశోక్, నరసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రైతు భరోసా నిధులను తక్షణమే విడుదల చేయండి

- **మంత్రి తుమ్మలకు విజ్ఞప్తి చేసిన కాటా శ్రీనివాస్ గౌడ్**
- **ప్రతి రైతుకు రైతు భరోసా అందించే వరకు అండగా ఉంటాం**

**జిన్నారం/ పటాన్ చెరు జూన్ 19 (నినాదం న్యూస్) :** వ్యవసాయాన్ని నమ్ముకొని జీవనం కొనసాగిస్తున్న రైతులకు ఆర్థిక భరోసా కల్పిస్తూ రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న రైతు భరోసా నిధులు పటాన్‌చెరు నియోజకవర్గంలోని రైతులకు జమ కాకపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని.. తక్షణమే నిధులు విడుదల చేసేలా చర్యలు తీసుకోవాలని కోరుతూ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుని పటాన్‌చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కాటా శ్రీనివాస్ గౌడ్ కలిసి వినతి పత్రం అందచేశారు మూడు రోజుల క్రితం రాష్ట్రవ్యాప్తంగా రైతులందరికీ రైతు భరోసా నిధులు విడుదల చేస్తూ ప్రభుత్వం ఆదేశాలు ప్రకటించిన నేపథ్యంలో.. పటాన్చెరు నియోజకవర్గ పరిధిలోని 27,120 మంది రైతులకు నిధులు జమ కాలేదన్న విషయం తెలియడంతో.. గురువారం ఉదయం మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ని కలిసి రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను తెలియజేశారు.. రైతు భరోసా నిధులు జమ కాకపోవడంతో వ్యవసాయ పనులు ప్రారంభించడం కష్టతరంగా మారిందని తెలిపారు. నియోజకవర్గ పరిధిలో ఐదు మండలాలు ఉండగా.. కేవలం గుమ్మడిదల మండల రైతులకు మాత్రమే నిధులు జమ అయ్యాయని తెలిపారు. మిగిలిన రామచంద్రపురం, అమీన్పూర్, పటాన్చెరు, జిన్నారం మండలాల పరిధిలోని 27,120 మంది రైతులు 43,302 ఎకరాల్లో వ్యవసాయం సాగు చేస్తున్నారని.. వీరందరికీ తొలి విడత రైతు భరోసా ద్వారా 12 కోట్ల 99 లక్షల రూపాయలు నిధులు విడుదల కావలసి ఉందని తెలిపారు. ఇందుకు సానుకూలంగా స్పందించిన మంత్రి తుమ్మల.. అతి త్వరలో రైతులందరికీ రైతు భరోసా నిధులు అందజేస్తామని హామీ ఇచ్చారని కాట శ్రీనివాస్ గౌడ్ తెలిపారు.. ఈ అంశంలో రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని.. అర్హులైన ప్రతి రైతుకు రైతు భరోసా అందించే వరకు తాను అండగా ఉంటానని పటాన్చెరు రైతాంగానికి కాటా శ్రీనివాస్ గౌడ్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో శ్రీకాంత్ రెడ్డి, వడ్డే కృష్ణ, సుధాకర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



## నూతన కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన నియోజకవర్గ ఇన్‌చార్జి



**కుత్బుల్లాపూర్, జూన్19 (నినాదం న్యూస్) :** మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా నూతన కలెక్టర్ గా మను చౌదరి నియమితులై బాధ్యతలు తీసుకున్న సందర్భంగా గురువారం మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి ఆద్వర్యంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్ప గుచ్ఛని అందజేసి శుభాకాంక్షలు తెలియజేసిన కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కోలన్ హన్మంత్ రెడ్డి. ఈ కార్యక్రమంలో మేడ్చల్ మాజీ ఎమ్మెల్యే. సుధీర్ రెడ్డి, కూకట్పల్లి నియోజకవర్గ ఇంచార్జి బండి రమేష్, మేడ్చల్ నియోజకవర్గ ఇంచార్జి వజ్రేష్ యాదవ్, ఉప్పల్ నియోజకవర్గ ఇంచార్జి పరమేష్ రెడ్డి, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి నర్సారెడ్డి భూపతి రెడ్డి, మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా గ్రంధాలయ చైర్మన్ బొంగునూరి శ్రీనివాస్ రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు సిద్దనోల్ల సంజీవ రెడ్డి పాల్గొన్నారు.

## లైఫ్‌లైన్ తులసి హాస్పిటల్‌లో ఇద్దరు సోదరీమణులకు ఒకే రోజు బేరియాట్రిక్ సర్జరీ





**కాప్రా, జూన్19 (నినాదం న్యూస్):** సమగ్ర వైద్య సేవలను అందించడంలో ప్రసిద్ధి చెందిన లైఫ్ లైన్ తులసి హాస్పటల్ ఒక సంచలనాత్మక విజయం సాధించారు . ఒకేరోజు ఇద్దరు విదేశీ సోదరీమణులకు బేరియాట్రిక్ శస్త్ర చికిత్సను విజయవంతంగా నిర్వహించారు. తద్వారా వారికి ఆరోగ్యం శక్తికి కొత్త మార్గాన్ని అందించింది .36, 29 సంవత్సరాల గల ఈ సోదరిమణులు ఒకరు 106.6 కిలోలు మరొకరు 91.8 కిలోల బరువు కలిగి ఉన్నారు. అనారోగ్యకరమైన ఉపకాయం కారణంగా తీవ్రమైన ఆరోగ్య సమస్యలను సవాళ్లను ఎదుర్కొంటున్నారు. హాస్పిటల్ చైర్మన్ చీఫ్ సర్జన్ డాక్టర్ జెఎస్ రాజ్ కుమార్, బారియాటరిక్ సర్జన్ జాయింట్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ అనిరుద్ రాజ్ కుమార్ సారథ్యంలో ఈ శస్త్ర చికిత్స మంగళవారం ఎటువంటి సమస్యలు లేకుండా పూర్తి అయ్యాయి. ఈ మైలురాయి సాధించడం గురించి డాక్టర్ జె ఎస్ రాజ్ కుమార్ మాట్లాడుతూ ఉభకాయానికి ఆలస్యం చేయకుండా చికిత్స చేయాలని ఇది ఆకస్మిక గుండెపోటు అధిక రక్తపోటు మూత్రపిండాల వ్యాధులు ఇతర ప్రాణాంతక పరిస్థితులకు దారితీసి ఒక టైం బాంబ్ వంటిదని సాంప్రదాయ పద్ధతుల ద్వారా బరువు తగ్గడానికి కష్టపడుతున్న అధిక ఉబకాయం ఉన్న రోగులకు బేరియాట్రిక్ మోటోబాలిక్ శస్త్ర చికిత్స శాస్త్రీయంగా నిరూపితమైన పరిష్కారమని అన్నారు. శస్త్ర చికిత్స తర్వాత ఇద్దరు సోదరీమణులు వారి పరిస్థితుల్లో ఆశాజనకమైన మెరుగుదలను కనబరిచారు అధిక రక్తపోటు స్లిప్ కొవ్వు కాలేయం కీళ్లనొప్పులు తగ్గాయి అన్నారు డాక్టర్ అనిరుద్ రాజ్ కుమార్ మాట్లాడుతూ ఇది కేవలం శస్త్రసికిస విజయం మాత్రమే కాదు ఇద్దరు సోదరీమణులకు ఆరోగ్యకరమైన సంపూర్ణమైన జీవితానికి నాంది రాబోయే నెలల్లో వారు స్థిరంగా బరువు తగ్గడం మొత్తం ఆరోగ్యం శక్తి గణనీయంగా మెరుగుపడుతుందని ఆశించవచ్చు అని అన్నారు ఈ కార్యక్రమంలో లైఫ్ లైన్ తులసి హాస్పిటల్ డాక్టర్ లు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వీధి వ్యాపారులు తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

- **జేఎంసీ కమిషనర్ వసంత**



**జవహర్ నగర్, జూన్ 19 (నినాదం న్యూస్):** మున్సిపల్ పరిధిలోని వీధి వ్యాపారులు తమ పరిధిలోని పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని జవహర్ నగర్ మున్సిపల్ కమిషనర్ వసంత సూచించారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన 100 రోజుల యాక్షన్ ప్లాన్ లో భాగంగా గురువారం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని వివిధ వీధి వ్యాపార కేంద్రాలను సందర్శించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ శుభ్రత పరిశుభ్రతా విషయంలో జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ మిగతా అన్ని కార్పొరేషన్ల కంటే మెరుగైన స్థితిలోకి రావాలన్నదే మా అభిమత మని ప్రధానంగా కార్పొరేషన్ ను క్లీన్ అండ్ గ్రీన్ గా మార్చడమే తమ ఉద్దేశమని తెలిపారు. వీధి వ్యాపారాలు తమ సరుకులు అమ్ముకున్న తర్వాత వచ్చే వ్యర్థాలను ఎక్కడపడితే అక్కడ వేయకుండాచెత్త డబ్బాలలోనే వేయాలని సూచించారు. అనంతరము తమ సిబ్బందితో డ్రైనేజ్ క్లీనింగ్ లో భాగంగా కార్పొరేషన్ పరిధిలోని గబ్బిలాల పేట, బీజేర్ నగర్, అంబేద్కర్ నగర్ తదితర ప్రాంతాల్లోని డ్రైనేజీ వ్యవస్థలను క్లీనింగ్ చేయించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ టిపిఎస్ స్రవంతి, జూనియర్ అసిస్టెంట్ కృష్ణప్ప, వార్డ్ ఆఫీసర్స్, మేంఫా సిటి భార్గవి, ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ సందీప్, మున్సిపల్ సిబ్బంది, తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## పాలస్తీనా, ఇరాన్‌లపై ఇజ్రాయెల్ దాని మిత్ర దేశం అమెరికా దురాక్రమన అమానుషం

- **దురాక్రమణకు వ్యతిరేకంగా వామపక్ష మండల కమిటీల ఆధ్వర్యంలో ర్యాలీ**




**కుత్బుల్లాపూర్, జూన్19 (నినాదం న్యూస్):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం సూరారం డివిజన్ షాపూర్ నగర్ రైతు బజార్ నుండి సాగర్ హెూటల్ చౌరస్తా వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పాలడుగు భాస్కర్, జిల్లా కార్యదర్శి పి సత్యం, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు శ్రీనివాస్ పాల్గొని మాట్లాడుతూ సామ్రాజ్యవాద దేశాలైన ఇజ్రాయిల్ దానీ మిత్ర దేశం అమెరికా రెండు కలిసి పాలస్తీనా, ఇరాన్ దేశాలపై ఏకపక్ష యుద్ధం చేస్తూ సామాన్యమైన ప్రజలు, మహిళలు, పిల్లలను చంపడాన్ని తీవ్రంగా ఖండించారు. ఈ అమ్మానుష చర్యను వ్యతిరేకిస్తూ తక్షణం యుద్ధం ఆపాలని, శాంతిని నెలకొల్పాలని కోరారు. రెండు దేశాల మధ్య ప్రజలు తీవ్రమైన ఇబ్బందులు గురవుతున్నారని రెండు దేశాల మధ్య శాంతిని నెలకొల్పి, ప్రాణ నష్టాన్ని, ఆస్తి నష్టాన్ని నివారించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం కుత్బుల్లాపూర్ మండల కార్యదర్శి కీలుకాని లక్ష్మణ్ సిపిఐ మండల కార్యదర్శి కే స్వామి, నరసింహారెడ్డి, రమేష్ బి కనకయ్య సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఐ రాజశేఖర్, బి లింగస్వామి, పార్టీ నాయకులు బి సత్యం, ఆర్ స్వాతి, ఈ దేవదానం, కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు


- **కేక్ కట్ చేసి మిఠాయిలు పంచుకొని సంబురాలు జరుపుకున్న కాంగ్రెస్ శ్రేణులు**



**కుత్బుల్లాపూర్, జూన్ 19 (నినాదం న్యూస్) :** కుత్బుల్లాపూర్ నియోజక వర్గం నిజాం పేట్ మునిసిపల్ కార్పొ రేషన్ బాచు పల్లి కాంగ్రెస్ పార్టీ కార్యా లయంలో నిజాం పేట్ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కోలన్ రాజశేఖర్ రెడ్డి అద్వర్యంలో ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వ హిం చారు. ఈ వేడుకలకు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కోలన్ హన్మంత్ రెడ్డి హాజరై కేక్ కట్ చేసి మిఠాయిలు పంచుకొని సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్ర మాంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు, డివిజన్ నాయకులు, మహిళ నాయకురాళ్లు పాల్గొన్నారు.

## జవహర్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో వృద్ధుడు అదృశ్యం

**- పీఎస్‌లో ఫిర్యాదు చేసిన మనవడు**



**జవహర్ నగర్ జూన్ 19 (నినాదం న్యూస్):** వృద్ధుడు అదృశ్యమైన సంఘటన జవహర్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ఎస్ హెచ్ ఓ సైదయ్య తెలిపిన వివరాల ప్రకారం జవహర్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని జమ్మిగడ్డ భరత్ నగర్ కాలనీకి చెందిన పగల్ల వెంకన్న కుటుంబం నివసిస్తూ ఉంది. వెంకన్న కుమార్తె వివాహానికి ఈనెల నాలుగో తేదీన తన మామ అయిన నల్ల తీగల నరసయ్య (85) మనమరాలు వివాహం కోసం జమ్మిగడ్డ భారత్ నగర్ కాలనీకి వచ్చాడు. ఈనెల ఆరవ తేదీన ఉదయం 6 గంటలకు ఇంటి నుంచి బయటకు వెళ్ళాడు. అతని కోసం సమీప ప్రాంతాల్లో వెతికినా బంధువుల వద్ద వెతికినా చుట్టుపక్కల వెతికినా ఆచూకీ లభించలేదు. ఈ మేరకు మనవడు పగల్ల అఖిల్ జవహర్ నగర్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశాడు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## పెద్దమ్మ తల్లి ఆలయంలో బోర్ వేయించిన బండి సంజయ్



**జమ్మికుంట, జూన్ 19 (నినాదం న్యూస్):** ఇల్లందకుంట మండలంలోని కనగర్తి గ్రామంలో వున్న పెద్దమ్మ గుడి వద్ద భక్తుల సౌకర్యార్థం బోర్ కావాలని కనగర్తి గ్రామానికి చెందిన బిజెపి జిల్లా యువ నాయకుడు మట్ట పవన్ రెడ్డి వారం రోజుల క్రితం కరీంనగర్ పార్లమెంట్ సభ్యుడు, కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ దృష్టికి తీసుకువెళ్లడంతో మంత్రి తన ఎంపీ నిధులతో బోర్ వేయిస్తానని హామీ ఇచ్చారు. ఇచ్చిన హామీ మేరకు నిన్న కనగర్తి గ్రామానికి బోర్ బండి పంపించాడు. సీనియర్ నాయకుడు పవన్ రెడ్డి దగ్గర వుండి గ్రామంలోని పెద్దమ్మ గుడి వద్ద బోర్ వేయించాడు. బోర్ సక్సెస్ కావడంతో గ్రామస్తులు సంతోషం వ్యక్తం చేశారు. బోర్ వేయించిన బండి సంజయ్ కుమార్ కి గ్రామస్తులు ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా పవన్ రెడ్డి మాట్లాడుతూ అనునిత్యం ప్రజా సమస్యల కోసం పనిచేసే బండి సంజయ్ కుమార్ సహకారంతో గ్రామంలో మరింత అభివృద్ధి కి కృషి చేస్తానని తెలిపారు ఈ సందర్భంగా పవన్ రెడ్డి కేంద్రమంత్రికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకుడు మట్ట పవన్ రెడ్డి బూత్ అధ్యక్షులు ఉప్పుల శ్రీనివాస్ రెడ్డి బండి సాంబరాజు బండి రాజు మట్ట బాల్ రెడ్డి దేవునూరి రాజు కాంతోడి శివ బచ్చుల రాజమహేందర్ ఇరబోయిన సతీష్ మా డీజోడి రవీందర్ అనిల్ పాల్గొన్నారు

## పులి ఆంజనేయులు గౌడ్ కుటుంబాన్ని పరామర్శించిన మంత్రి పొన్నం



**కరీంనగర్, జూన్ 19 (నినాదం న్యూస్):** కరీంనగర్ జిల్లా బీసీ సెల్ అధ్యక్షుడు పులి ఆంజనేయులు తండ్రి పులి పర్శరాములు గౌడ్ ఇటీవల మరణించడంతో గురువారం రోజున మంత్రి పొన్నం ప్రభాకర్ చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యంతో పాటు రామడుగు మండల సీనియర్ కాంగ్రెస్ నేతలు వెన్న రాజ మల్లయ్య, బొమ్మరవేణి తిరుపతి, మండల కాంగ్రెస్ అధ్యక్షులు జవాజి హరీష్, కాంగ్రెస్ నాయకులు బొమ్మ శ్రీరామ్ చక్రవర్తి, ఆకారపు భాస్కర్ రెడ్డి, ఇప్ప శ్రీనివాసరెడ్డి తదితర నేతలతో కలిసి చిప్పకుర్తి లోని వారి నివాసానికి వెళ్ళి ఆయన చిత్రపటానికి నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. పులి ఆంజనేయులు కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.

## అసత్యపు ఆరోపణలపై జిల్లా కలెక్టర్, సిపికి ఫిర్యాదు

**– సుపారీ గ్యాంగ్‌తో నన్నూ చంపే ప్రయత్నం జరుగుతుంది**

**– కొరపల్లి మాజీ సర్పంచ్ బోయిని సమ్మయ్య**

**జమ్మికుంట, జూన్ 19 (నినాదం న్యూస్):** జమ్మికుంట మండలం కోరపల్లి గ్రామంలో ఈనెల 17న నాడు నాపై కక్షపూరితమైన రాజకీయంగా గిట్టని కొందరు వ్యక్తులు తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని కోరపల్లి మాజీ సర్పంచ్ బోయిని సమ్మయ్య ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన ఒక ప్రకటన విడుదల చేస్తూ ధరణిలో అక్రమంగా భూములు కబ్జా చేశానంటూ, ఫ్లెక్సీలో ముద్రించి తన పరువుకు నష్టం కలిగే విధంగా ప్రదర్శన చేసిన విషయంలో జిల్లా అధికారులైన జాయింట్ కలెక్టర్ డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్‌కి ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు. కొరపల్లి గ్రామంలో భూభారతి కార్య క్రమం సందర్భంగా ఫ్లెక్సీ పట్టుకొని నాపై ఆరోపణలు చేస్తున్న వారికి నాకు ఎలాంటి భూ వివాదాలు లేవని తెలిపారు. కేవలం రాజకీయంగా నన్ను దెబ్బ కొట్టాలని కుట్రలో భాగంగా కొందరు వ్యక్తులు నాపై అసత్యపు ప్రచారాలు చేస్తున్నారన్నారు. అసత్యపు ఆరోపణలతో నన్ను మానసిక వేదనకు గురి చేస్తూ, నా పౌరహక్కులను, నా ప్రాథ మిక హక్కులకు భంగం కలిగిస్తున్నరాని, నన్ను సమాజంలో చెడు వ్యక్తిగా చిత్రీకరించే ప్రయత్నం వారు చేస్తున్నారని తెలిపారు. తన భూములు కాపాడుకోవడానికి హైకోర్టులో కేసులు వేశానని, హైకోర్టు ఆర్డర్ ఉన్నప్పటికీ హైకోర్టు ఆర్డర్‌ను ధిక్కరిస్తూ తన పేరును డ్యామేజ్ చేయాలని, తనపై దాడికి ప్రయత్నిస్తూన్నారని, అన్నారు. అంతేకా కుండా సుపారి గ్యాంగ్ తో నన్ను చంపడానికి ప్రయత్ని స్తున్న రని ఈ సందర్భంగా వారు తెలిపారు. నాపై అసత్యపు ప్రచారాలు చేస్తున్న వారిపై కఠినమైన చర్యలు తీసుకోవాలని జాయింట్ కలెక్టర్ డిప్యూటీ కమిషనర్ అఫ్ పోలీస్ స్థాయి అధికారులతో విచారణ చేయించి చట్ట పరమైన చర్యలు తీసుకొని నాకు న్యాయం చేయగలరని వారిని కోర దం జరిగింది అని తెలిపారు.

## డ్రైనేజీ నిర్మాణ పనులకు శంకుస్థాపన

**20 లక్షల సుడా నిధులతో డ్రైనేజీ నిర్మాణానికి శంఖుస్థాపన చేసిన సూడా చైర్మన్ నరేందర్ రెడ్డి**



**కరీంనగర్, జూన్ 19(నినాదం న్యూస్):** కరీంనగర్ రూరల్ మండలం దుర్షేడ్ గ్రామం స్టేజి వద్ద వర్షాలు పడ్డప్పుడు వరద నీళ్లు షాపులకు ఇండ్లకు వచ్చి చేరి ఇబ్బందులు పడుతున్నందున స్థానిక నాయకులు సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. సుడా చైర్మన్ వెంటనే స్పందించి శాశ్వత పరిష్కారం కోసం 20 లక్షలు సుడా నిధులతో డ్రైనేజీ నిర్మాణానికి శంఖుస్థాపన చేశారు. ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ ప్రజల సమస్యలు పరిష్కరించడానికే ఈ ప్రభుత్వం పనిచేస్తుందని అభివృద్ధి సంక్షేమం రెండింటిని సమదృష్టితో చూస్తూ, ముందుకు వెళ్తున్నా మని అన్నారు. స్థానిక నాయకులు మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాలుగా ముంపు వల్ల ఇబ్బందులు పడుతున్నామని, సమస్య పరిష్కారానికి నిధులు కేటాయించినందుకు సుడా చైర్మన్ నరేందర్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు సాయిని తిరుపతి, గ్రామశాఖ అధ్యక్షులు బుర్ర హరీష్ గౌడ్, మాజీ సర్పంచ్ గాజుల అంజయ్య, మాజీ ఉపసర్పంచ్ సుంకిసాల సంపత్ రావు,జగ్గని కనకయ్య, బుర్ర గంగయ్య, గాజుల క్రాంతి, గాదె శివరామ్, బెజ్జంకి శేఖర్, అనుముల తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## రాజ్యాంగ పరిరక్షణ కోసమే...
# రాహుల్ గాంధీ పోరాటం

- దేశాన్ని విడదీయాలనుకునే వారి ఆట కట్టించిన నేత
- ఎమ్మెల్యే, డిసిసి అధ్యక్షులు కవ్వంపల్లి సత్యనారాయణ, సుడా చైర్మన్, నగర కాంగ్రెస్ అధ్యక్షులు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి



**కరీంనగర్, జూన్ 19(నినాదం న్యూస్):** లోక్ సభ ప్రతిపక్ష నేత, జాతీయ కాంగ్రెస్ అగ్ర నాయకులు రాహుల్ గాంధీ పుట్టినరోజు సందర్భంగా కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది. కరీంనగర్ డిసిసి కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి మానకొండూరు ఎమ్మెల్యే జిల్లా కాంగ్రెస్ అధ్య క్షులు కవ్వంపల్లి సత్యనారాయణ, సుడా చైర్మన్ నగర కాంగ్రెస్ అధ్యక్షులు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి , పీసీసీ ప్రధాన కార్య దర్శి రహ్మత్ హుస్సేన్‌తో పాటు, పలువురు నేతలు హాజరైనారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన బర్డే కేకును కవంపల్లి సత్యనారాయణ కట్ చేసి జిల్లా ప్రజల పక్షాన కాంగ్రెస్ పార్టీ పక్షాన రాహుల్ గాంధీకి శుభాకాంక్షలు తెలియజేసినారు. అనంతరం నగర కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఇందిరా చౌక్ వద్ద ఏర్పాటుచేసిన కార్యక్ర మానికి ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్య నారాయణ, సుడా చైర్మన్ నగర కాంగ్రెస్ అధ్య క్షులు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి తో కలిసి కేక్ కట్ చేయడం జరిగింది. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ, దేశ సమగ్రత సమైక్యత కోసం, కులాలు మతాల పేరుతో దేశాన్ని విభజించి పాలిస్తున్న కొన్ని శక్తులను అణిచి వేయడం కోసం ఈ దేశ పౌరునిగా ప్రజాస్వామ్యాన్ని రాజ్యాంగాన్ని పరిరక్షించాలని, భాషా ప్రాతిపదికన మత ప్రాతిపదికన ఈ దేశాన్ని విడదీయకూడదనే ఆకాంక్షతో లక్ష్యంతో చలి ఎండ వానను లెక్క చేయకుండా ఒక సాహసోపేత నిర్ణయంతో కన్యాకుమారి నుండి కాశ్మీర్ వరకు దాదాపు నాలుగు వేల కిలోమీటర్ల పైగా పాదయాత్ర చేపట్టడం వల్ల మత తత్వశక్తులకు పూర్తి మెజారిటీ రాకుండా ఓడిపోయే పరిస్థితి వరకు తీసుకువచ్చి విచ్ఛిన్నకర శక్తుల నుండి ఈ దేశాన్ని కాపాడినారు, ఇది కేవలం రాహుల్ గాంధీ నాయకత్వం వదనే సాధ్యమైందని భావిస్తున్నాం.. దేశ ప్రజల మనసులో సుస్థిర స్థానాన్ని ఏర్పాటు చేసుకున్న రాహుల్ గాంధీ దేశాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి పథంలో నడిపించడానికి సర్వశక్తులు ఉన్నటువంటి రాహుల్ గాంధీ రాబోయే రోజుల్లో ప్రధానమంత్రిగా పదవి చేపట్టి ఈ దేశానికి సేవలు అందించాలని వారు నిండు నూరేళ్లు ఆ భగవంతుని దీవెనలతో, దేశ ప్రజల ఆశీస్సులతో ఆయురారోగ్యాలతో జీవించాలని కోరుకుంటు న్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి ప్రధాన కార్యదర్శి రహమతు హుస్సేన్ నాయకులు ఎండి తాజ్ కర్ర సత్య ప్రసన్న రెడ్డి మడుపు మోహన్ శ్రావణ్ నాయక్ గడ్డం విలాస్ రెడ్డి ఆకారపు భాస్కర్ రెడ్డి చర్ల పద్మ బొబ్బిలి విక్టర్ గుండాటి శ్రీనివాస్ నిహాల్ వంగల విద్యాసాగర్ కల్వల రామచందర్ తోట అంజయ్య కర్ర రాజశేఖర్ నెల్లి నరేష్ మంద మహేష్ ఎండి చాంద్ హస్తపురం రమేష్ ఇన్నారెడ్డి దన్నా సింగ్ హస్తపురం తిరుమల పెద్ది గారి తిరుపతి సలీమ్ ఉద్దీన్ వెన్నం రజిత రెడ్డి కట్టె కోల ప్రభాకర్ భాకరాప్ శివయ్య కంకణాల అనిల్ కుమార్ గుప్తా మేకల నరసయ్య మాదాసు శ్రీనివాస్ అందశంకర్ షబానా చింతల కిషన్, కాంపల్లి కీర్తి కుమార్,ముక్క భాస్కర్, జ్యోతి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రాహుల్ గాంధీ
# జన్మదిన వేడుకలు

**రాజ్యాంగ పరి రక్షకుడు రాహుల్ గాంధీ: ప్రణవ్**



**జమ్మికుంట, జూన్ 19 (నినాదం న్యూస్):** దేశంలోని సమస్యలపై ప్రభుత్వాన్ని నిలదీస్తూ,ప్రజల పక్షాన నిలబడుతున్న ఏకైక నాయకుడు రాహుల్ గాంధీ అని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ అన్నారు. ఏఐసీసీ అగ్ర నాయకుడు,ఎంపీ రాహుల్ గాంధీ జన్మదిన సందర్భంగా హుజురాబాద్ పట్టణంలోని అంబేడ్కర్ చౌరస్తా వద్ద ఏర్పాటు చేసిన జన్మదిన వేడుకల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా బాణాసంచా కాల్చి,కేక్ కట్ చేసి మిఠాయిలు పంచారు. అనంతరం వారు మాట్లాడుతూ భారత్ జోడో న్యాయ్ యాత్ర ద్వారా అందరికీ చేరువై అన్ని వర్గాల సమస్యలను తెలుసుకొని తెలంగాణలో కులగణన ద్వారా అన్ని వర్గాలకున్యాయం చేశారని అన్నారు. రాహుల్ గాంధీ పుట్టిన రోజు వేడుకలు మరిన్ని జరుపుకోవాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో హుజూరాబాద్ పట్టణ, మండల అధ్యక్షులు, మార్కెట్ కమిటీ చైర్మన్, డైరెక్టర్లు,యువజన విభాగం,మహిళా అధ్యక్షురాలు, యువజన కాంగ్రెస్, ఎస్సీ ఎస్టీ మైనారిటీ సేవాదళ్ అనుబంధ సంఘాల అధ్యక్షులు, నాయకులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## కాంగ్రెస్ వచ్చింది ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చింది



- పేదల సొంతింటి కలను నెరవేర్చిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదే
- లబ్ధిదారులకు ఇండ్ల పట్టాలు అందజేసిన ప్రణవ్

**జమ్మికుంట, జూన్ 19 (నినాదం న్యూస్):** దశాబ్దాలుగా ఎదురుచూస్తున్న ఇళ్లకు ముగ్గు పోసి ఇళ్ల పట్టాలు అందజేస్తుడడంతో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల కళ్లలో ఆనందం వెల్లివిరుస్తుంది. కమలాపూర్ మండల కేంద్రంలోనీ కాసింపల్లిలో తొమ్మిది మంది లబ్దిదారులకు ముగ్గు పోసి,కొబ్బరి కాయ కొట్టి, ఇళ్ల పట్టాలను అందజేశారు హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్. అనంతరం వారు మాట్లాడుతూ గతంలో ఎలక్షన్ క్యాంపెనింగ్ ఇక్కడికి వచ్చినప్పుడు గుడిసెల్లో నివసిస్తున్న వారిని చూసానని కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ఇందిరమ్మ ఇళ్లు ఇస్తామని చెప్పామని ఇచ్చిన మాట ప్రకారం మొదటి విడతలో ఇళ్లు మంజూరు చేశామని మరో విడతలో మరిన్ని ఇళ్లు మంజూరు చేపిస్తామని తెలిపారు. మండలానికి కూత వేటు దూరంలో ఉన్న అప్పుడు మంత్రిగా, ఎమ్మెల్సీగా ఉండి ఎవరు ఏం చేయలేక పోయారని, కనీసం ఒక్క ఇళ్ళు కూడా ఇవ్వలేదని,ఇచ్చిన మాట ప్రకారం ఇళ్లు ఇస్తున్నామని అన్నారు. అనంతరం ప్రభుత్వం పైలెట్ ప్రాజెక్టుగా తీసుకున్న దేశరాజ్ పల్లి గ్రామంలోని 150 ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను ఆయన పరిశీలించారు. లబ్ధిదారులతో మాట్లాడి నిర్మాణం ఎలా జరుగుతుంది,డబ్బులు సకాలంలో పడుతున్నాయా లేదా అని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ చైర్మెన్ ఝాన్సీ,డైరెక్టర్లు,కమలాపూర్ మండల నాయకులు,సీనియర్ నాయకులు,యూత్ నాయకులు,గ్రామ స్థాయి నాయకులు పాల్గొన్నారు..

**కాంగ్రెస్ పార్టీలో చేరిక...**

కమలాపూర్ మండల కేంద్రంలో వివిధ పార్టీలకు చెందిన నాయకులు,కార్యకర్తలు స్వచ్ఛందంగా కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ మేరకు పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు ప్రణవ్. కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన పథకాలు చూసి, ప్రణవ్ నాయకత్వాన్ని బపరుస్తామని తెలిపారు.

## నేటి యువతకు స్ఫూర్తి రాహుల్ గాంధీ

- యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పర్లపల్లి నాగరాజు
- ఘనంగా రాహుల్ గాంధీ గాంధీజన్మదిన వేడుకలు



**జమ్మికుంట, జూన్ 19 (నినాదం న్యూస్):** యూత్ కాంగ్రెస్ కరీంనగర్ జిల్లా ప్రధాన కార్యదర్శి పర్లపల్లి నాగరాజు ఆధ్వర్యంలో ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు గురువారం జమ్మికుంట భవిత వికలాంగుల పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థిని, విద్యార్థులకు నోట్ బుక్స్ పండ్లు పంపిణీ చేయడం జరిగింది. యూత్ కాంగ్రెస్ పక్షాన రాహుల్ గాంధీకి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పర్లపల్లి నాగరాజు మాట్లాడుతూబీ దేశం కోసం ప్రాణత్యాగం చేసిన కుటుంబానికి చెందిన నాయకుడు, 150 ఏళ్లకు పైగా చరిత్ర కలిగిన కాంగ్రెస్ పార్టీకి నాలుగవ తరం నాయకుడు రాహుల్ గాంధీ అని కొనియాడారు. ఈ దేశానికి స్వాతంత్రం వచ్చిన 75 యేళ్లలో దాదాపు 50 ఏళ్లకు పైగా కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉండి ఈ దేశాన్ని అభివృద్ధి పథంలో ముందుకు నడిపించిందని అన్నారు. రాహుల్ గాంధీ గారు 2004లో భారత రాజకీయాల్లోకి ప్రవేశించి ఎంపీగా గెలిచరని రెండు సార్లు ప్రధాన మంత్రి అయ్యో అవకాశం ఉన్న కూడా ఆర్థిక వేత్త మన్మోహన్ సింగ్ ని ప్రధాన మంత్రి చేసిన ఘనత రాహుల్ గాంధీ కే దక్కుతుంది అని అన్నారు భారత్ జోడో యాత్ర ద్వారా కన్యాకుమారి నుండి కాశ్మీర్ వరకు పాదయాత్ర చేసి పేద అట్టడుగు వెనుకబడిన ప్రజల కోసం ప్రజాస్వామ్యాన్ని తిరిగి పొందడానికి జై భీమ్, జై బాపు, జై సంవిదాన్ అనే కార్యక్రమంతో ప్రజలకు రాజ్యాంగం యొక్క గొప్పతనం తేలవాల్సిన అవసరం ఉందని, దాని కోసం ఎనలేని కృషి చేస్తున్నారని తెలిపారు. రేపటి ఉజ్వల భవిష్యత్తు కోసం భారతదేశ ఆకాంక్షలను నెరవేర్చే నాయకుడు రాహుల్ గాంధీ అని రానున్న రోజుల్లో ఈ దేశ ప్రజల ఆశీర్వాదంతో వారిని ప్రధానమంత్రిగా చూడబోతున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ జమ్మికుంట మండల అధ్యక్షులు బుడిగే శ్రీకాంత్, కార్యదర్శి దొడ్డె సంధ్య, పింగిలి చైతన్య, అసెంబ్లీ కార్యదర్శి పాతకాల రమేష్, రోమాల రాజ్ కుమార్, మండల ఉపాధ్యక్షులు దేవునూరి వినయ్, ప్రధాన కార్యదర్శి బిజిగిరి శ్రీకాంత్, కార్యదర్శి యేబుషి అజయ్, పైడిపల్లి వెంకటేష్, నాయకులు జావిద్, సూర్య రెడ్డి, ఇల్లందుల శివ, బండి పవన్, అష్రఫ్, లక్ష్మణ్ పాల్గొన్నారు.

## కౌశిక్ రెడ్డిని ప్రజాక్షేత్రంలో
# ఎదిరించలేకనే విమర్శలు

**బిఆర్ఎస్ యూత్ నాయకులు మధుసూదన్ రెడ్డి**



**జమ్మికుంట, జూన్ 19 (నినాదం న్యూస్):** ప్రజల్లో హుజురాబాద్ శాసనసభ్యులు పాడి కౌశిక్ రెడ్డికి ప్రజల్లో వస్తున్న ఆదరణ చూసి ఓర్వలేక కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇష్టం వచ్చినట్టు మాట్లాడుతున్నారని హుజురాబాద్ నియోజకవర్గం యూత్ నాయకులు మధుసూదన్ రెడ్డి అన్నారు. గురువారం వీణవంక మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో హుజురాబాద్ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ యువ నాయకులు నాగిరెడ్డి మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ, ఎమ్మెల్యేపై వ్యక్తిగత దూషణలు,నిరాధారమైన విమర్శలు, ఆరోపణలు చేయడమే కొంతమంది అధికార కాంగ్రెస్ పార్టీ నాయకులకు మిగిలిన అఖరి ఆయుధంగా అనిపిస్తుందని అన్నారు. ఎందుకంటే వాళ్లలో కౌశిక్ రెడ్డిని ప్రజల్లో ఎదుర్కొనే ధైర్యం లేదు.. ఓటుతో ఓడించే బలమే లేదని తెలిపారు. ప్రజల విశ్వాసంతో గెలిచిన నాయకుడు కౌశిక్ రెడ్డి తాతల పేరు, తండ్రి పేరు చెప్పుకుంటూ రాజకీయాల్లోకి రాలేదని హుజురాబాద్ నేల మీద ప్రజల మధ్య నడిచి, వారి సమస్యలను పగడ్బందిగా పరిష్కరిస్తూ ఎమ్మెల్యే అయ్యారని అన్నారు. బిఆర్ఎస్ అధినేత కేసీఆర్ కౌశిక్ రెడ్డిలో ఉన్న నాయకత్వాన్ని గుర్తించి ఎమ్మెల్సీ గా విప్ గా అవకాశం ఇచ్చారని పేర్కొన్నారు. హుజురాబాద్‌లో కోట్లాది రూపాయల అభివృద్ధి పనులు చేశారని అది సహించలేకే కాంగ్రెస్ పార్టీ అనవసరమైన నిందలు వేస్తున్నా రని నియోజకవర్గానికి వచ్చే నిధులు అడ్డుకుంటుందని కాంగ్రెస్ పార్టీ వాళ్లే అని అన్నారు. మీ నేతల్ని చూసి ప్రజలు నవ్వుకుంటున్నారు మీ కార్యకర్తలకి మీ నాయకత్వం మీదే నమ్మకం లేని పరిస్థితి ఉందదనిఒక వార్డు మెంబర్‌గా గెలవలేని స్థితిలో ఉన్నవారు, ప్రెస్ మీట్ పెట్టి మాట్లాడుతు న్నారని ఎద్దేవా చేశారు. కౌశిక్ రెడ్డి పై కేసులు పెట్టడం కొత్త కాదని కేసులకు భయపడి హుజురాబాద్ ప్రజల పక్షాన ఆయన పోరాటం ఆగదని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు నెరవేర్చే వరకు కౌశిక్ రెడ్డి పోరాటం ఆగదని ఎన్ని అడ్డంకులు సృష్టించిన ప్రజల పక్షాన పోరాటం చేయడం బిఆర్ఎస్ లక్ష్యమని వారు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ యూత్ నాయకులు బొబ్బల శ్రీధర్ రెడ్డి, చరణ్, భార్గవ్, ఎడ్ల రాకేష్, శ్రీకాంత్, రఘువరన్, నాగరాజు, మర్రి క్రాంతి, రాహుల్, రాజశేఖర్, వినయ్, రాజిరెడ్డి, దిలీప్, మహేష్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## నేటితో ముగియనున్న భూ భారతి రెవెన్యూ సదస్సులు

**రెవెన్యూ సదస్సులకు విశేష స్పందన - జమ్మికుంట తహసిల్దార్ నల్ల వెంకట్ రెడ్డి**



**జమ్మికుంట, జూన్ 19 (నినాదం న్యూస్):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ధరణిలోని లోపాలను సరిచేస్తూ భూభారతి అనే నూతన చట్టాన్ని అమలులోకి తీసుకొని వచ్చింది. అందులో భాగంగా మండలంలోని వివిధ గ్రామాలలో భూభారతి రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తూ రైతుల నుండి ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించారు. బుధవారం వరకు మండలంలోని వివిధ గ్రామాలలో భూభారతి రెవెన్యూ సదస్సు లు ముగిశాయని జమ్మికుంట మున్సిపల్ పరిధిలో భూభారతి రెవెన్యూ సదస్సులు నేటి వరకు నిర్వహించనున్నట్లు తహసిల్దార్ నల్ల వెంకటరెడ్డి తెలిపారు. ఇప్పటివరకు మండలం లోని రెవెన్యూ గ్రామాలలో తాసిల్దార్ ఆధ్వర్యం లో భూభారతి రెవెన్యూ సదస్సులను నిర్వహిం చగా విలాసాగర్ నుండి 71, తనుగుల 223, ధర్మారం 167, వావిలాల 382, బిజిగిరి షరీఫ్ 247 ,సైదాబాద్ 139, కోరపల్లి 511, మడిపల్లి లో 341 దరఖాస్తులను స్వీకరించా మని తెలిపారు. గురువారం జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని ఆబాది జమ్మికుంటలో నిర్వహించిన రెవెన్యూ సదస్సులో415 దరఖా స్తులు వచ్చాయని తాసిల్దార్ తెలిపారు. జమ్మి కుంట పట్టణంలో రెవెన్యూ సదస్సులను ఏర్పా టు చేసి రైతులకు సంబంధించిన భూ విషయా లలో సర్దుబాట్లు ఉన్నట్టయితే దరఖాస్తులు తీసుకుంటామని తాసిల్దార్ వెంకట్ రెడ్డి పేర్కొ న్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దార్ శ్రీనివాస్ రెవెన్యూ ఇన్స్పెక్టర్లు గడ్డం శంకర్ సత్య నారాయణ సర్వేయర్ మనోజ్ రావు కార్యాలయ సిబ్బంది రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## యోగా చేయండి ఆరోగ్యంగా జీవించండి

**ఈనెల 21న అంతర్జాతీయ యోగా దినోత్సవం**



**జమ్మికుంట, జూన్ 19 (నినాదం న్యూస్):** యోగా చేయడంవల్ల సర్వరోగ పోతాయని మనసు ప్రశాంతంగా ఉంటుందని ఈనెల 21 శనివారం రోజున అంతర్జాతీ య యోగా దినోత్సవం పురస్కృతి జమ్మికుంట పట్టణంలోని గీతా మందిర్ లో యోగా దినోత్సవం నిర్వ హిస్తున్నామని నిత్య యోగా సాధన సమితి గురువు మచ్చ గిరి నరహరి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జమ్మికుంట పట్టణ పరిసర ప్రాంత ప్రజలు జూన్ 21 శనివారం రోజున 11వ అంతర్జాతీ య యోగా దినోత్సవం సందర్భంగా నిత్య యోగా సాధన సెంటర్ జమ్మికుంట వారి ఆధ్వర్యంలో స్థానిక గీతా మందిర్ ఫంక్షన్ హాల్లో ఉదయం ఆరు గంటల నుండి ఏడు గంటల 30 నిమిషాలకు ప్రత్యేక యోగా కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమానికి జమ్మికుంట పట్టణ పరిసర ప్రాంత యోగ అభిమానులు అందరూ పాల్గొని పదకొండవ అంతర్జాతీయ యోగా దినోత్సవం కార్యక్రమాన్ని విజయ వంతం చేయగలరని నిత్య యోగా సాధన సెంటర్ జమ్మికుంట వారు ఒక ప్రకటనలో తెలిపారు.

## ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు



**జమ్మికుంట, జూన్19 (నినాదం న్యూస్):** అపర భద్రాద్రిగా పేరు పొందిన ఇల్లందకుంట శ్రీ సీతారామచంద్ర స్వామి ఆలయ ఆవరణంలో కాంగ్రెస్ అగ్ర నాయకుడు రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలను కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పెద్ది కుమార్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఇల్లంతకుంట దేవస్థానం చైర్మన్ ఇంగిలే రామా రావు ముఖ్య అతిథిగా పాల్గొనగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలను కాంగ్రెస్ పార్టీ నాయకులు అంగరంగ వైభవంగా నిర్వహించారు. అనంతరం కేక్ కట్ చేసి మిఠాయిలు పంచిపెట్టినట్లు వారు ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కనుమల్ల సంపత్ గూడపు సారంగపాణి కనుమల్ల రామకృష్ణవంగా రామకృష్ణ మారేపల్లి ప్రశాంత్ గంగారం మహేష్ గూడెలు దేవస్థానం ధర్మకర్తలు మల్లేష్ గుడిశాల పరమేశ్వర్ రెడ్ల కిషన్ రెడ్డి గ్రామ శాఖ అధ్యక్షులు తిరుపతి రెడ్డి గోరుకుంట్ల స్వామి వీరారెడ్డి సాయిరాం బండి మల్లయ్య మోహన్ రెడ్డి రమేష్ కిషన్ కొండారెడ్డి పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్ళతో పేదోడి కల సాకారం

**వెల్గటూర్,జూన్19(నినాదం న్యూస్):** పేదవాడి సొంతింటి కల ఇందిరమ్మ ఇండ్ల మంజూరితో సాకార మైందని మండల అధికారులు, నాయకులు పేర్కొన్నారు. మండలంలోని కుమ్మరి పల్లి గ్రామంలో ఎంపికైన, లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ల ప్రోసిడింగ్స్ ని రాష్ట్ర సంక్షేమం శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఆదేశాల మేరకు అధికారులు,కాంగ్రెస్ నాయకులు అందజేశారు. పేదోడి చిరకాల వాంఛ సొంత ఇల్లు అని, కాంగ్రెస్ ప్రభుత్వ పేదల సంక్షేమం కోసం కృషి చేస్తోందని,లక్ష్మణ్ కుమార్ పేదల సంక్షేమం కోసం అహర్నిశలు కృషి చేస్తారని,అధికారులు,కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు వేల్పుల రవి పేర్కొన్నారు. కార్యక్రమంలో అధికారులు, నాయకులు,తదితరులు పాల్గొన్నారు.



## అమెరికన్ ఖర్జూరంతో అదిరిపోయే బెనిఫిట్స్


**-గుండె నుంచి రక్తపోటు నివారణ వరకు**



.అమెరికన్ ఖర్జూరంలో విటమిన్ సీ పుష్కలంగా లభిస్తుంది. అంతేకాదు, రోగనిరోధక శక్తిని పెంచడానికి ఇన్ఫెక్షన్లతో పోరాడటానికి సహకరిస్తుంది. సీజనల్ వ్యాధులు ప్రబలే సమయంలో శరీరానికి అవసరమైన యాంటీఆక్సిడెంట్‌ను అందిస్తోంది. అమెరికన్ పెర్సిమో న్స్ విటమిన్ సి తో నిండి ఉంటుంది. ఇది మీ రోగని రోధక శక్తిని బలోపేతం చేయడానికి అండ్ ఇన్ఫెక్షన్లతో పోరాడటానికి సహాయపడుతుంది. జలుబు అండ్ ఫ్లూ కాలంలో ఆరోగ్యంగా ఉండటానికి మీ శరీరానికి అవసరమైన యాంటీఆక్సిడెంట్ పంచ్‌ను కేవలం ఒక వడ్డన అందిస్తుంది. ఈ అమెరికన్ ఖర్జూరంలో బర్ అండ్ ఫ్లేవనాయిడ్స్ వంటి మొక్కల సమ్మేళనాలు సమృద్ధిగా ఉంటాయి. చెడు కొలెస్ట్రాల్ను తగ్గించడానికి, వాపును తగ్గించడానికి సహాయపడుతుంది. అలాగే గుండె దృఢంగా తయారవుతుంది. రక్తపోటును అదుపులో ఉంచుతుంది. ప్రేగు కదలికలకు...సక్రమంగా పనిచేసేందుకు ఈ అమెరికన్ ఖర్జూరం ఉపయోగపడుతుంది. ఈ పండులో ఉండే ఫైబర్ మలబద్ధకాన్ని తగ్గిస్తుంది. అలాగే జీర్ణవ్యవస్థలోని మంచి బ్యాక్టీరియాను పోషిస్తుంది. దంతాలను కూడా శుభ్రపరుస్తుంది. నోటిని తాజాగా ఉంచుతుంది. అమెరికన్ ఖర్జూరంలో కేలరీలు తక్కువగానూ.. ఫైబర్ అధికంగా ఉంటుంది. దీని వల్ల చక్కెర లేదా కొవ్వును తీసుకోకుండా కడుపు నిండిన అనుభూతిని కలిగిస్తాయి. అమెరికన్ ఖర్జూరంలో విటమిన్ ఎ, లుటీన్ అండ్ జియాక్సంటిన్ వంటి ఇతర కెరోటినాయిడ్లు ఉంటాయి. ఇవి కంటికి చాలా మంచిది. ఖర్జూరాలను క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల మీ కంటి చూపును పదునుగా ఉంచుకోవచ్చు. అమెరికన్ ఖర్జూరంలో లభించే విటమిన్ ఎ, యాంటీఆక్సిడెంట్లు చర్మం ఆరోగ్యంగా ఉండేందుకు సహకరిస్తాయి. చర్మ రంగును మెరుగుపరచడంలో సహాయపడతాయి. ముఖ్యంగా ఆర్థరైటిస్ లేదా ఆటో ఇమ్యూన్ సమస్యలు ఉన్నవారికి ఈ అమెరికన్ ఖర్జూరం ఎంతో ఉపయోగపడుతుంది.



## గుడ్ న్యూస్... హెచ్ఐవికి వ్యాక్సిన్ వచ్చేసింది




**-ఎఫ్‌డీఏ ఆమోదం**

.ఫుడ్ అండ్ డ్రగ్ అడ్మినిస్ట్రేషన్ అత్యంత ప్రభావవంతమైన కొత్త ( (హ్యూమన్ ఇమ్యునో డెఫిషియెన్సీ వైరస్) నివారణ ఔషధాన్ని ఆమోదించిందని గిలియడ్ సైన్సెస్ బుధవారం నివేదించింది. క్లినికల్ ట్రయల్స్‌లో ప్రతి ఆరు నెలలకు ఇంజెక్షన్ ఇచ్చిన వ్యక్తులలో హెచ్ఐవి వ్యాప్తిని దాదాపుగా తగ్గిపోయింది. యెజ్టుగో బ్రాండ్ పేరుతో లెనాకాపావిర్‌ను ఆమోదించింది. ఇది రెండు దశాబ్దాలకు పైగా తయారీలో ఉంది. హెచ్ఐవి నివారణకు లెనాకాపావిర్‌ను వెలుపల ఏ నియంత్రణ సంస్థ ఆమోదించలేదు. ప్రస్తుతం ఎయిడ్స్‌కు చికిత్స లేదు. ప్రపంచ వ్యాప్తంగా ఈ హెచ్ఐవీ కేసులు పెరుగుతూనే ఉన్నాయి. దీనిని నివారించేందుకు ఎన్నో ఏళ్లుగా పరిశోధనలు కొనసాగుతూనే ఉన్నాయి. లైంగిక సంబంధం ద్వారా సంక్రమించే ప్రమాదం ఉన్న కనీసం 35 కిలోల బరువున్న పెద్దలు, కౌమారదశలో ఉన్నవారిలో ఈ ఇంజెక్షన్ ఔషధాన్ని ఉపయోగించడానికి ఆమోదం లభించింది. అధ్యయన కాలంలో యెజ్టుగో పొందిన వారిలో 99.9% కంటే ఎక్కువ మంది -నెగటివ్‌గా ఉన్నారని క్లినికల్ ట్రయల్ డేటా చూపిస్తుంది. హెచ్ఐవీ ఇన్ఫెక్షన్లను నివారించడంలో బలమైన సామర్థ్యం ఉన్నట్లు గుర్తించారు. దశాబ్దాలుగా దీనికి వ్యతిరేకంగా జరుగుతున్న పోరాటంలో ఇది ఒక చారిత్రాత్మక రోజు. యెజ్టుగోను సంవత్సరానికి రెండుసార్లు మాత్రమే ఇవ్వాల్సి ఉంటుందని, ఇది అద్భుతమైన ఫలితాలను ఇస్తుందని పరిశోధకులు చెబుతున్నారు. ఇది హెచ్ఐవీని నివారించవచ్చని గిలియడ్ సైన్సెస్ డేనియల్ ఓ'డే అన్నారు. గిలియడ్ తయారు చేసిన మొదటి ఔషధం 2012లో ఆమోదం పొందింది. కానీ 2022 నాటికి అర్హులైన ప్రతి ముగ్గురిలో ఒకరికి మాత్రమే దీనిని సూచించారని సెంటర్స్ ఫర్ డిసీజ్ కంట్రోల్ అండ్ ప్రివెన్షన్ తెలిపింది. చాలా మంది ప్రజలు ముఖ్యంగా మహిళలు, నల్లజాతి, లాటినో కమ్యూనిటీలు, యూఎస్ దక్షిణ ప్రాంతంలోని ప్రజలకు అవగాహన లేకపోవడం, రోజువారీ మందులను తీసుకోవడంలో ఇబ్బందులు వంటి సవాళ్లను ఎదుర్కొంటున్నారు. సంవత్సరానికి రెండుసార్లు టీకాలు వేయడం వలన హెచ్ఐవీని నివారించవచ్చని ఎమోరీ విశ్వవిద్యాలయంలో మెడిసిన్ ప్రొఫెసర్ డాక్టర్ కార్లోస్ డెల్ రియో అన్నారు.

**ఇది ఎలా పనిచేస్తుంది...**

యెజ్టుగోలో లెనాకాపావిర్ అనే ప్రత్యేకమైన యాంటీరెట్రోవైరల్ ఉంటుంది. ఇది దాని జీవిత చక్రంలో బహుళ దశలలో %ఎ×ఎ% (హ్యూమన్ ఇమ్యునో డెఫిషియెన్సీ వైరస్)ని నిరోధించడం ద్వారా పనిచేస్తుంది. చాలా మందులు ఒకదానిని మాత్రమే లక్ష్యంగా చేసుకుంటాయి. ఈ వ్యాక్సిన్ శరీరంలో 12 నెలల వరకు ఉంటుందని చెబుతున్నారు.

### నాలుగు కాలాల పాటు

## గుండెజబ్బులు రాకుండా ఉండాలా?



.గుండెపోటు అనేది ఈ రోజుల్లో చాలామందిని కలవరపెడుతోంది. కొలెస్ట్రాల్ ఒక్కటే దీనికి కారణం కాదని, మన దైనందిన అలవాట్లు గుండె ఆరోగ్యంపై గణనీయమైన ప్రభావాన్ని చూపుతాయని కొత్త పరిశోధనలు చెబుతున్నాయి. కేవలం ఐదు నిమిషాల చిన్నపాటి మార్పులు సైతం ఔషధాల కన్నా ప్రభావవంతంగా పని చేస్తాయట.

**.ఐదు నిమిషాల అలవాట్లతో అద్భుతాలు**

వైద్యులు తరచుగా మందులు, పరీక్షలు సూచిస్తారు. కానీ, మన రోజువారీ అలవాట్లు గుండె ఆరోగ్యాన్ని ఎలా మెరుగుపరుస్తాయో చెప్పరు. చిన్న చిన్న మార్పులు, కేవలం ఐదు నిమిషాల వ్యవధిలో చేసే పనులు మన గుండెకు గొప్ప రక్షణ కవచంలా నిలుస్తాయి. కూర్చున్న చోటు నుంచి లేచి కాళ్ళు, చేతులు సాగదీయడం, శ్వాసపై ధ్యాస పెట్టడం లేదా భోజనం తర్వాత కాసేపు నడవడం లాంటివి చిన్న మార్పులుగా అనిపించినా, వీటి ప్రభావం చాలా పెద్దది.

**.భోజనం తర్వాత పది నిమిషాల నడక**

భోజనం చేశాక పది నిమిషాలు నడవడం కేవలం జీర్ణక్రియకు మాత్రమే కాదు, శరీరంలో వాపును తగ్గించడంలో, రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడంలో సహాయపడుతుంది. ఇది గుండె జబ్బుల ప్రమాదాన్ని గణనీయంగా తగ్గిస్తుంది. అల్పాహారం, భోజనం, రాత్రి భోజనం తర్వాత రోజూ కాసేపు నడవడం ద్వారా మీ గుండెకు గొప్ప రక్షణ కల్పించవచ్చు.

**.నిద్రతో గుండెకు బలం**

సరిగా నిద్రపోకపోవడం గుండె జబ్బుల ప్రమాదాన్ని 200% పెంచుతుంది అని తెలిస్తే షాక్ అవ్వడం ఖాయం. నిద్ర కేవలం విశ్రాంతి కాదు, శరీరానికి పూర్తి స్థాయిలో మరమ్మతులు చేసే ప్రక్రియ. తగినంత నిద్ర లేకపోతే ఒత్తిడి నియంత్రణ, రక్తపోటు, వాపు స్థాయిలు దెబ్బతింటాయి. కనీసం 7-8 గంటల నిద్ర గుండె ఆరోగ్యానికి చాలా ముఖ్యం. ఉదయం సూర్యరశ్మి శరీరంలోని సహజ గడియారాన్ని నియంత్రించడంలో సహాయపడుతుంది. గుండెకు అత్యుత్తమ ఔషధం నిద్రే.

**.ప్లాస్టిక్ ప్రమాదం, గుండెకు ముప్పు**

ప్లాస్టిక్ పాత్రలలో ఆహారాన్ని వేడి చేయడం లేదా నిల్వ చేయడం వెంటనే మానేయాలి! ప్లాస్టిక్ నుండి విడుదలయ్యే హానికరమైన రసాయనాలు హార్మోన్లను దెబ్బతీసి, శరీరంలో వాపును పెంచుతాయి. ఇవి రెండూ గుండె జబ్బులకు ప్రధాన కారణాలు. ప్లాస్టిక్ బదులు గాజు, స్టెయిన్‌లెస్ స్టీల్ పాత్రలు వాడండి. తాగే నీటిని ఎప్పటికప్పుడు ఫిల్టర్ చేసుకోండి.

**.బరువు నియంత్రణ, గుండె ఆరోగ్యం**

ఆరోగ్యకరమైన శరీర బరువును కొనసాగించడం గుండెపై భౌతిక ఒత్తిడిని తగ్గిస్తుంది. ఇది గుండె పనితీరును మెరుగుపరుస్తుంది. బరువులో కొద్దిపాటి మార్పు సైతం గుండె ఆరోగ్యానికి గొప్ప ప్రయోజనాన్ని అందిస్తుంది.




### ప్రపంచంలో రెండో అతిపెద్ద

## రిజర్వ్ ఆస్తిగా బంగారం



.పసిడి పరుగుకు పట్టపగ్గాల్లేవ్. ప్రపంచంలో రెండవ అతిపెద్ద రిజర్వ్ ఆస్తిగా యూరోని దాటిపోయింది బంగారం. లక్షదాటిన రికార్డు సృష్టించిన బంగారం ఇప్పుడు చారిత్రక మైలురాయిని కూడా దాటేసింది. అమెరికా డాలర్‌ని కూడా మించిపోతే భవిష్యత్తులో ఇక మేలిమి బంగారమే అతి పెద్ద రిజర్వ్ ఆస్తిగా చలామణి కాబోతోంది. యూరోపియన్ సెంట్రల్ బ్యాంక్ నివేదిక ప్రకారం ప్రపంచ అధికారిక రిజర్వు ఆస్తుల్లో 2024లో బంగారం వాటా 24శాతం. పసిడి మెరుపులతో యూరో వాటా 16శాతానికి పడిపోయింది. 20 23లో ప్రపంచ రిజర్వ్ ఆస్తిలో బంగారం వాటా 16.5శాతమే ఉంది. ఏడాది తిరిగేసరికి అది యూరోని కూడా వెనక్కి నెట్టేసింది. ప్రస్తుతం 46శాతం వాటాతో అతి పెద్ద రిజర్వ్ ఆస్తిగా ప్రపంచంలో తన ఆధిపత్యాన్ని కొనసాగిస్తోంది అమెరికన్ డాలర్. 2024లో ప్రపంచ వ్యాప్తంగా కేంద్రబ్యాంకులు వెయ్యి టన్నులకు పైనే బంగారాన్ని కొనుగోలు చేశాయి. ఆ సంవత్సరాంతానికి సెంట్రల్‌బ్యాంకుల దగ్గర బంగారం నిల్వలు 36వేల టన్నులకు చేరుకున్నాయి. 2024లో బంగారం ధరలు ఏకంగా 26శాతం పెరిగాయి. 2025 రెండో త్రైమాసికంలో మరో 25శాతం పెరిగి ట్రాయ్ ఔన్సు ధర రికార్డుస్థాయిలో 3వేల 500డాలర్లకు చేరుకుంది. భౌగోళిక, రాజకీయ, ఆర్థిక కారణాలతో గోల్డ్ రిజర్వులను పెంచుకుంటూ వస్తున్నాయి ప్రపంచదేశాల కేంద్రబ్యాంకులు. మరీ ముఖ్యంగా రష్యా-ఉక్రెయిన్ యుద్ధం మొదలయ్యాక పసిడినే సురక్షిత పెట్టబడిగా భావిస్తున్నాయి వివిధ దేశాల కేంద్రబ్యాంకులు. 2024లో ప్రపంచ బంగారం డిమాండ్‌లో కేంద్రబ్యాంకుల వాటానే 20శాతానికి మించిపోయింది. 2025 మొదటి త్రైమాసికంలో మాత్రం కేంద్రబ్యాంకులు బంగారం కొనుగోళ్లు దాదాపు 33శాతం తగ్గించాయి. ఫెడ్ రేట్ల మార్పులతో రియల్‌ఎస్టేట్‌లో పెట్టుబ డులు తగ్గి అవి బంగారం వైపు మళ్లాయి. మరోవైపు ప్రాంతీయ ఉద్రిక్తతలు, మూడో ప్రపంచ యుద్ధ భయాలతో బంగారం నిల్వలను పెంచుకోవడానికి కేంద్రబ్యాం కులు ప్రాధాన్యమిచ్చాయి.

. చైనా, భారత్ వంటి పెద్దదేశాలు బంగారం కొనుగోళ్లకు ప్రాధాన్యమిస్తుండటం కూడా ప్రపంచ మార్కెట్‌పై ప్రభావం చూపిస్తోంది. 2021 చివరినుంచీ చైనా, భారత్, టర్కీ కలిపి తమ గోల్డ్ రిజర్వులకు 600టన్నులకు పైగా బంగారాన్ని జోడించాయి. ప్రపంచంలో అనిశ్చితి, ఆర్థిక భయాలు కొనసాగుతున్నంత కాలం.. పసిడి మెరుపులు ఏమాత్రం తగ్గవు. యూరోని దాటేసిన గోల్డ్.. ప్రపంచంలోనే రెండవ అతిపెద్ద రిజర్వ్ ఆస్తిగా దూకుడు కొనసాగించబోతోంది. భవిష్యత్తులో ఔన్సుధర 3వేల 800 డాలర్ల మార్క్‌కి చేరుకుంటుందనే అంచనాలున్నాయి. ట్రంప్ రెండోసారి అధ్యక్షుడయ్యాక పట్టపగ్గాల్లేని డాలర్‌కి .. భవిష్యత్తులో పెద్ద సవాలే విసరబోతోంది పసిడి.

### వంట నూనె ధరలు తగ్గించేందుకు

## పతంజలి మాస్టర్ ప్లాన్

**.మలేషియా సర్కార్ సంస్థతో కీలక ఒప్పందం!** దేశంలో అతిపెద్ద కంపెనీలలో ఒకటైన పతంజలి, దేశంలో వంట నూనెల ద్రవ్యోల్బణాన్ని తగ్గించడానికి ఒక మాస్టర్ ప్లాన్‌ను సిద్ధం చేసింది. ఇందుకోసం, పతంజలి మలేషియాతో కలిసి పనిచేస్తోంది. మలేషియా ప్రభుత్వ సంస్థ సవిత్ కినాబాలు గ్రూప్ ఇప్పటివరకు పతంజలి గ్రూప్‌కు 15 లక్షల ఫామ్ విత్తనాలను సరఫరా చేసింది. మలేషియా ప్రభుత్వ సంస్థ పతంజలి గ్రూప్‌తో ఐదు సంవత్సరాల ఒప్పందంపై సంతకం చేసింది. ఇది 2027లో ముగుస్తుంది. ఈ మధ్య కాలంలో ఏజెన్సీ మొత్తం 40 లక్షల ఫామ్ విత్తనాలను సరఫరా చేస్తుంది. మలేషియా భారతదేశానికి పామాయిల్‌ను ప్రధానంగా సరఫరా చేస్తుంది. కానీ ఒక ప్రభుత్వ సంస్థ పామ్ విత్తనాలను సరఫరా చేయడానికి ఒప్పందంపై సంతకం చేయడం ఇదే మొదటిసారి. దిగుమతులపై ఆధారపడటాన్ని తగ్గించడానికి భారతదేశం దేశీయంగా పామాయిల్ సాగును ప్రోత్సహిస్తున్న సమయంలో ఈ చర్య తీసుకోవడం జరిగింది. ఈ ఒప్పందంపై సావిత్ కినాబాలు గ్రూప్ ఫామ్ విత్తన సంబంధిత అనుబంధ సంస్థ సంతకం చేసింది. ఈ అనుబంధ సంస్థ ప్రతి సంవత్సరం పది మిలియన్ పామ్ విత్తనాలను ప్రాసెస్ చేస్తుంది. పతంజలి గ్రూప్ తో 40 లక్షల ఫామ్ విత్తనాల సరఫరా కోసం ఐదేళ్ల ఒప్పందంపై సంతకం చేశామని గ్రూప్ సీడ్ యూనిట్ జనరల్ మేనేజర్ డాక్టర్ జురైని తెలిపారు. ఇప్పటివరకు 15 లక్షల విత్తనాలను పంపిణీ చేశామని చెప్పారు. విత్తనాలను సరఫరా చేయడమే కాకుండా, కంపెనీ కన్సల్టెన్సీ సేవలను అందిస్తుందని, వ్యవసాయ నిపుణులు ఉత్పత్తి ప్రదేశాన్ని సందర్శిస్తారని, నాటిన విత్తనాల నాణ్యతను పర్యవేక్షిస్తామని అధికారి తెలిపారు. భారతదేశంలో నాటిన




తమ ఫామ్ విత్తనాలు మెరుగైన దిగుబడిని ఇస్తున్నాయని గ్రూప్ చీఫ్ సస్టైనబిలిటీ ఆఫీసర్ నజ్లాన్ మొహమ్మద్ అన్నారు. ఈశాన్య ప్రాంతంలో నాటిన మొక్కలు మంచి స్థితిలో ఉన్నాయి. మలేషియా ప్రభుత్వం కొన్ని ప్రాంతాలలో ఫామ్ చెట్లను తిరిగి నాటడానికి సబ్సిడీలను అందిస్తోందని, కాబట్టి స్థానిక డిమాండ్‌ను తీర్చడానికి ప్రభుత్వ సంస్థ భారతదేశానికి విత్తనాల సరఫరాను పరిమితం చేయాల్సి ఉందని మొహమ్మద్ అన్నారు. అయితే, ఫామ్ విత్తనాలను సరఫరా చేయడానికి భారతీయ కంపెనీలతో సహకరించడానికి ప్రభుత్వ సంస్థ ఆసక్తిగా ఉందని ఆయన అన్నారు.

.పతంజలి ప్రణాళిక ఏమిటి?

పతంజలి గ్రూప్ ఈశాన్య భారతదేశంలో ఒక పామాయిల్ మిల్లును ఏర్పాటు చేయాలని యోచిస్తోంది. ఇది 2026 నాటికి పనిచేయడం ప్రారంభిస్తుందని భావిస్తున్నారు. ప్రస్తుతం, భారతదేశంలో దాదాపు 3,69,000 హెక్టార్ల ఫామ్ సాగు అవుతోంది. అందులో దాదాపు 1,80,000 హెక్టార్లు సాగుకు సిద్ధంగా ఉన్నాయి. సాగు విస్తీర్ణం నిరంతరం పెరుగుతోంది. 2024 నాటికి దాదాపు 3,75,000 హెక్టార్లకు చేరుకుంటుంది. సమీప భవిష్యత్తులో అదనంగా 80,000 నుండి ఒక లక్ష హెక్టార్లు జోడించడం జరుగుతుందని భావిస్తున్నారు. ప్రభుత్వం దీనిని 2030 నాటికి 66 లక్షల హెక్టార్లకు విస్తరించాలని లక్ష్యంగా పెట్టుకుంది. దీని ద్వారా 28 లక్షల టన్నుల పామాయిల్ ఉత్పత్తి అవుతుంది.

.ప్రభుత్వ ప్రణాళిక ఏమిటి?

2021-22 ఆర్థిక సంవత్సరంలో ప్రారంభించిన నేషనల్ మిషన్ ఆన్ ఎడిబుల్ ఆయిల్స్-పామ్ ఆయిల్ (%చీవీజుూ-ూ%), ఫామ్ సాగును ప్రోత్సహించడానికి కేంద్ర ప్రభుత్వం ప్రధాన పథకం. దీని కింద, ప్రధానంగా ఈశాన్య భారతదేశం, అండమాన్-నికోబార్ దీవులపై దృష్టి కేంద్రీకరించింది. భారతదేశం మొత్తం పామాయిల్ ఉత్పత్తిలో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కేరళ 98 శాతం వాటాను కలిగి ఉన్నాయి.

## గోల్డ్ ఈటీఎఫ్‌లతో గోల్డెన్ ఛాన్స్

.ఎల్ఐసీ ఎంఎఫ్ గోల్డ్ ఈటీఎఫ్ మూడు సంవత్సరాల కాలంలో 23.32 శాతం వార్షిక రాబడిని ఇచ్చింది. దీని నిర్వహణలో ఉన్న ఆస్తులు రూ. 330 కోట్లు కాగా మే 9, 2025 నాటికి దాని నికర ఆస్తి విలువ (ఎన్ఏవీ) రూ. 8,848.3616గా ఉంది. దేశీయ బంగారం ధరతో పోలిస్తే ఈ ఈటీఎఫ్ నవంబర్ 2011లో ప్రారంభమైనప్పటి నుంచి 8.42 శాతం వార్షిక రాబడిని ఇచ్చింది. యూటీఐ గోల్డ్ ఎక్స్ఛేంజ్ ట్రేడెడ్ ఫండ్ మూడు సంవత్సరాల కాల వ్యవధిలో 23.14 శాతం వార్షిక రాబడిని ఇచ్చింది. దీని ఏయూఎం రూ. 1,983 కోట్లు కాగా మే 9, 2025 నాటికి దాని ఎన్ఏవీ రూ. 82.5825గా ఉంది. బంగారం దేశీయ ధరతో పోలిస్తే ఈ ఫండ్ మార్చి 2007లో ప్రారంభమైనప్పటి నుంచి 12.65 శాతం వార్షిక రాబడిని ఇచ్చింది. ఇన్వెస్కో ఇండియా గోల్డ్ ఈటీఎఫ్ 3 సంవత్సరాలలో 22.84 శాతం వార్షిక రాబడిని అందించింది. దీని ఆస్తి బేస్ రూ. 277 కోట్లు కాగా, మే 9, 2025 నాటికి దాని యూనిట్ ధర రూ. 8,528.7274గా ఉంది. దేశీయ బంగారం ధరతో పోలిస్తే ఈ ఫండ్ మార్చి 2010లో ప్రారంభించినప్పటి నుండి 11.24 శాతం వార్షిక రాబడిని ఇచ్చింది. క్వాంటం గోల్డ్ సేవింగ్స్ ఫండ్ మూడు సంవత్సరాల కాల వ్యవధిలో గోల్డ్ ఇటిఎఫ్ 22.69 శాతం వార్షిక రాబడిని ఇచ్చింది. దీని ఏయూఎం రూ. 192 కోట్లుగా ఉంటే మే 9, 2025 నాటికి దాని ఎన్ఏవీ రూ. 37.5149గా ఉంది. బంగారం దేశీయ ధరతో పోలిస్తే ఈ ఫండ్ మే 2011లో ప్రారంభమైనప్పటి నుంచి 9.86 శాతం వార్షిక రాబడిని ఇచ్చింది.

### ఫాస్టాగ్ వార్షిక పాస్..

## పొందడం ఎలా?




.వార్షిక టోల్ పాస్‌తో ఎక్స్‌ప్రెస్‌వేలు, జాతీయ రహదారులపై ప్రయాణించడం ప్రయోజనకరంగా ఉంటుంది. ఇది సమయం, డబ్బు రెండింటినీ ఆదా చేస్తుంది. కొత్త వ్యవస్థ ఆగస్టు 15 నుండి ప్రారంభమవుతుంది. రోడ్డు రవాణా, రహదారుల మంత్రిత్వ శాఖ కూడా తన నోటిఫికేషన్‌ను జారీ చేసింది. వార్షిక టోల్ పాస్‌తో 200 ట్రిప్పుల వరకు మాత్రమే మినహాయింపు అందుబాటులో ఉంటుంది. దీనిపై అపరిమిత ప్రయాణానికి వర్తించదు. కేంద్ర రోడ్డు రవాణా మంత్రి నితిన్ గడ్కరీలో చేసిన ప్రకటన ప్రకారం.. రూ. 3,000 పాస్ ఒక సంవత్సరం లేదా గరిష్టంగా 200 ట్రిప్పుల వరకు చెల్లుబాటు అవుతుంది. మరి డ్రైవర్ 210వ ట్రిప్ చేస్తే అతను టోల్ చెల్లించాల్సి ఉంటుందా లేదా మరేదైనా ఎంపిక ఉంటుందా? తెలుసుకుందాం. వార్షిక టోప్ పాస్ ధర రూ. 3,000. ఒక సంవత్సరం చెల్లుబాటు లేదా 200 ట్రిప్పుల పరిమితితో ఉంటుంది. ఈ పథకం నిర్వహించే జాతీయ రహదారులు, ఎక్స్‌ప్రెస్‌వేలలో వర్తిస్తుంది. అయితే, దేశంలో కొత్త వ్యవస్థ వర్తించని అనేక ఎక్స్‌ప్రెస్‌వేలు, రాష్ట్ర రహదారులు ఉన్నాయి. డ్రైవర్లు దీనిని గుర్తుంచుకోవాలి.

.200 ట్రిప్పులు పూర్తి చేసిన తర్వాత ఏమి చేయాలి?

HAI ప్రకారం.. ఈ పాస్ ఒక సంవత్సరం లేదా 200 ట్రిప్పులకు చెల్లుతుంది. ఎవరైనా హైవే గుండా రోజూ వెళ్లి నాలుగు నెలల్లో 200 ట్రిప్పులు పూర్తి చేస్తే వారు మళ్ళీ వార్షిక టోప్ పాస్ తీసుకోవలసి ఉంటుంది. ఈ విధంగా ఒక సంవత్సరంలో మూడు వార్షిక పాస్‌లను తీసుకోవచ్చు. దీనిపై ఎటువంటి పరిమితి లేదు. ఒక డ్రైవర్ తనకు కావలసినన్ని ఏటీపీలను తీసుకోవచ్చు.

.200 కంటే తక్కువ ట్రిప్పులు ఉంటే?

ఒక డ్రైవర్ వార్షిక టోల్ పాస్ తీసుకొని నేషనల్ హైవే లేదా ఎక్స్‌ప్రెస్‌వేపై తక్కువ ప్రయాణించి 200 ట్రిప్పులు పూర్తి చేయకపోతే అందులో మిగిలి ఉన్న డబ్బు తిరిగి వెనక్కి రాదు. అలాగే బదిలీ చేయడం అంటూ ఉండదు. మిగిలిన మొత్తం డబ్బు లాప్స్ అవుతుంది. అందుకే దానిని ఉపయోగించడం ప్రయోజనకరంగా ఉంటుంది.

.పాస్‌ను ఎక్కడ యాక్టివేట్ చేయాలి?

వార్షిక టోల్ పాస్‌ను యాక్టివేషన్ చేయడం, పునరుద్ధరించడం అనేది ప్రభుత్వం త్వరలో రాజ్‌మార్గ్ యాత్ర యాప్,' చెందిన అధికారిక వెబ్‌సైట్‌లలో అందుబాటులో ఉంచే ప్రత్యేక లింక్ ద్వారా సాధ్యమవుతుంది. యాక్టివేషన్ ప్రక్రియను పూర్తి చేయడానికి వినియోగదారులు వారి వాహన వివరాలు, అందించాల్సి ఉంటుంది.



## వర్షాల కోసం కప్పతల్లి ఆట

- రేగడి మద్దికుంటలో గ్రామ దేవతలకు పూజలు



**సుల్తానాబాద్, జూన్19 (నినాదం న్యూస్):** వర్షాల కోసం గ్రామ ప్రజలువారణదేవునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఇంటింటా తిరిగి కప్ప త ల్లి ఆటాడారు. గురువారం సుల్తానాబాద్ మండ లం రేగడి మద్దికుంట గ్రామంలో రైతులు,ప్రజలు ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని, వర్షాల కోసం కప్పతల్లి ఆట ఆడారు. ఈ క్రమంలో ఇంటింటికి వెళ్ళగా మహిళలు జలాభిషేకం చేశారు. అనంత రం హను మాన్ ఆలయంలో,పెద్దమ్మ,పోచమ్మ త ల్లి, బొడ్రాయి గ్రామ దేవతలకు జలాభిషేకం చేశా రు.వర్షాలుకురవాలని ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో సుద్దాల సింగిల్ విండో చైర్మన్ గడ్డం మహిపాల్ రెడ్డి, రవీందర్ రెడ్డి, సతీ ష్, నరసయ్య, స్వామి, తిరుపతి రెడ్డి, వెంకట్ రెడ్డి, రవీందర్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## దేశాభివృద్ధి బీజేపీతోనే సాధ్యం



**మంథని, జూన్19 (నినాదం న్యూస్) :** దేశ అభివృద్ధి బీజేపీతోనే సాధ్యమని బీజేపీ నాయకులు పేర్కొన్నారు. గురువారం మంథని మున్సిపల్ పరిధి బోయిన్ పేట వాసులకు బిజెపి పట్టణ అధ్యక్షుడు సబ్బాని సంతోష్ ఆధ్వర్యంలో సంకల్ప సభ నిర్వహించారు. ఈ సందర్భంగా బిజెపి కేంద్రంలో ప్రవేశపెట్టినటువంటి సంక్షేమ పథకాల గురించి వారు అవగాహన చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ కొండపాక సత్య ప్రకాష్, జిల్లా కౌన్సిల్ మెంబర్ బోగోజు శ్రీనివాస్, నాయకులు వోజ్జాల మురళీకృష్ణ, బోయిని పేట వాసులు ఓడ్నాల శ్రీనివాస్, పోలు కనకరాజు, తదితరులు పాల్గొన్నారు.

# అంతర్గాంలో నూతన సబ్ స్టేషన్‌కు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే



**గోదావరిఖని, జూన్19 (నినాదం న్యూస్) :** పెద్దపల్లి జిల్లా అంతర్గాం మండలంలో రూ. 2.29 కోట్ల వ్యయంతో నిర్మించబోయే 33/11 కె.వి. సబ్ స్టేషన్ కు శంకుస్థాపన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.ఈ కార క్రమానికి రామగుండం శాసనసభ్యులు ఎం.ఎస్. రాజ్ ఠాకూర్ ముఖ్య అతిథిగా హాజరై శంకుస్థాపన చేశారు. టి.టి.ఎస్. అంతర్గాం వద్ద, నూకాంబిక దేవాలయం కేంద్రంగా జరిగిన ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ అధికారులు మరియు కాంగ్రెస్ పార్టీ అంతర్గాం మండల నాయకులు పాల్గొన్నారు. ఈ సబ్ స్టేషన్ ద్వారా గోలివాడ, అంతర్గాం విలేజ్, అంతర్గాం టౌన్, ఎల్లంపల్లి, మురుమూరు, పెద్దంపేట గ్రామాలకు నిరంతర విద్యుత్ సరఫరా అందించబడి, స్థానిక రైతులు, వ్యాపారులు, ప్రజలకు ప్రయోజనం కలగనుందన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మాట్లాడుతూ, రాష్ట్రంలోని గ్రామీణ ప్రాంతాల్లో విద్యుత్ సదుపాయాల పెంపు ద్వారా అభివృద్ధికి బీజం వేస్తున్నాం అని తెలిపారు ఈ కార్యక్రమం లో జిల్లా అధికారి కె. మాధవరావు ( ఎస్ ఈ ) డివిజన్ ఇంజనీర్ . వి. ప్రభాకర్ ( డిఈ), సబ్ డివిజన్ ఇంజనీర్ ఈ. రమేష్ ( ఏడిఈ ),డివిజన్ ఇంజనీర్ / టెక్నికల్. బి. రవి, ఏ. శంకర్ (ఏఈ) సిబ్బంది, అధికా రులు పోలీసు యంత్రాంగం, అంత ర్గాం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ట్రాఫిక్ రూల్స్‌పై కాకతీయ విద్యార్థులకు అవగాహన

- మంథని ఎస్సై డి.రమేష్



**మంథని టౌన్ జూన్ 19 (నినాదం న్యూస్) :** ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమాలను పాటించి ప్రమాదాలు జరగకుండా అవగాహన కలిగి ఉండాలని మంథని ఎస్ఐ డి.రమేష్ అన్నారు. గురువారం మంథని పట్టణంలోని కాకతీయ హై స్కూల్ లో విద్యార్థినీ ,విద్యార్థులకు ట్రాఫిక్ రూల్స్ పై అవగాహన కల్పించారు. రహదారి పై ట్రాఫిక్ నియమాలు ఎలా ఉంటాయో విద్యార్థులకు సూచించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమాలను పాటిస్తూ హెల్మెట్ ధరించాలని ,మద్యం సేవించి వాహనాలు నడపరాదని ,డ్రైవింగ్ చేస్తూ ఫోన్లో మాట్లాడరాదని అన్నారు. ట్రాఫిక్ నిబంధనలను పాటించకుండా డ్రైవింగ్ చేసిన , అలాగే మైనర్లు వాహనాలు నడిపిన, త్రిబుల్ రైడ్ చేసిన చట్టరీత్య చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కాకతీయ ప్రిన్సిపాల్ ప్రదీప్ రెడ్డి, ట్రాఫిక్ సిబ్బంది ,పోలీసులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ క్రీడా పాఠశాలల్లో ప్రవేశాలకు విద్యార్థులకు క్రీడా పోటీలు

- పోటీలను ప్రారంభించిన సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్

**మంథని టౌన్, జూన్19 (నినాదం న్యూస్) :** తెలంగాణ లోని స్పోర్ట్స్ స్కూల్స్ లో ప్రవేశాలకు మంథని క్రీడా మైదానం లో నిర్వహించిన క్రీడా పోటీలను సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ గురువారం ప్రారంభించారు. హకీమ్ పేట, కరీంనగర్, ఆదిలాబాద్ లో ఉన్న స్పోర్ట్స్ స్కూల్స్ లో ప్రవేశాలకు కొరకు మండల విద్యాధికారి దాసరి లక్ష్మి ఆధ్వర్యంలో అర్హులైన విద్యార్థులకు పలు పోటీలను నిర్వహించి విద్యార్థులను ఎంపిక చేశారు. ఈ పోటిల్లో గెలుపొందిన విద్యార్థులకు జిల్లా స్థాయిలో ఈ నెల 25,26వ తేదిల్లో పోటీలు ఉంటాయని సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ తెలిపారు. విద్యార్థుల్లో క్రీడా నైపుణ్యం వెలికి తీసి శిక్షణ ఇచ్చేందుకు ప్రభుత్వం ఈ పోటీలు నిర్వహిస్తుందని తెలిపారు. ఈ పోటిల్లో 20మంది పోల్గొన్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ హై స్కూల్ ప్రధానోపాధ్యాయుడు సురేష్ కుమార్, మంథని మండల కోఆర్డినేటర్ కొమురోజు శ్రీనివాస్, దొమ్మటి రవి, అవధానుల మాధురి, సమ్మయ్య, సీఆర్పీలు మల్లన్న, సుప్రజ, రాధిక, స్వప్న,తదిరరులు పాల్గొన్నారు.

## భూభారతితో భూ సమస్యలకు సరైన పరిష్కారం




**మంథని జూన్ 19 (నినాదం న్యూస్) :** గ్రామాల్లో నెలకొన్న భూ సమస్యల కు భూ భారతి చట్టం తో సరైన పరిష్కారం లభిస్తుందని, రైతులు ఈ చట్టాన్ని ఉపయోగించుకొని లబ్ది పొందాలని మంథని సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ కోరారు. ఈ మేరకు గురువారం మంథని మున్సిపల్ కార్యాలయ ఆవరణలో భూ భారతి చట్టం పై రెవెన్యూ సదస్సును నిర్వహించారు. ఈ సదస్సులో తహశీల్దార్ కుమారస్వామి రైతులకు భూ భారతి చట్టం గురించి వివరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ధరణి తో పేరుకు పోయిన సమస్యలన్నిటికీ భూభారతి చట్టం చక్కని పరిష్కారం చూపిస్తుందని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఐటీ, పరిశ్రమలు, శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు భూభారతి చట్టాన్ని ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకుని అమలు చేస్తున్నారని అన్నారు. ఈ సందర్భంగా పలువురు రైతులు తమ భూ సమస్యలపై రెవెన్యూ అధికారులకు దరఖాస్తులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఐ అనిల్ రెడ్డి, రెవెన్యూ సిబ్బంది సతీష్, మధుకర్, వరలక్ష్మి, శ్రీనివాస్, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# నారాయణ పాఠశాల గుర్తింపు రద్దు చేయాలి

- వామపక్ష విద్యార్థి సంఘాల నాయకులు ధర్నా



**మంచిర్యాల ప్రతినిధి, జూన్19 (నినాదం న్యూస్):** మంచిర్యాల జిల్లా కేంద్రంలోని నారాయణ పాఠశాల ఎలాంటి నిబంధనలు పాటించకుండా పాఠశాలల్లోనే అక్రమంగా పుస్తకాలు అమ్ముతూ, ఎంఆర్పి రేటు లేకుండా పుస్తకాలపై టై, బెల్ట్, షూ పేర్లతో 5000 నుండి 15000 వరకు విద్యార్థి తల్లిదండ్రులను మభ్యపెడుతూ వసూలు చేస్తున్నారని వామపక్ష విద్యార్థి సంఘాల నాయకులు పేర్కొన్నారు. గురువారం పాఠశాల ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు ఏ ఒక్క పాఠశాలల్లో కూడా పుస్తకాలు అమ్మే విధానం లేదు కానీ కార్పొరేట్ ప్రైవేట్ విద్యాసంస్థల్లో మాత్రం విద్యార్థులను తల్లిదండ్రులను ఒత్తిడి తీసుకొస్తూ ఇక్కడే పుస్తకాలు టై, బెల్ట్, షూ కొనాలని వేల రూపాయలు వసూలు చేస్తున్నారని తెలిపారు. అడ్మిషన్లు పేరుతో లక్షల రూపాయలు ఫీజులు తీసుకుంటున్నారని ఈ సమస్యపై వామపక్ష విద్యార్థి సంఘాలుగా నారాయణ పాఠశాలలను ధర్నా చేయగా మంచిర్యాల విద్యాశాఖ అధికారులు ఎంఈఓ వచ్చి నామమాత్రంగా చుట్టం చూపుగా వచ్చి వెళ్లడం జరిగిందని పేర్కొన్నారు. విద్యాశాఖ అధికారులు కేవలం కార్పొరేట్ ప్రైవేట్ విద్యా సంస్థలకు కొమ్ముకాస్తున్నారని దీనిపై కలెక్టర్ స్పందించి సంబంధిత విద్యాశాఖ అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. విద్యార్థి తల్లిదండ్రులను మభ్యపెడుతూ అధిక ఫీజులు వసూలు చేస్తూ ఎమ్మార్పీ ధర లేనటువంటి పుస్తకాలు అమ్ముతున్న నారాయణ పాఠశాల గుర్తింపును రద్దు చేయాలని వామపక్ష విద్యార్థి సంఘాలుగా డిమాండ్ చేస్తున్నామని తెలిపారు. లేని యెడల రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన నిర్వహించి సెక్రటేరియట్ కార్యాలయంలో విద్యాశాఖ అధికారులపై ఫిర్యాదు చేస్తామని డిమాండ్ చేస్తున్నాం. అంతేకాకుండా మా దృష్టికి వచ్చిన ఏ ఒక్క పాఠశాలను కూడా ఇదే తరహా ఉద్యమాలు చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పి డిఎస్ యు రాష్ట్ర ఉపాధ్యక్షులు డి.శ్రీకాంత్, ఏఐఎస్బి జిల్లా కార్యదర్శి సన్నీ గౌడ్, యు ఎస్ ఎఫ్ ఐ జిల్లా కార్యదర్శి మిట్టపల్లి తిరుపతి, జిల్లా నాయకులు పి.సికిందర్ సుమన్,మనిచరణ్ విద్యార్థి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# దైనందిన జీవితంలో యోగాను ఒక భాగం చేసుకోవాలి

- టీజీడబ్ల్యూఆర్ఎస్ బాలుర జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ జీ.యాదగిరి



**కొమురం భీం ఆసిఫాబాద్ ప్రతినిధి, జూన్ 19(నినాదం న్యూస్) :** దైనందిన జీవితంలో యోగాను ఒక భాగం చేసుకోవాలని, యోగా కోసం కొంత సమయం కేటాయించుకుని ఆరోగ్యాన్ని పెంపొందించుకోవాలని టిజిడబ్ల్యూఆర్ఎస్ బాలుర జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ జి.యాదగిరి అన్నారు. అంతర్జాతీయ యోగా దశాబ్ది వేడుకలు పురస్కరించుకొని జిల్లా కేంద్రంలోని టిజిడబ్ల్యూఆర్ఎస్ బాలుర జూనియర్ కళాశాలలో గురువారం నిర్వహించిన యోగ, ఆయుర్వేదిక్ వైద్య శిబిరానికి అడ ప్రభుత్వ ఆయుర్వేద వైద్యశాల వైద్యురాలు శిల్పా మోహన్ తో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ యాదగిరి మాట్లాడుతూ ఆరోగ్యానికి మించిన సంపద లేదని, ప్రతి ఒక్కరు నిత్యం యోగా కొరకు కొంత సమయం కేటాయించుకొని ఆరోగ్యాన్ని పెంపొందించుకోవాలన్నారు. ఇందులో భాగంగా ప్రజలకు అవగాహన కల్పించేందుకు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఆయుష్ సిబ్బంది శంకర్, గౌతమి, యోగా శిక్షకులు జీవన్, పాఠశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# పొట్యాలలో 42 మంది లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల పత్రాలు పంపిణీ



**గోదావరిఖని జూన్ 19 (నినాదం న్యూస్) :** ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద లబ్ధిదారులకు మంజూరు చేసిన ఇళ్ల పత్రాలను పంపిణీ చేసే కార్యక్రమం అంతర్గాం మండలంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా పొట్యాల గ్రామానికి చెందిన 42 మంది లబ్ధిదారులకు ఇళ్ల మంజూరు పత్రాలను అందజేశారు.ఈ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే, గ్రామ తాజా మాజీ సర్పంచ్ ఎదులాపురం నీరజ వెంకటేష్ కలిసి లబ్ధిదారులకు పత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్ మాట్లాడుతూ, ప్రభుత్వం గిరిజ నులు, దళితులు, పేదల అభివృద్ధి కోసం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తుందన్నారు . ఇందులో భాగంగా ఇళ్ల పథకం ద్వారా అర్హులైన వారికి శాశ్వత నివాసం కల్పించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు.గ్రామ సర్పంచ్ మాట్లాడుతూ, ఇదే గ్రామానికి చెందిన అనేకమందికి ఈ పథకం ద్వారా ఇల్లు మంజూరు కావడం సంతోష కరమైన విషయమని అన్నారు. లబ్ధిదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.లబ్ధిదారులు సైతం తమ ఆనం దాన్ని వ్యక్తం చేస్తూ, ఇలాంటి పథకాలను అమలు చేస్తున్న ప్రభుత్వా నికి ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఓబీసీ సెల్ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు పెండ్యాల మహేష్, మార్కెట్ కమిటీ చైర్మన్ గడ్డం తిరుపతి, వైస్ చైర్మన్ మడ్డి తిరుపతి గౌడ్,అంతర్గాం మండలం కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ సింగం కిరణ్ గౌడ్, అంతర్గాం ఎమ్మార్వో రవీందర్ పటేల్,ఎంపీడీవో, గ్రామ రెవెన్యూ అధికారి, స్థానిక ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా రాహుల్ గాంధీ వేడుకలు



**మంచిర్యాల ప్రతినిధి, జూన్ 19(నినాదం న్యూస్):** కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు గురువారం జిల్లావ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. టిపిసిసి వైస్ ప్రెసిడెంట్ సత్యనారాయణ , నస్పూర్ మున్సిపల్ మాజీ చైర్మన్ సురిమిళ్ళ వేణు సిసిసి కార్నర్ వద్ద కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాహుల్ గాంధీ కృషి వల్ల కులగణన సాధ్యమైందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు పూదరి తిరుపతి , మాజీ జిల్లా యూత్ అధ్యక్షుడు తాళ్ల సంపత్ రెడ్డి గారు, డిసిసి జనరల్ సెక్రెటరీ భూపతి శీను గారు, జిల్లా మైనార్టీ అధ్యక్షుడు ఖలీద్ గారు, జిల్లా మహిళా అధ్యక్షురాలు పెంట రజిత గారు, కార్పొరేషన్ మహిళా అధ్యక్షురాలు గజ్జల హేమలత తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలంతా ఆరోగ్యంగా ఉండాలి

- ఎడ్ల వెంకటమ్మ చారిటీ ఫౌండర్ ఎడ్ల శ్రీనివాస్



**మంథని జూన్ 19 (నినాదం న్యూస్):** ప్రజ లంతా ఆరోగ్యంగా ఉండాలని మంథని కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఎడ్ల శ్రీనివాస్ అన్నారు. ఎడ్ల శ్రీనివాస్ తల్లి ఎడ్ల వెంకటమ్మ పేరు మీద ఏర్పాటు చేసిన చారిటీ ఆధ్వర్యంలో గురువారం మంథని మండలం పోతా రం గ్రామంలో మెగా ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరంలో మెడికవర్ ఆసుపత్రి వైద్య సిబ్బంది, పటేల్ ఐ కేర్ ఆస్ప త్రి సహకారంతో గ్రామస్తులకు ఉచిత రోగని ర్ధారణ పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భం గా చారిటీ చైర్మన్ ఎడ్ల శ్రీనివాస్ మాట్లాడుతూ గ్రామ ప్రజలకు సూపర్ స్పెషా లిటీ వైద్య సేవలు అందించడమే లక్ష్యంగా వైద్య శిబిరం ఏర్పాటు చేయడం జరిగిందని, వైద్య శిబిరా నికి సహకరించిన వైద్య సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు. గ్రామస్తులు ఆరోగ్య విధానాలపైన అవగాహన కలిగి ఉండాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో చారిటీ సభ్యులు ఎడ్ల సుమంత్, బండారి సమ్మయ్య, ఎడ్ల ఆదిత్య, బండి లిరిష్, తోగారి నరేందర్, సమ్మ రాజు, రమేష్, శ్రీ వైద్య ఫౌండేషన్ చైర్మన్ బుద్ధార్తి సతీష్ కుమార్, మెడికవర్ ఆసుపత్రి సెంటర్ హెడ్ గుర్రం కిరణ్, వైద్యులు సురేష్, మార్కెటింగ్ మేనేజర్ కోట కరుణాకర్, కోఆర్డినేటర్ శ్రీకాంత్, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ శ్రీనివాస్, గ్రామస్తులు పాల్గొన్నారు.

## పోలీస్ కుటుంబాలకు అండగా నిలుస్తాం

- జిల్లా ఎస్పీ కాంతిలాల్ పాటిల్



**కొమురం భీం ఆసిఫాబాద్ ప్రతినిధి, జూన్ 19(నినాదం న్యూస్) :** పోలీస్ కుటుంబాలకు అండగా ఉంటామని జిల్లా ఎస్పీ కాంతిలాల్ పాటిల్ అన్నారు. కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కాగజ్ నగర్ పోలీస్ స్టేషన్ లో కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తూ సిర్పూర్ యూ కు చెందిన మడావి ఆనంద్ కుమార్ గత ఏడాది ఏప్రిల్ 11న గుండెపోటుతో మరణించగా ఆయన సతీమణి గంగామణి కి భద్రత ఎక్స్గ్రేషియా 8,00,000/- రూపాయల చెక్కు ను గురువారం జిల్లా ఎస్పీ కాంతి లాల్ పాటిల్ ఐపిఎస్ జిల్లా పోలీస్ కార్యాలయం లో అందజే శారు. ఈ సందర్భంగా మరణించిన కానిస్టేబుల్ కుటుంబ ప్రస్తుత స్థితిగతులను ఎస్పీ అడిగి తెలుసుకున్నారు. వారి కుటుంబానికి పోలీస్ శాఖ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని, ప్రభుత్వపరంగా అందాల్సిన ఇతర బెనిఫిట్లను తక్షణమే అందజేసేవిదంగా చూస్తామని వారి కుటుంబానికి భరోసా ఇచ్చారు. పోలీస్ సిబ్బంది కుటుంబాల సంక్షేమం పట్ల ప్రత్యేక శ్రద్ధ కనబర్చడం తో పాటు వారి కుటుంబాలకి అండగా ఉంటామని ఎస్పీ అన్నారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ రాణా ప్రతాప్, జిల్లా పోలీస్ సంఘం అధ్యక్షులు విజయ శంకర్ రెడ్డి, ఆర్.ఐ అడ్మిన్ పెద్దన్న, జిల్లా పోలీసు కార్యాలయ ఎ.ఓ శ్రీనివాస్, సూపరిండెంట్ ఖలీల్ లు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల సమస్యలపై పోరాటం చేసేది టీడబ్ల్యూజేఎఫ్

- సంఘాన్ని విచ్ఛిన్నం చేస్తే ఊరుకోం



**మంచిర్యాల ప్రతినిధి, జూన్ 19(నినాదం న్యూస్) :** మంచి ర్యాల జిల్లాలో తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ సంఘా న్ని విచ్ఛిన్నం చేయాలని చూస్తే చూస్తూ ఊరుకునేది లేదని సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు తొట్ల మల్లేష్, చింతకింది మధుసూదన్ లు తెలిపారు. గురువారం నస్పూర్ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ, గత కొన్ని సంవత్సరాలుగా జర్నలిస్టుల సమస్యలపై సంఘం తరపున అనేక పోరాటాలు చేస్తున్నామని, కరోనా సమయంలో సేవా కార్యక్రమాలు చేపట్టినట్లు తెలిపారు. ఈనెల 14న వేంపల్లిలోని మంచిర్యాల గార్డెన్స్ లో జరిగిన టీడబ్ల్యూజేఎఫ్ మంచిర్యాల జిల్లా మూడో మహాసభలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి. బసవపున్నయ్య, రాష్ట్ర కార్యదర్శి చంద్రశేఖర్, ఉపాధ్యక్షులు రాజశేఖర్ లు జిల్లా కమిటీని ప్రకటించారని, జిల్లా ఇంచార్జ్ గా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బసవపున్నయ్య ఉండగా, రాష్ట్ర అధ్యక్షుడు సోమయ్య జర్నలిస్టుల మధ్య విభేదాలు సృష్టిస్తూ, సన్నాహక కమిటీల పేరిట సంఘాన్ని విభజించే ప్రయత్నం చేస్తూ సంఘ వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడుతున్నారని అన్నారు. ఇదే విషయాన్ని రాష్ట్ర కమిటీ దృష్టికి తీసుకెళ్లగా వారు సానుకూలంగా స్పందించి, రాష్ట్ర కమిటీలో చర్చించి ఇటీవలే ఒక కోర్ కమిటీ ఏర్పాటు చేశారని, కోర్ కమిటీ నిర్ణయాలకు వ్యతిరేకంగా జిల్లాలో ఇదివరకే కమిటీ ఉండగా మరో కమిటీ ఏర్పాటు చేసేందుకు, జర్నలిస్టుల మధ్య చిచ్చు పెట్టేందుకు ప్రయత్నం చేస్తున్నారని, సన్నాహక కమిటీ ఆధ్వర్యంలో జరిగే మహాసభలు చెల్లవని, త్వరలోనే వారికి బుద్ధి వచ్చేలా రాష్ట్ర కమిటీ నిర్ణయం తీసుకుంటుందని పేర్కొన్నారు. తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ సంఘ సభ్యులు ఎవరు కూడా కొత్తగా వచ్చిన వారి మాటలు నమ్మి మోసపోవద్దని కోరారు. త్వరలో రాష్ట్ర కమిటీ పత్రికా ముఖంగా పూర్తి వివరాలు తెలియజేస్తుందని అన్నారు. సంఘాన్ని విచ్ఛిన్నం చేస్తే చూస్తూ ఊరుకునేది లేదని, సంఘం బలోపేతానికి పని చేసేందుకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ జిల్లా ఉపాధ్యక్షులు గొర్రె లక్ష్మణ్, అరికిళ్ల జీవన్ బాబు, స్టేట్ కౌన్సిల్ మెంబర్ గోపతి సత్తయ్య, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో మాజీ మంత్రి బాధితులకు పరామర్శ



**ధర్మారం జూన్ 19 (నినాదం న్యూస్) :** మండలంలో చామనపల్లి గ్రామంలో ఇటీవల విద్యుత్ షాక్ తో 52 గొర్రెలు మృతిచెందగా ఈరోజు మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ సంఘటన స్థలాన్ని పరిశీలించి బాధితులను పరామర్శించారు ఈ సందర్భంగా కొప్పుల మాట్లాడుతూ బి ఆర్ఎస్ ప్రభుత్వంలో గొర్రెల చనిపోతే నష్టపరిహారాన్ని అందించేందుకు స్కీమ్ ఉండేదని గుర్తు చేశారు కాంగ్రెస్ ప్రభుత్వం లో ఈ పథకం లేకుండా పోయిందని ఆయన అన్నారు. నంది మేడారం గ్రామంలో బొడ్డు మోహన్రావు అనారోగ్యంతో మృతి చెందగా వారి కుటుంబాన్ని పరామర్శించి వారికి ఆర్థిక సహాయాన్ని కూడా అందించాడు అలాగే అదే గ్రామానికి చెందిన గోళ్ళ కమలాకర్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన వారి కుటుంబాన్ని పరామర్శించి వారికి మన ధైర్యాన్ని నింపాడు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట బలరాం రెడ్డి పార్టీ అధ్యక్షులు రాచూరి శ్రీధర్ మెట్ట తిరుపతి సాన రాజేందర్ సామంతుల రాజమల్లయ్య సంధినేని కొమరయ్య మిట్ట తిరుపతి, చంద్రశేఖర్ నలినీకాంత్ దాడి సది బొంగాని తిరుపతి ఆవుల శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

# రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమం

# జోడెద్దుల్లా పరిగెడుతున్నాయి

**ఇందిరమ్మ ఇండ్లు నిరంతరం ప్రక్రియ**

**అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు**

**భూ భారతి చట్టం ద్వారా భూ సమస్యలకి శాశ్వత పరిష్కారం**

**మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి**

**విభళపురం గ్రామంలో ఇండ్లు పరిశీలన**



**కోదాడ (మోతే), జూన్ 19 (నినాదం న్యూస్)** : రాష్ట్రములో అభివృద్ధి, సంక్షేమం జోడేద్దులా పరిగెడుతున్నాయని రాష్ట్ర రెవిన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు. గురువారం మోతె మండలం విభళపురం గ్రామంలో నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇండ్లను జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్, కోదాడ శాసన సభ్యురాలు నలమాద ఉత్తమ్ పద్మావతి రెడ్డిలతో కలిసి రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రజల దీవెనలతో ప్రజా ప్రభుత్వం ఏర్పడినదని ఆర్థిక సమస్య లు ఎదురైనా ప్రజలకి సొంత ఇంటి కల నెరవెర్చాలని ప్రతి నియోజక వర్గానికి 3500 ఇండ్లు చొప్పున రాష్ట్ర వ్యాప్తంగా ఈ సంవత్సరంకి 4.5 లక్షల ఇండ్లు మంజూరు చెసామని, రాబోయే రోజుల్లో మొత్తం 20 లక్షల ఇండ్లు నిర్మించి వచ్చే ఎన్నికల నాటికి ఇండ్లు లేని వారు లేకుండా చేసేందుకు ప్రజా ప్రభుత్వం అర్హులైన ప్రతి ఒక్కరికి ఇండ్లు నిర్మిస్తుందని ఇది నిరంతర ప్రక్రియ అని తెలిపారు. విభళాపురం గ్రామంలో 146 ఇండ్లు మంజూరు చేయగా 74 ఇండ్ల పనులు మొదలు పెట్టి వివిధ దశలలో కొనసాగుతున్నాయని మిగిలిన వారు కుడా త్వరగా పనులు మొదలు పెట్టాలని, ఇందిరమ్మ ఇల్లు పేదవాడికి ఉపయోగ పడేలా ఒక వంట గది, ఒక టాయిలెట్ తో కలిపి 400-600 చదరపు అడుగుల్లో నిర్మించాలని సూచించారు. బేస్ మెంట్ పూర్తి అవ్వగానే 1 లక్ష, స్లాబ్ లెవల్ వరకు గోడలు పూర్తి అవ్వగానే 1 లక్ష, స్లాబ్ పూర్తి అవ్వగానే 2 లక్షలు, మొత్తం ఇల్లు పూర్తి అయి గృహ ప్రవేశం చేసే నాటికి 1 లక్ష రూపా యలు మొత్తం 5 లక్షలు నాలుగు విడతలుగా ప్రతి సోమవారం లబ్ధిదారుల అకౌంట్లో డబ్బులు పడతాయని తెలిపారు.

భూ భారతి చట్టం అమలులో భాగంగా రెవిన్యూ సదస్సుల ద్వారా ఒక్క రూపాయి ఖర్చు లేకుండా అధికారులే ప్రజల వద్దకి వచ్చి సమస్య లు పరిష్కరించేందుకు జూన్ 20వరకు వస్తున్నార ని తెలిపారు. భూ భారతి చట్టం ద్వారా ప్రతి సమస్య కి పరిష్కారం చూపటం జరుగుతుందని వచ్చే ఆగస్టు 15 నాటికి భూ సమస్యలు పరిష్క రించేందుకు జిల్లా కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, ఆర్డీవోలు, తహసీల్దార్లు కూడ రైతు కుటుంబాల నుండి వచ్చినవారు ఉన్నారని, అధికారులు క్షేత్ర స్థాయిలో పరిశీలించి రైతులు ఇబంది పడకుం డా పారదర్శకంగా చట్టం అమలుచేయాలని సూ చించారు. ఇందిరమ్మ ఇండ్లు, నూతన రేషన్ కార్డులు, రైతు భరోసా కింద సాగుకి యోగ్యమైన ప్రతి ఎకరానికి 12,000 చొప్పున 4 లేదా 5 రోజులలో అందరికి అకౌంట్లో పడతా యని తెలిపారు.

అనంతరం కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలోనే మొదటిసారి విభళాపురంలో పైలెట్ ప్రాజెక్ట్‌గా తీసుకొని అర్హులైన ప్రతి ఒక్కరికి ఇల్లు వచ్చాలా 146 ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేశారు. ఇండ్ల నిర్మాణ పనులు మొదలు పెట్టిన 74 మంది లబ్ధిదారుల కుటుంబాలకు బట్టలు పెట్టినందుకు ప్రజలందరి తరుపున మంత్రి శ్రీనివాసరెడ్డికి ధన్యవాదములు తెలిపారు. కార్యక్రమంలో ఆర్డీవో వేణు మాధవరావు, హౌసింగ్ పిడి ధర్మారెడ్డి, తహసీల్దార్ వెంకన్న, ఎంపిడిఓ ఆంజనేయులు, హౌసింగ్ ఏఈ నాగ రత్నమ్మ, కార్యదర్శి సురేష్ అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

ఇది ఆరంభం మాత్రమే అని ప్రతి సంవత్సరం ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం కొనసాగుతుందని ఎవరికీ ఇల్లు రాలేదని అభద్రతకి గురికాకుండా ఉండాలని సూచించారు. జంపాల పద్మ, జానమ్మ స్లాబ్ లెవల్ గోడలు పూర్తి అయిన ఇండ్లను మంత్రి పరిశీలించి, రెండు విడతలలో రెండు లక్షలు వచ్చినాయా అని అడగగా ఒక లక్ష వచ్చాయి మరో లక్ష కొరకు ఆన్లైన్ చేశామని సోమవారం లోపు మం జూరు అవుతాయాని అధికారులు మంత్రికి వివరించారు. బెస్ మెంట్ పూర్తి అయినా మాద బిక్షమామ్మ ఇంటిని పరిశీలించి లక్ష రూపాయలు వచ్చాయా అని అడగగా హ వచ్చాయి సార్ అని తెలిపారు. అలాగే స్లాబ్ పూర్తి అయినా పనస శ్రీలత ఇంటిని పరిశీలించి 4 లక్షలు వచ్చాయా అని



అడగగా వచ్చాయి సార్... అని సంతోషంగా తెలిపారు.

## ఘనంగా రాహుల్ గాంధీ పుట్టిన రోజు వేడుకలు

**ప్రభుత్వ ఆసుపత్రిలో పేషంట్లకు పండ్లు పంపిణీ టెన్త్, ఇంటర్ ప్రతిభ చాటిన విద్యార్థులకు నగదు బహుమతి అందజేసిన ఎమ్మెల్యే కాలే యాదయ్య**

**చేవెళ్ల జూన్ 19 (నినాదం న్యూస్)** : ఏఐసీసీ అగ్ర నేత లోక్సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ పుట్టిన రోజు వేడుకలను ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి చేవెళ్ల ప్రజల తరఫున పుట్టినరోజు శుభాకాం క్షలు తెలిపారు. ఈ సందర్భంగా చేవెళ్ల మండల పదవ తరగతి, ఇంటర్ టాపర్ విద్యార్థులకు రూ.55 వేలను ప్రతిభ నగదు పురస్కారాలు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. విద్యార్థులు మరెన్నో ఉన్నత శిఖరాలను అధిరో హించాలన్నారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రిలో స్థానిక నాయకులతో కలిసి పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల పిఎసిఎస్ చైర్మన్ దేవర వెంకట్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ పెంటయ్య గౌడ్, డిసిసి ఉపా ధ్యక్షుడు ఆగిరెడ్డి, ముడిమ్యాల పిఎసి ఎస్ చైర్మన్ గోనె ప్రతాప్‌రెడ్డి, మున్సిపల్ అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ రాములు, మాజీ ఎంపీటీసీ గుండాల రాములు, బక్కా రెడ్డి రవీందర్ రెడ్డి, మాజీ సర్పంచులు ధవల్గారి గోపాల్‌రెడ్డి, పడాల ప్రభాకర్, మోహన్ రెడ్డి, డిసిసి ఉపాధ్యక్షుడు పడాల రాములు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ జనార్ధన్, మల్లేష్, హనీఫ్, గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు పాండు యాదవ్, లక్ష్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## ఇందిరమ్మ ఇండ్లను లబ్ధిదారులు

# త్వరగా నిర్మించుకోవాలి

**4 విడతల్లో 5 లక్షల రూపాయలు లబ్దిదారుల ఖాతాలో జమ**

**ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి ఇసుక సమస్య రాకుండా చర్యలు**

**ఇళ్ల నిర్మాణ పనుల పురోగతిని పరిశీలించిన జిల్లా కలెక్టర్**



**ఖమ్మం, జూన్19 (నినాదం న్యూస్):** ప్రభుత్వం మంజూరు చేసిన ఇందిరమ్మ ఇండ్లను లబ్దిదా రులు త్వరగా నిర్మించు కోవాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. గురువారం జిల్లా కలెక్టర్, ఖమ్మం రూరల్ మండలం ఏదులాపు రం గ్రామంలో పర్యటించి ఇందిరమ్మ ఇళ్ల లబ్ధి దారులు నిర్మించుకుంటున్న ఇళ్ల నిర్మాణ పనుల పురోగతిని పరిశీలించారు. లబ్ధిదారులు మేళ్ళచె రువు వెంకమ్మ, గరిక రాధలతో మాట్లాడి నిర్మా ణ సమయంలో ఏమైనా సమస్యలు ఉన్నాయా అని, ఇతర వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ మాట్లాడుతూ ఇందిరమ్మ ఇంటి నిర్మాణం వేగంగా చేసుకుంటే ప్రభుత్వం నుంచి నిధులు వస్తాయని అన్నారు. బేస్మెంట్ వరకు పనులు పూర్తయితే ప్రభుత్వం లబ్ధిదారుల ఖాతాలో లక్ష రూపాయలు జమ చేస్తుందని కలెక్టర్ తెలిపారు. 4 విడతల్లో మొత్తం 5 లక్షల రూపాయలు ప్రభుత్వ సహాయం అందుతుందని అన్నారు. ఇందిరమ్మ ఇంటి నిర్మాణంలో ఎటువంటి సమస్యలు వచ్చిన వెంటనే తెలియజేయాలని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ఇసుక సమస్య రాకుండా కూపన్ ద్వారా ఇసుక ఉచితంగా సరఫరా చేయాలని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారులకు ఎటువంటి ఇబ్బందులు రావద్దని కలెక్టర్ ఆదేశించారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట ఏదులాపురం మున్సిపల్ కమీషనర్ శ్రీనివాసరెడ్డి, ఖమ్మం రూరల్ మండలం తహసీల్దార్ రాంప్రసాద్, సంబంధిత అధికారులు, తదితరులు ఉన్నారు.


## దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి త్వరగా పరిష్కరించాలి

**జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే**



**ఆసిఫాబాద్, జూన్ 19 (నినాదం న్యూస్) :** ప్రభుత్వం చేపట్టిన భూభారతి చట్టంలో భాగంగా నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులలో అందిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి నిర్ణీత గడువులోగా పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. గురువారం జిల్లాలోని ఆసిఫాబాద్ మండలం తుంపెల్లి గ్రామపంచాయతీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన భూభారతి రెవెన్యూ సదస్సును సందర్శించి దరఖాస్తుల ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భూ సమస్యల పరిష్కారం కొరకు రెవెన్యూ సదస్సులు నిర్వహించడం జరుగుతుందని, వివిధ భూ సమస్యలపై రైతులు అందిం చిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించి రికార్డులతో సరిచూసి నిర్ణీత గడువులోగా పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. భూ సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులను రైతులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. అనంతరం గ్రామంలో గల మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలను సందర్శించి తరగతి గదులు, వంటశాల, పరిసరాలను పరిశీలించారు. పాఠశాలలో విద్యార్థుల హాజరు శాతంపై ఉపాధ్యాయులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థుల కొరకు అన్ని వసతులు కల్పించడం జరిగిందని, 5 సంవత్సరాల వయసు నిండిన ప్రతి ఒక్కరిని పాఠశాలలలో చేర్పించాలని, బడి వయసు గల పిల్లలు పాఠశాల బయట కనపడకూడదని తెలిపారు. విద్యార్థులకు మధ్యాహ్న భోజనంలో మెనూ ప్రకారం నాణ్యమైన రుచితో కూడిన పౌష్టిక ఆహారాన్ని అందించాలని, పాఠశాలల లోని ప్రతి విద్యార్థికి పాఠ్య పుస్తకాలు, ఏకరూప దుస్తులు త్వరగా అందించాలని తెలిపారు. ఉపాధ్యాయులు విధుల పట్ల సమయపాలన పాటించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసి ల్దార్ రియాజ్ అలీ, విద్యాశాఖ అధికారి ఉదయ్ బాబు, నాయబ్ తహసిల్దార్ పోచయ్య, ప్రధానోపాధ్యాయులు, టీచర్లు, రైతులు పాల్గొన్నారు.

N NADAM CINEMA



## నేడు కుబేర మూవీ విడుదల

**ఏపీలో టిక్కెట్ల పెంపుపకు అనుమతి**

నాగార్జున, ధనుష్, రష్మిక కీలక పాత్రల్లో నటించిన చిత్రం 'కుబేర' శేఖర్ కమ్ముల దర్శకుడు. అన్ని కార్యక్రమాలు పూర్తి చేసుకున్న ఈ మూవీ జూన్ 20న తెలుగు, తమిళం, హిందీ, కన్నడ, మలయాళ భాషల్లో విడుదల కానుంది. ఈ క్రమంలో ఆంధ్రప్రదేశ్‌లో టికెట్ ధరల పెంపునకు ప్రభుత్వం అనుమతి ఇచ్చింది. మల్టీప్లెక్స్, సింగిల్ స్క్రీన్ థియేటర్స్‌లో రూ.75 వరకూ పెంచుకునే వెసులుబాటు కల్పించింది. సినిమా విడుదలైన తేదీ నుంచి 10 రోజుల పాటు ఈ ధరలు అమల్లో ఉండనున్నాయి. మరోవైపు తెలంగాణలో మాత్రం టికెట్ ధరల విషయంలో ఎలాంటి మార్పు లేదు. ఈ విషయమై చిత్ర బృందం ప్రభుత్వానికి దరఖాస్తు చేసుకోలేదని సమాచారం. దీంతో రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న అన్ని మల్టీప్లెక్స్, సింగిల్ స్క్రీన్ థియేటర్స్‌లో టికెట్ ధరలు యథాతథంగా ఉండనున్నాయి. ఇక 'కుబేర' మూవీ రన్‌టైమ్ అందరినీ ఆశ్చర్య పరుస్తోంది. సెన్సార్‌బోర్డు ఈ మూవీకి యూ/ఏ సర్టిఫికెట్ ఇచ్చింది. బోర్డు సూచనల మేరకు మార్పు చేర్పులు చేసిన తర్వాత 182 నిమిషాల 38 సెకన్ల నిడివితో 'కుబేర' థియేటర్స్‌లో విడుదల కానుంది. అంటే 3 గంటల 2 నిమిషాలకు పైనే మూవీ రన్‌టైమ్ ఉండటం గమనార్హం. ఇప్పటివరకూ అగ్ర కథానాయకులు, భారీ విజువల్ ఎఫెక్ట్స్ కలిగిన చిత్రాలు మాత్రమే 3 గంటలకు పైన ఉన్నాయి. సోషల్ డ్రామా ఈ స్థాయిలో రన్‌టైమ్ కలిగి ఉండటం సినిమా కంటెంట్‌పై టీమ్‌కు ఉన్న నమ్మకాన్ని చెప్పకనే చెబుతోంది. మూడు గంటల పాటు శేఖర్ కమ్ముల ఏం చెప్పబోతున్నారా? అని అందరూ ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. అలాగే తెలుగు, తమిళ వెర్షన్ రన్‌టైమ్‌లో స్వల్ప మార్పు ఉంది. తెలుగులో ఒక నిమిషం నిడివి తక్కువతో థియేటర్‌లో ప్రదర్శితం కానుంది. ఈ విషయాన్ని స్వయంగా దర్శకుడు శేఖర్ కమ్ముల వెల్లడించారు. సాంకేతికంగా ఏర్పడిన సమస్య కారణంగా అలా కట్ చేయాల్సి వచ్చిందని, ఈ మార్పు కథపరంగా ఎలాంటి ప్రభావం చూపదని తెలిపారు.

## రైతు కూడబెట్టిన రూ.2 లక్షల బుగ్గిపై ప్రస్తావన

కుబేర ప్రమోషన్లలో శేఖర్ కమ్ముల శేఖర్ కమ్ముల దర్శకత్వంలో వస్తున్న తాజా చిత్రం కుబేర. తమిళ నటుడు ధనుష్, టాలీవుడ్ నటుడు నాగార్జున, రష్మిక మందన్నా ఈ సినిమాలో ప్రధాన పాత్రల్లో నటిస్తున్నారు. పాన్ ఇండియా వైడ్‌గా ఈ చిత్రం జూన్ 20న శుక్రవారం ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సందర్భంగా వరుస ప్రమోషన్స్‌లో పాల్గొంటున్నాడు దర్శకుడు శేఖర్ కమ్ముల. తాజాగా ఒక ఇంటర్వ్యూలో పాల్గొన్న ఆయన 2021లో జరిగిన ఒక సంఘటన గురించి పంచుకున్నాడు. కూతురి పెళ్లి కోసం ఒక రైతు 2 లక్షలు దాచుకోగా.. ఆ డబ్బు మంటల్లో కాలిపోతే శేఖర్ కమ్ముల అతడికి ఆర్థిక సహాయాన్ని అందించాడు. విషయం గురించి తాజాగా మాట్లాడుతూ.. కూతురి పెళ్లి కోసం ఓ రైతు దాచుకున్న డబ్బు కాలిపోయిందని తెలిసి నా కళ్ళల్లో నీళ్ళు తిరిగాయి. ఎంతో కష్టపడి సంపాదించిన ఆ డబ్బు అలా కాలిపోవడం నన్ను తీవ్రంగా కలిచివేసింది. బాగా డబ్బున్నవాడికి నోట్ల కట్టలు మంటల్లో కాలిపోతే కేవలం బాధేస్తుంది, అలాంటిది ఒక పేద రైతు కష్టపడి సంపాదించిన డబ్బు అలా కాలిపోతే అతడి బాధేంటే అర్థం చేసుకోనవసరం లేదు. అతడి కష్టం ఇలా వృథా అవ్వడం నా మనసును బాగా కదిలించింది. అందుకే ఆ రైతుకు నా వంతు సహాయంగా రూ.2లక్షలు పంపించాను. అంటూ శేఖర్ చెప్పుకోచ్చాడు. అసలు ఏం జరిగిందంటే.. 2021లో సూర్యాపేట జిల్లా, మునగాల మండలం, నేలమర్రికి చెందిన కప్పల లక్ష్మయ్య అనే రైతు పూరిల్లు అగ్నిప్రమాదంలో దగ్ధమైంది. ఈ ఘటనలో ఆయన తన కూతురు పెళ్లి కోసం బీరువాలో దాచుకున్న 2 లక్షల రూపాయల నగదు మంటల్లో కాలిపోయాయి. అయితే ఈ విషయం తెలుసుకున్న దర్శకుడు శేఖర్ కమ్ముల చలించిపో యారు. వెంటనే స్పందించి, లక్ష్మయ్య కుటుంబానికి అండగా నిలిచారు. నేరుగా రైతు బ్యాంక్ ఖాతాకు రూ.2 లక్షల ఆర్థిక సహాయాన్ని పంపించా రు. అంతేకాకుండా, లక్ష్మయ్య కుటుంబంతో స్వయంగా మాట్లాడి, అవసరమైతే మరింత సాయం చేస్తానని హామీ ఇచ్చారు. ముందుగా కూతురి పెళ్లిని మంచిగా, సంతోషంగా జరిపించాలని కోరారు.



## పెద్ది సినిమా నుంచి మరో లుక్ విడుదల

రామ్ చరణ్ హీరోగా, జాన్వీ కపూర్ హీరోయిన్‌గా బుచ్చిబాబు సానా దర్శకత్వంలో తెరకెక్కుతున్న మోస్ట్ అవైటెడ్ చిత్రం 'పెద్ది'. ఇప్పటికే భారీ హైప్‌ను సెట్ చేసుకున్న ఈ ప్రాజెక్ట్ లో చాలామంది క్రేజీ స్టార్‌లు భాగమవుతున్నారు. వారిలో ఓటీటీలో సంచలనంగా నిలిచిన 'మిర్జాపూర్' సిరీస్ ఫేమ్.. మున్నా భయ్యా అంటేనే గుర్తుకు వచ్చే దివ్యేంద్ర శర్మ కూడా ఉన్నారు. ఈ సినిమాలో దివ్యేంద్ర శర్మ కీలక పాత్రలో నటిస్తున్నాడు. ఇటీవల విడుదలైన అతడి ఫస్ట్ లుక్ పోస్టర్ మంచి స్పందన రాబట్టింది. తాజాగా మేకర్స్ మున్నా భయ్యా పుట్టినరోజు సందర్భంగా మరో స్పెషల్ పోస్టర్‌ను విడుదల చేశారు. ఇందులో దివ్యేంద్ర క్రికెట్ బాల్ పట్టుకుని మాస్ లుక్‌లో పవర్‌ఫుల్ అవతారంలో కనిపిస్తున్నాడు. కాగా అతను ఈ సినిమాలో 'రామ్ బుజ్జి' అనే పాత్రలో కనిపించనున్నారని మేకర్స్ అధికారికంగా ప్రకటించారు. ఇప్పటికి ఈ పోస్టర్ సోషల్ మీడియాలో ట్రెండింగ్ అవుతుండగా ఫ్యాన్స్‌లో హైప్ పెంచేస్తోంది. ఈ భారీ చిత్రానికి ఏఆర్ రెహమాన్ సంగీతం అందిస్తున్నారు. వృద్ధి సినిమాస్ నిర్మాణం వహిస్తున్న ఈ సినిమా వచ్చే ఏడాది మార్చి 27న గ్రాండ్‌గా విడుదల కానుంది.



## 21న కన్నప్ప ప్రీ రిలీజ్ ఈవెంట్

**ప్రభాస్ వస్తాడా అన్నదే ప్రశ్న**

మంచు విష్ణు హీరోగా, ముకేశ్ కుమార్ సింగ్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న పౌరాణిక చిత్రం 'కన్నప్ప'. జూన్ 27న విడుదల కాబోతున్న ఈ భారీ చిత్రంలో పలువురు స్టార్ అందరు భాగం అవుతున్నారు. కానీ ప్రేక్షకులను థియేటర్లకు రపించేది మాత్రం ప్రభాస్ ఒక్కరే అన్నది ఇండస్ట్రీలో స్పష్టంగా వినిపిస్తున్న మాట. ఈ విషయాన్ని విష్ణు కూడా బాగా తెలుసుకున్నారు. అందుకే సినిమా ట్రైలర్‌లో ప్రభాస్‌కి ఎక్కువ స్క్రీన్ స్పేస్ ఇచ్చేలా ప్లాన్ చేశారు. ఈ చిత్రంలో ప్రభాస్ పాత్ర సుమారు అరగంట పాటు ఉండనుందని, ఇది తన కెరీర్‌లో ప్రత్యేకంగా నిలిచే సినిమా అవుతుందని ప్రభాస్ కూడా ఇప్పటికే పలు సందర్భాల్లో చెప్పు కొచ్చారు. అయితే తాజాగా ఈ మూవీ ప్రీ-రిలీజ్ ఈవెంట్‌కు సంబంధిం చిన వార్త వైరల్ అవుతుంది. 21న హైదరాబాద్‌లో సాయంత్రం 6 గంటలకు ఈ ప్రీ రిలీజ్ వేడుక ఘనంగా జరగనుంది. ఇందులో నటించిన స్టార్ అందరితో పాటు మిగతా టీమ్ మొత్తం హాజరు కానుంది. కానీ ప్రభాస్ హాజరవుతాడా? అన్నది పెద్ద ప్రశ్నగా మారింది. ఇక ప్రభాస్ కూడా హాజరైతే ఈ ఈవెంట్‌కి మరింత జోష్ వస్తుందని అందరూ ఆశిస్తున్నారు. ఇప్పటికే మోహన్‌బాబు వ్యక్తిగతంగా ఫోన్‌చేసి ప్రభాస్‌ను ఆహ్వానించాడట.

## నేరుగా ఓటిటిలోకి ఉప్పకప్పరంబు

ఇండస్ట్రీలో కొన్ని కలయికలను అసలు ఎవరూ ఊహించలేం. అలాంటి కలయికల్లో ఒకటి సుహాస్, కీర్తి సురేష్. వీరిద్దరి కాంబోలో 'ఉప్పు కప్పురంబు' అనే సినిమా తెరకెక్కిన్న సంగతి తెలిసిందే. అని.ఐ.వి శశి దర్శకత్వంలో ఈ సినిమాకు వసం త్ మరళీ కృష్ణ కథ అందించగా, ఎల్లనార్ ఫిల్మ్స్ ప్రై.లి బ్యానర్ పై రాధికా లావు నిర్మిస్తున్నారు. 90ల బ్యాక్ డ్రాప్ లో రూపొందిన ఈ సినిమాలో సెటైర్, కామెడీ తో పాటూ ఓ సామాజిక సమస్య గురించి కూడా ప్రస్తావించి నట్టు మేకర్స్ తెలిపారు. ఈ సినిమా ఆహ్లాదకరంగా, సెటైరికల్ గా ఉంటూనే ఆడియన్స్ ను ఎంతో ఆలోచింపచేసేదిగా ఉండనుందట. కాగా ఈ చిత్రం థియేటర్లలో కాకుండా నేరుగా ఓటీటీలో రిలీజ్ కానుంది. ఇప్పటికే ఓటీటీ రిలీజ్ డేట్‌ను కూడా అనౌన్స్ చేశారు మేకర్స్ .. 'ఉప్పు కప్పురంబు' సినిమా జులై 4 నుంచి ప్రపంచ వ్యాప్తంగా 240కు పైగా దేశాల్లో ప్రైమ్ వీడియోలో స్పెషల్ గా ప్రీమియర్ కానున్నట్టు తెలిపారు. తెలుగులో రిలీజ్ కానున్న ఈ సినిమా తమిళ, హిందీ, మలయాళ, కన్నడ భాషల్లో డబ్బింగ్‌తో అందుబాటులోకి రానుంది. అయితే ఇప్పటికే టీజర్ ఆకట్టుకోగా.. తాజాగా ఈ మూవీ ట్రైలర్ కూడా రిలీజ్ చేశారు. కాగా ట్రైలర్ గనుక పరిశీలిస్తే.. ఊరి స్మశానంలో ఇంకా కేవలం నలుగురికి మాత్రమో చోటు ఉంటుంది. ఊరి పెద్దగా అధికారంలోకి వచ్చిన కీర్తిసురేష్ దాని ఎలా సాల్వ్ చేసింది? అనేది స్టోరి. సుహాస్ కూడా మంచి కామెడీ టైమింగ్‌తో ఆకట్టుకున్నారు. టోటల్ గా ట్రైలర్ మాత్రం కాస్త కన్ఫ్యూజన్ గాను ఇటు ఎంటర్‌టైనింగ్ గాను ఆకట్టుకుంది.



Printed, Published & Owned by B.Srinivas, Printed at Sree Seshasai Enterprises Plot no.98/1, Co-operative Industrial Estate, Gandhi Nagar, Near Balanagar Medchel, Malkajgiri Dist. Hyderabad 500037 (T.S).
Published at Plot S11, 3rd Floor, Ballard Estate Margadarshi Building Tarnaka Secundrabad, Hyderabad 500 007 (T.S), Editor : B.Srinivas, PRGI.REGN.NO. APTEL /2003/11288, CELL : +91 80742 79741